22-01Pg1fV.qxd:22-01Pg1fV.qxd 1/1/02 6:35 AM Page 1

ఆదివారం
గత వారంలో ముఖ్యాంశాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 351 పేజీలు: 16 వెల: 6.50

ప్రకృతి సాగు చేద్దాం... భూమిని బాగు చేద్దాం: సిఎం 2లో

అటల్ పెన్షన్ యోజన మరో ఐదేళ్లు: కేంద్రం 5లో




# భారీ పెట్టుబడుల ఒప్పందాలు



బుధవారం ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అసెంబ్లీ స్పీకర్ల 86వ అఖిల భారత మహాసభలో ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## చట్టసభలకు రాకపోతే నో వర్క్- నో పే!

### అమలు చేయాలన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**ప్రజా ప్రతినిధులను వెనక్కి పిలిచే హక్కు ప్రజలకు కల్పించాలి**

**యుపిలో జరుగుతున్న స్పీకర్ల సదస్సులో పాల్గొన్న అయ్యన్న**

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభకు సభకు హాజరుకాని వారికి 'నో వర్క్–నో పే' నిబంధన వర్తింపజేయాలని ఎపి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేసారు.ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వారి వేతనాల్లో కోత వేసినట్టే, ప్రజాప్రతినిధుల జీత భత్యాల్లో సైతం కోతను విధించాలన్నారు. సక్రమంగా పనులు చేయక పోతే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను వెనక్కు పిలిపించే హక్కు కల్పించాలి. ఈ 'రైట్‌టురీకాల్' హక్కుతో ప్రజలే వారికి సరైన గుణ పాఠం నేర్పగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2024 జూన్ లో ఎన్నికైనప్పటి నుంచి కొంత మంది శాసనసభ్యులు ఈనాటి వరకు ఒక్కరోజుకూడా సమావేశాలకు హాజరుకాలేదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగు >>2




బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో అర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ భేటీ అయిన దృశ్యం. చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

### దావోస్‌లో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు భేటీ, కుదిరిన ఒప్పందాలు

**పి-4 విధానం ద్వారా పేదరికాన్ని తగ్గిస్తున్నాం**

**రాష్ట్రంలో 10 లక్షల మందికి ఎఐ, క్వాంటం టెక్నాలజీలో శిక్షణ: ముఖ్యమంత్రి**

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పని చేయడం తనకు అలవాటు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ముందుచూపుతో వ్యవహరించి వినూత్నంగా ఆలోచించి చిత్తశుద్ధితో, కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం అని నమ్ముతానని ఉద్ఘాటించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్‌లో మూడో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ఇష్టా గోష్టిగా సంభాషించారు. ఎపిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచన అని సిఎం స్పష్టం చేశారు. ఎపి అమలు చేస్తున్న విధానాలను, >>2

బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత! 2లో

యేడాదిన్నర తర్వాత పాదయాత్ర చేస్తా: జగన్ 3లో

## భూముల మార్కెట్ విలువ మళ్లీ పెంపు

**ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి**

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. సవరించిన భూముల మార్కెట్ విలువలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు కావడం గమనార్హం. గత ఏడాది కొత్త జిల్లాలు, వాణిజ్య ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం 15 శాతం కంటే ఎక్కువగా పెంచింది భూముల మార్కెట్ విలువలు పెరగడం వల్ల ప్రభుత్వానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ విభాగం ద్వారా రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఇది కీలక >>2





బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్

# అమరావతిలో ఆర్టిఫిషియల్ వర్సిటీ

## దావోస్ సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో స్టార్టప్‌లను ప్రోత్సహించటంతో పాటు యువతకు నైపుణ్యశిక్షణ, ఉపాధి అవకాశాలను అందిస్తూ ఎఐ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసేలా ఎపి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్టు కాలిస్టా రెడ్మండ్ ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి ఆర్టిఫీషియల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. దీనిపై ఇప్పటికే ఎపితో ఒప్పందం చేసుకున్నట్టు ఎన్విడియా ఉపాధ్యక్షురాలు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుతో పాటు హార్డ్ వేర్ తయారీ యూనిట్ ఏర్పాటు, సహా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం వహించే అంశంపై ఎన్విడియా ఆసక్తి కనపరిచింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుతో పాటు హార్డ్ వేర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఎన్‌విడియా ఆసక్తి కనపరిచింది. దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో స్టార్టప్ లను ప్రోత్సహించటంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను అందిస్తూ ఎఐ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసేలా ఎపి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్టు కాలిస్టా తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి ఆర్టిఫీషియల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. దీనిపై ఇప్పటికే ఏపీతో ఒప్పందం చేసుకున్నట్టు ఎన్‌విడియా ఉపాధ్యక్షురాలుకాలిస్టా రెడ్మెండ్ వివరించారు.

**సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతి**

అమరావతిని సైబర్ సెక్యూరిటీ నగరంగా తీర్చిదిద్దేందుకు సాంకేతికత సహకారం అందించాలని ఇజ్రాయెల్ ప్రతినిధులను సిఎం చంద్రబాబు కోరారు. దావోస్‌లో సిఎం చంద్రబాబుతో ఇజ్రాయెల్ దేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ట్రేడ్ మిషన్ ప్రతినిధి షిర్ స్లట్జ్కీ సమావేశం అయ్యారు. విశాఖ చెన్నై కారిడార్‌లో యుఎవి డ్రోన్ తయారీ, తీర ప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ సాంకేతికతపై ఇజ్రాయెల్ దేశ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. డీశాలినేషన్, పారిశ్రామిక అవసరాల కోసం వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారం అందించే అంశంపై చర్చ జరిగింది. క్వాంటం కంప్యూటింగ్‌తో పాటు సెమీకండక్టర్ల తయారీతో పాటు జపాన్, కొరియా పారిశ్రామిక క్లస్టర్ల లాగే ఇజ్రాయెల్ కూడా ఓ పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. కట్టుదిట్టమైన సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం అందించే అంశంపైనా ఇరువురు నేతల మధ్య చర్చలు జరిగాయి. మెడికల్, విద్య, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల రూపకల్పనపై చర్చించామని వివరించారు సిఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన సహా ఎపిని మెడ్ టెక్, ఏరో డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యం దిశగా అడుగులు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక తయారీకి ఇజ్రాయెల్ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రణాళికలపై సైతం ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించామని చంద్రబాబు తెలిపారు.

# పెట్టుబడుల ఒప్పందాలు

>> వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఎపి గురించి చర్చించుంటోందన్నారు. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి లేదని వ్యాఖ్యానించారు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారతదేశ అదనపు బలమని ధీమా వ్యక్తం చేశారు.

పరిశ్రమలకు వేగంగా అనుమతులివ్వడంతోపాటు, ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఎపి అభివృద్ధిలో గొప్ప ముందడుగు అని గుర్తు చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నమన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తికి అడుగులు వేసి, పరిశ్రమ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయన్న చంద్రబాబు, ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నామన్నారు. అభివృద్ధిలో అందర్నీ భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతోనే వన్ ఫ్యామిలీవన్ ఎంట్రపెన్యూర్ విధానం తెచ్చామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీవన్ ఎంట్రపెన్యూర్ విధానాన్ని తెచ్చి ఎపి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి చొరవ తీసుకుందని చర్చా వేదికలో పాల్గొన్న ప్రతినిధులు కితాబిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి సాధించేలా ఆదర్శవంతంగా ఉండేలా విధానాన్ని తీర్చిదిద్దారని చంద్రబాబును ప్రశంసించారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ కంపెనీలకు, ఒన్ ఫ్యామ్లీఒన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునే వారికి గైడెన్స్ ఇస్తానని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇన్ఫ్రాను సిద్ధం చేస్తున్నామన్నారు. వినూత్న ఆలోచనలతో ఉన్న వారిని ప్రోత్సహించేందుకు పి4 అనే వ్యవస్థను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పి4 విధానం ద్వారా పేదరికాన్ని తగ్గించడంతోపాటు కొత్త ఆలోచనలు ఉన్న వారికి చేయూత ఇచ్చే విధంగా కూడా వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా పారిశ్రామికాభివృద్ధిని ప్రమోట్ చేస్తున్నామని వివరించారు. టైమ్ మీడియా ప్రతినిధి టిమ్ హోవాట్, బ్లూమ్బెర్గ్ ప్రతినిధి జీనెత్ రోడ్రిగ్స్, బిజినెస్ టుడే ప్రతినిధి ఆలోక్ నాయర్, ఎన్డీటీవీ నుంచి ఆయుష్ ఐలావాదిలతో ఇష్టాగోష్టిలో సీఎం పాల్గొన్నారు.

**సిఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ భేటీ**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ భేటీ అయ్యారు. అనకాపల్లి జిల్లాలో నిర్మించనున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పురోగతిపై చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు వివిధ దశల్లో ఉన్న అనుమతులపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలో అధికారులతో సిఎం సమీక్షించారు. ఫిబ్రవరి 15లోగా అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఫిబ్రవరి 15 తరవాత అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలని సిఎం కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతులు, ఇతర సహకారం విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని స్పష్టం చేసారు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అవసరమైన అన్ని అనుమతుల సాధించాలని మంత్రులు లోకేష్, టీజీ భరత్‌లకు సిఎం సూచించారు. ప్లాంట్ నిర్మాణం విషయంలో మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షి స్తున్నారని ఆదిత్య మిట్టల్ అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు గురించి లక్ష్మీ మిట్టల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. మంత్రులు లోకేష్, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు.




బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన తమరా లీజర్ సిఇఒ సృష్టి శిబులాల్

**సిఎం చంద్రబాబుతో తమారా లీజర్ సిఇఒ భేటీ**

ఆంధ్రప్రదేశ్‌లో ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా సంస్థ ప్రతినిధులు సిఎంతో చర్చించారు. ఏపీలో హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి విశ్లేషించారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరిచారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని సిఎం తెలిపారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి మంచి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపై సిఎం చర్చించారు.

ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎపి అన్ లాక్ అని తమారా లీజర్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి తెలిపారు. టూరిజం ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని ఉపాధి కల్పిస్తుం దని తెలిపారు. ఉత్తరాంధ్రనుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ పర్యాటక కేంద్రాలున్నాయని స్పష్టం చేసారు. హోటల్ రంగానికి మేం ప్రోత్సాహం ఇస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ఎపిలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని సిఎం స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతాల్లోనూ ఎకోటూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని తమారా లీజర్ సంస్థ తెలిపింది. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది.

# మార్కెట్ విలువ మళ్లీ పెంపు

>> ఆదాయ వనరుగా మారనుందని విశ్లేషకులు చెబుతు న్నారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. పట్టణాలు, వాణిజ్య కేంద్రాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో భూముల కొనుగోలు-విక్రయాల సమయంలో ఎక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, దీర్ఘకాలంలో భూముల ధరలు పెరగడం వల్ల ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

# ప్రకృతి సాగు చేద్దాం... భూమిని బాగు చేద్దాం

## ప్రపంచానికి నమూనాగా ఎపిలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం

## ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే

## ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సు రౌండ్ టేబుల్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు ఎపిలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటోన్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్‌కు ఉన్న డిమాండుకు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం. రాష్ట్రంలో ఇప్పటికే 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఎపిని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పర్యావరణానికి మేలు చేసేలా... గ్లోబల్ మార్కెట్టుకు తగ్గట్టుగా..**

"ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థం పెరుగుతుంది... అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా భూమిని మరింత బలంగా పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రకృతి సేద్యంలో అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. అయితే ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు మెరుగైన పారిశ్రామిక పద్ధతులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం. వ్యాపార సంస్థలు తమ ఆర్థిక లాభాల పరంగానే కాకుండా... పర్యావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్టులో ఉన్న డిమాండ్ ను అంచనా వేసుకుంటూ అంతర్జాతీయంగా రాష్ట్ర ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా భారీ ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు ఓ పెద్ద బిజినెస్ ఆపర్చునిటీగా నిరూపించే దిశగా ఎపిలోని రైతులను సిద్ధం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత!

## పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధం

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధతకు కేంద్రం సన్నద్ధమవుతుంది. విభజన చట్టాల అనంతర పరిణమాలు, నిర్ణయాలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఎపిలో ఇప్పటికే దగ్గర,దగ్గర దశాబ్ద కాలం నుంచి అమరావతి రాజధానిగా ఉంది. దేశ మ్యాప్‌లో సైతం అమరావతిని ఎపి రాజధానిగా సూచించారు.అయితే సాంకేతిక అంశాల కారణంగా అమరావతి రాజధాని చట్టబద్ధతకు అనుమతి రాలేదు. ఎపి తాజా కేంద్రమంత్రి మండలిలో ఈ అంశంపై కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. ఎపి విభజన చట్టం పార్ట్2 కింద 5(1) నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది. పార్ట్2 కింద 5(2) సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది.

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు. పార్ట్ 25(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు. వాస్తవానికి 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్ అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది.

2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది.

ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నది. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

**వారం - వర్జ్యం**

22-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
చవితి రా.2.27
శతభిష మ.2.24,
వర్జ్యం : సా.6.39-7.43
దు.ఉ.10.26-11.11,
2) మ.2.58-3.43
రాహుకాలం - మ.1.30-3.00

**వార్తాఫలం**

**మేషం:** నైపుణ్యంతో ప్రతిభతో మెదడుకు పదునుపెట్టి వ్యాపారంలో రావలసిన నష్టముల నుండి తప్పుకోగలుగుతారు.

**వృషభం:** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. ఇతరులు ఇచ్చే సలహాలు మీకు ఉపకరించవు.

**మిథునం:** ఉద్యోగస్తులు తమ తోటివారితో అప్రమత్తతో మెలగాలి. ఉద్యోగపరముగా రావలసిన సౌకర్యాలు ఇబ్బందులకు గురిచేస్తాయి.

**కర్కాటకం:** డాక్యుమెంట్లు, ముద్రణాపరమైన రాబడీలు, భూమి, స్థిరాస్తుల సంబంధితమైన విషయాలు నిదానంగా సాగుతాయి.

**సింహం:** సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులను దూరంగా ఉంచండి. మౌనం శ్రీరామరక్ష అవుతుంది.

**కన్య :** కుటుంబంలో చెప్పుకోదగిన మార్పులు ఏర్పడవు. అంతా మంచికే అనుకోని సర్దుకుపోవటం మంచిది.

**తుల :** ఒర్పు నేర్పులు మేలుచేస్తాయి. యుక్తితో సమస్యల వలయాల నుండి బయటపడతారు. ధనలాభం.

**వృశ్చికం:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సమయస్ఫూర్తితో మెలగడం చెప్పదగినది.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** బంధువుల నుండి మాట సహాయం పొందుతారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం:** ప్రకృతి వైద్యం మేలుచేస్తుంది. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూఫ్‌టాఫ్ సౌరవ్యవస్థల అమలు వేగవంతం చేయాలి

## మే నెలాఖరుకు 2లక్షల సౌరవిద్యుత్ కనెక్షన్లు పూర్తికావాలి

## ఎస్పీడిసిఎల్‌కు రాష్ట్ర సిఎస్ విజయానంద్ ఆదేశం

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా రూఫ్‌టాఫ్ సౌరవిద్యుత్‌వినియోగాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ కె.విజయానంద్ ఎస్పీడి సిఎల్ అధికారులను ఆదేశించారు. రానున్న మేనెలాఖరుకు రాష్ట్రంలో 2లక్షల సౌరవిద్యుత్ కనెక్షన్లు పూర్తికావాలన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా పిఎం సూర్యఘర్,ముఫ్త్‌బిజ్లీ యోజనను సమర్థవంతంగా అమలుచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి శివశంకర్‌లో తేటి, నెడ్కాప్ ఎండి ఎం.కమలాకర్‌బాబు, ఎస్పీడిసిఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్, తొమ్మిదిజిల్లాల ఎస్పీడిసిఎల్ సంస్థ ఎస్ఇలతో సౌరవిద్యుత్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షించారు. ఫీడర్ సోలరైజేషన్, రూఫ్‌టాఫ్ సౌర ప్రాజెక్టుల అమలును క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించి నాణ్యతతో దీర్ఘకాలిక పనితీరును నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది మార్చినెలాఖరుకు 1.50లక్షల రూఫ్‌టాఫ్ సౌర కనెక్షన్లు పూర్తిచేయాలని, మేనెలాఖరుకు 2లక్షలు కనెక్షన్లు లక్ష్యంగా తీసుకుని పనిచేయాలన్నారు. నిర్ణీత సమయంలో లక్ష్యం పూర్తిచేయడానికి అధికారుల పర్యవేక్షణ ఉండాలని నిర్ధేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు,రూఫ్‌టాఫ్ సౌరవ్యవస్థలు, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌళిక సదుపాయాల అమలును నిర్ధిష్ట కాలపరిమితితో వేగవంతంచేయాలని ఎస్పీడిసిఎల్, నెడ్కాప్ ఎండిలను ఆదేశించారు. భూసేకరణ, లీజ్‌రిజిస్ట్రేషన్లు,శాఖల మధ్య అనుమతులు ప్రాజెక్టుల అమలును పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని పిఎంసూర్యఘర్, ముఫ్త్‌బిజ్లీ యోజన క్రింద అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్నారు.పిబ్రవరి రెండోవారంలో జరగనున్న కలెక్టర్ల సమావేశంలో ఈ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షిస్తామన్నారు. వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా వెంటనే మీటరింగ్ పూర్తిచేయాలని సిఎస్ దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలు జరిగినా సంబంధిత డిఇలు,ఎడిఇలు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని, వినియోగదారుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయానంద్ హెచ్చరించారు. పిఎం కుసుం క్రింద రాష్ట్రవ్యాప్తంగా 1,162.80 మెగావాట్ల సామర్థ్యంతో ఫీడర్ సోలరైజేషన్ ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, సుమారు 2.93లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఈ పరిధిలోకి వస్తాయన్నారు. యూనిట్‌కు సగటున 3.09 రూపాయుల టారిఫ్‌తో ఆమోదించబడిందని ఎస్పీడిసిఎల్ అధికారులు సిఎస్ విజయానంద్ దృష్టికి తీసుకువచ్చారు. 2.07లక్షల కుటుంబాలు ఎస్సీ,ఎస్టీలు ఉండగా 415.67 మెగావాట్స్‌పవర్ సామర్థ్యంతో రూఫ్‌టాఫ్ సౌరవిద్యుత్ వ్యవస్థలు అమర్చామని వివరించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకానికి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.



బుధవారం తిరుపతిలో సౌరవిద్యుత్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎస్ విజయానంద్

## చట్టసభలకు రాకపోతే

# నో వర్క్ - నో పే!

>> తున్న చట్టసభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో ఆయన పాల్గొన్నారు. ప్రజలపట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అన్న అంశంపై అయ్యన్న ప్రసంగించారు. చట్టసభల్లో కొద్ది మంది శాసనసభ్యులు ఒక్క చర్చలో కూడా పాల్గొనలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. అది చాలదన్నట్టు, సభకు అస్సలు హాజరుకాని సభ్యుల్లో ఎక్కువ మంది క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు మాత్రం తీసుకుంటున్నారని వివరించారు. ఈ విషయం ఒక సభాపతిగా తనకు ఎంతో వేదన కలిగిస్తుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఎలా ఉండగలుగుతాం అన్నారు. ఈ రకమైన అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని అయ్యన్న ప్రశ్నించారు. ఈ రకమైన వ్యవహార శైలిని నిషేధించే నిబంధనలేవీ లేకపోవడంతో మాకొక మార్గం చూపించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. దీనికోసం సహ సభాపతుల సలహాలను సైతం కోరుతున్నానని అయ్యన్న పాత్రుడు అన్నారు. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థకు సంబంధించిన సమస్య కాదనీ, ప్రజలు ఇలాంటి ఉదాహరణలు చూపించి ప్రజాప్రతినిధులందరినీ ఒకే కోవలోకి తీసుకువస్తారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే విమర్శలు ఎవరికీ మినహాయింపు కాదని స్పీకర్ పేర్కొన్నారు.

ఈ విషయంలో తన వైపు నుంచి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రెండు సూచనలను చేశారు. ఒకటి సభకు హాజరుకాని వారికి 'నో వర్క్ - నో పే' నిబంధన వర్తింపజేయటమన్నారు. ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వారి వేతనాల్లో కోత వేసినట్టే, ప్రజాప్రతినిధుల జీత భత్యాల్లో సైతం కోతను విధించాలని ఈ సందర్భంగా సూచించారు. అప్పటికీ గుణపాఠం నేర్చుకోని ప్రజాప్రతినిధుల కోసం మరో అడుగు ముందుకు వేయాలన్నారు. వారిని మళ్లీ ప్రజా కోర్టులో నిలబెట్టడం తప్ప మరో మార్గం లేదని వెల్లడించారు.

**ప్రజలే సరైన గుణ పాఠం చెప్పాలి:**

దీనికి అవసరమైతే రాజ్యాంగాన్ని ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి అయినా సరే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను వెనక్కు పిలిపించే హక్కు కల్పించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈ 'రైట్‌టురీకాల్' హక్కుతో ప్రజలే వారికి సరైన గుణ పాఠం నేర్పగలుగుతారని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులకు ఈ అధికారాలు, బాధ్యతలు ప్రజల నుంచి నేరుగా సంక్రమిస్తుండటంతో శాసన వ్యవస్థకు రాజ్యాంగంలో కీలకపాత్ర కట్టబెట్టారన్నారు.

ఇంత గురుతరమైన బాధ్యతలు, అధికారాలు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల పట్ల ప్రజల్లో నమ్మకం నానాటికీ సన్నగిల్లుతోందని అయ్యన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మనం సైతం ఓ సారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు. అప్పుడే, విధి నిర్వహణలో ప్రజల మెప్పు పొందగలుగుతామని వెల్లడించారు. ప్రజలు మనల్ని చిన్న చూపు చూసేలా తప్పిదాలు చేయకూడదని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా మరింత శ్రమించి, నిజాయితీగా, చిత్త శుద్ధితో, నిరంతరం పనిచేస్తూనే ఉండాలని తెలియజేశారు.

**కనీసం 60 రోజులైనా చట్ట సభలు జరగాలి,**

ప్రజల సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ, దురదృష్టవశాత్తు చట్ట సభల పనిదినాలు మాత్రం ఏటికాయేడు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఇది శాసన వ్యవస్థ అనారోగ్యానికి సూచిక అని స్పీకర్ అయ్యన్న వెల్లడించారు. ఏడాదికి కనీసం 60 రోజులైనా చట్ట సభలు పనిచేయాలని అభిప్రాయపడ్డారు. సభ తరచూ సమావేశమైతేనే సభ్యులు, ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్ప వ్యవధి ప్రశ్నలు, సావధాన తీర్మానాలు ఇలాంటి పలు సాధనాలతో ప్రభుత్వాన్ని నిలదీయగలుగుతారని గుర్తు చేశారు.

అంతేకాకుండా తద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. కమిటీలు కూడా తరచుగా చురుగ్గా సమావేశాలు జరపాలని సూచించారు. అప్పుడే, శాసనసభ ప్రాముఖ్యత, దాని ప్రయోజనం అందరికీ తెలుస్తుందన్నారు. శాసనసభ్యులు తమ విధులను ఏ మాత్రం నిర్వర్తించకపోవడం విచారకరమైన విషయం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విన్నవించారు.

22-01Pg3exHMNWJQET.qxdO/P:22-01Pg3exHMNWJQET.qxd 1/1/02 6:53 AM Page 1



# కొత్త సాంకేతిక విజ్ఞానంతో కార్యాచరణ

## - దావోస్‌లో సిఎం చంద్రబాబుతో స్విట్జర్లాండ్ ప్రతినిధి బృందం భేటీ



దావోస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో స్విట్జర్లాండ్ దేశ ప్రతినిధి బృందం భేటి దృశ్యం

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అభివృద్ది రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.నూతన ఆవిష్కరణలను గమనిస్తూ వాటిని అధ్యయనం చేసి రాష్ట్రంలో కార్యచరణ చేపడతామన్నారు. తమ రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తి భద్రత ఉంటుందన్నారు.దావోస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో స్విట్జర్లాండ్ దేశ ప్రతినిధి బృందం భేటి అయ్యింది. ఆ దేశ ఆర్ధిక వ్యవహారాల కార్యదర్శి హెలెనే బడ్లిగర్ అర్టీడా, ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి అంబాసిడర్ ఆండ్రియా రౌబర్, స్విస్ పార్లమెంటు సభ్యుడు నిక్ గుగ్గర్, సీకో సలహాదారు మార్టీనా బైటెన్వాదర్ లు ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. ఏపీ స్విట్జర్లాండ్ మధ్య వివిధ రంగాల్లో వాణిజ్య సంబంధాలు, ఏపీలో స్విస్ కంపెనీల ఆపరేషన్లు, కార్యకలాపాల విస్తరణ తదితర అంశాలపై చర్చ చర్చించారు. సాంకేతికతతో పాటు వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ రాష్ట్రంలో ఎప్పటికప్పుడు పాలసీలను రూపొందిస్తున్నట్లు వివరించారు. పరిశ్రమలు పెట్టాలనుకునే వారికి ఈ పాలసీలు ఎంతో అనుకూలంగా ఉంటాయని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే ప్రపంచ స్థాయి పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో కొత్త ఆలోచనలు పంచుకుంటున్నానన్నారు. ఆలోచనలను పంచుకోవడంలూ తెలుగు ప్రజలు ముందుంటారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈ ఏడాదే డ్రోన్ అంబులెన్స్ సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దావోస్ వచ్చిన ప్రతిసారీ తాను కొత్త అంశాలను నేర్చుకుంటున్నాన్నారు. ఇక్కడకు వచ్చే 2047 నాటికి భారత్ ప్రపంచశక్తిగాఎదుగుతుందని, ఆ గ్రోత్ స్టోరీని ప్రతి ఒక్కరూ చూస్తారన్నారు. పెట్టుబడులకు భారత్, ఆంధ్రప్రదేశ్ అతు త్యమ గమ్యస్థానాలుగా చంద్రబాబు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు కూడా పాల్గొన్నారు. వారినుద్దేశించి అందరం కలిసి టీమ్ ఇండియాగా పనిచేద్దాం అని బాబు అన్నారు.

## విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ నెలకొల్పండి: మంత్రి లోకేష్



ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో లోకేష్‌భేటీ

విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ నెలకొల్పాలని ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్ ను రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథమ్, డేటా అనలిటిక్స్, ఫిన్‌టెక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాలని కోరారు. ఫిన్‌టెక్ స్టార్టప్‌లను ప్రోత్సహించడం, రాష్ట్ర ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎకో సిస్టమ్ ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటర్‌గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మొట్టమొదటిగా మల్టిపుల్ డెలివరీ ఛానెళ్ల ద్వారా పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో సహకరించాలని లోకేశ్ కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని నిఖిల్ కామత్ తెలిపారు.

# తిరుమల సమాచారం

## సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు

### - భక్తులకు అసౌకర్యం లేకుండా ప్రవేశ మార్గాలు



**తిరుమల,జనవరి 21ప్రభాత వార్తప్రతి నిధి:** మాఘమాసం సప్తమితిధి 25వతేదీ ఆదివారం సూర్యజయంతి (రథసప్తమి) వేడుకలు తిరుమలలో అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడు వాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. వరుసగా శని,ఆదివారం ,సోమవారం సెలవులు వస్తుండటంతో భారీగా భక్తులు చేరుకునే అవకాశం ఉంది. ఈ కారణంగా ఆ రోజు భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి టిటిడి దర్శనం కల్పించనుంది.ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ అధికారులు, టిటిడి విజిలెన్స్ ఏర్పాట్లలో తలమునకలైంది. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, విజిలెన్స్ విభాగం అధికారులతో కలసి ఆలయ మాఢవీధులు తనిఖీ చేశారు. భక్తులకు గ్యాలరీల్లోకి అనుమతించడం, ప్రవేశనిష్క్రమణ మార్గాలు పరిశీలించారు. అందరూ కలసి సమన్వయంతో భక్తులకు సేవలందించలన్నారు. ఏర్పాట్లు తనిఖీలతో బాటు సేవలందించడంపై సమీక్షించారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఎస్పీ పరిశీలించారు. భక్తుల నియంత్రణ, తోపులాటలేకుండా క్యూలైన్లలోనికి అనుమతించడం వంటివాటిపై సూచనలు చేశారు. ముఖ్యంగా చక్రస్నానం సమయంలో భక్తులు ప్రశాంతంగా క్యూలైన్లద్వారా పుష్కరిణిలోకి చేరుకునేలా చూడాలని ఎస్పీ నిర్దేశించారు.

# రాయలసీమకు నీటిని సాధించుకునేందుకు ఉద్యమం - రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి



**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ ప్రజల జీవితాల్లో నీరు ఒకసమస్య మాత్రమే కాదని, అది ఒక పోరాటమని, న్యాయబద్ధంగా రావాల్సిన నీటికోసం ఉద్యమాలు తప్పదని రాయలసీమ ఎత్తిపోతల సాధనసమితి నిర్ణయించింది. ఈ మేరకు నీటికోసం రాబోయే రోజుల్లో ఉద్యమాల ద్వారానే సాధించుకోగలమని తీర్మానించారు. బుధవారం తిరుపతిలో రాయలసీమ ఎత్తిపోతల సాధనసమితి నాయకులు ,మేధావులు, ప్రజాసంఘాల నాయకులు ఆచార్యభూమన్, కందారపు మురళి, ఎంపి డాక్టర్ గురు మూర్తి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, నగరమేయర్ డాక్టర్ శిరీష, రాజారెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి, నాగరాజు, నీలంబాలాజీ, డిఎంసి భాస్కర్, ఆదం ,ఉదయ్‌వంశీ తదితరులు సమావేశమయ్యారు. సుదీర్ఘంగా పలు అంశాలపై చర్చించి కీలక తీర్మానాలు చేశారు.రాయలసీమ ఎత్తిపోతల పథక సాధనకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి తద్వారా రాయలసీమ అవసరాలకోసం హక్కుగా రావాల్సిన నీటిని సాధించుకోవాలన్నారు. ఇందుకు అవసరమైతే ఉద్యమం చేయాలని నిర్ణయించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, భవిష్యత్తు విధానాలపై సార్ధకమైన చర్చ సాగించాలని, నీటికోసం గతంలో జరిగిన ఉద్యమాన్ని గుర్తుచేసుకుంటే న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు.

## మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

### - బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరణ

**విజయవాడ,జనవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం(సుప్రీం కోర్టు) నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసనం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో ముగ్గురు నిందితులు దాఖలు చేసిన మూడు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## గోవిందరాజస్వామి ఆలయానికి రూ.18లక్షలు విలువైన వంటపాత్రలు విరాళం



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయానికి దాత వంటపాత్రలను విరాళంగా అందించారు. తిరుపతికి చెందిన మురళి 18లక్షలు రూపాయలు విలువైన వంటపాత్రలను ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు అందించే ప్రసాదాల తయారీకి ఈ పాత్రలు ఉపయోగిస్తారు. సోలా,అర, పోటు వంట పాత్రలను బుధవారం ఉదయం టిటిడి ఎఫ్‌ఎసిఎఒ బాలాజీకి అందజేశారు.ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఆలయడిప్యూటీ ఇఒ విఆర్ శాంతి, ఎఇఒ ఏబి నారాయణచౌదరి, సూపరింటెండెంట్ పద్మప్రియ,అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమల భద్రతపై ఆరా - శ్రీవారిసేవలో ఇంటెలిజెన్స్ చీఫ్ లడ్డా



**తిరుమల,జనవరి 21ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆలయం భద్రత, తిరుమల రక్షణ, భక్తులు భద్రతా వలయం వంటి అంశాలపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్(అదనపు డిజి) మహేశ్‌చంద్రలడ్డా ఆరా తీశారు. ఆలయం పరిసరాల్లో నిఘా వ్యవస్థ, భద్రత సిబ్బంది పని తీరును గమనించారు.బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన లడ్డా దంపతులు భద్రతపై ఆరా తీస్తూ ఆలయంలోనికి చేరుకున్నారు. అదనపు డిజికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్‌చంద్ర లడ్డా దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవునికి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అలిపిరి వద్ద బేస్‌క్యాంపునకు శ్రీకారం!

## - శ్రీవారి భక్తుల కోసం వసతి సౌకర్యం, దర్శన కౌంటర్లు ఏర్పాటు



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 అమలులో భాగంగా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశ నలుమూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంపు ఏర్పాటుకు టిటిడి సిద్ధమైంది. సుమారు 15హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడే భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటుకు నిర్ణయించారు.ఇందుకు అన్ని సమకూర్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కూడా ముందుకు కదులుతున్నారు. దేశంలోని అనేక ప్రాంతాలనుండి దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. కొండపై 50వేలమంది భక్తులు రద్దీ పెరిగితే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు నిండిపోయి వెలుపలకు క్యూలైన్లు విస్తరిస్తున్నాయి. విపరీతమైన రద్దీతో శ్రీవారి దర్శనానికి 20గంటల నుండి 30గంటల సమయం పడుతోంది. దీంతో రద్దీకి అనుగుణంగా టిటిడి కొన్ని ప్రత్యామ్నాయ చర్యలు, నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తులు తిరుమలకు చేరుకుంటే వీలైనంత వరకు త్వరగా నాలుగైదు గంటల్లోనే దేవుని దర్శనం చేయించేలా కృత్రిమమేధ(ఏఐ)ఆధారిత సేవలను ప్రారంభించాలని ఆలోచన ఉంది. ఇదే సమయంలో తిరుపతి అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటు చేయడం వల్ల వసతి, దర్శన కౌంటర్లు అందుబాటులోకి తీసుకువస్తే సుమారు 30వేలమంది వరకు భక్తులు ఈ క్యాంప్‌లోనే ఉండేందుకు వీలుంటుంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కూడా అవసరమైన మౌళిక వసతులకు టిటిడికి అనుమతులు ఇచ్చింది. కొండపై రద్దీని నియంత్రించేందుకు వీలుగా అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నారు. సాదారణరోజుల్లోనే తిరుమలకు 80వేలమంది నుండి 90వేలమంది వరకు భక్తులు చేరుకుంటున్నారు. ఇక వారాంతం,ప్రత్యేక పర్వదినాల్లో,విశేషమైన ఉత్సవాల రోజుల్లో 1.50లక్షలమంది వరకు కూడా భక్తులు తిరుమలకు వస్తున్నారు. గత ఏడాది కాలంలో తిరుమలలో విజన్ 2047కి శ్రీకారంచుట్టేలా పనులు చేపట్టేందుకు ప్రస్తుత టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. అలిపిరిపాతచెక్‌పోస్టు ప్రాంతంలో సమీప స్థలాలను కలుపుకునిగానీ, దేవలోక్‌ప్రాంతంలోగానీ బేస్‌క్యాంపు ఏర్పాటుకు స్థలాల పరిశీలన జరిగింది.

-బేస్‌క్యాంపుతోనే యాత్రికులకు సకల సేవలు:

ఇప్పటికే అలిపిరి వద్ద ఇందుకోసం స్థలాన్ని కూడా టిటిడి పరిశీలించింది. ప్రస్తుతం తిరుమలలో 7,790 గదులు, వెయ్యికిపైగా మఠాల్లోని గదులు, మూడు యాత్రికుల వసతి సముదాయాల్లో 7వేల వరకు లాకర్ల సదుపాయం ఉన్నాయి. వీటన్నిటిలో 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులకు వసతి పొందుతున్నారు.ఆపై భక్తులు కొండకు చేరుకున్నా ఆరుబయట, ఖాళీస్థలాల్లో, ఉద్యానవనాల్లో విశ్రాంతి తీసుకోవడం, తలదాచుకోవడం కనిపిస్తుంది. సామాన్యభక్తులకు ఇబ్బందులు తప్పడంలేదు.

## యువకుని దారుణ హత్య

### - భార్య, బావమరిది కలసి హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు

**పెద్దారవీడు(మార్కాపురం), ప్రభాతవార్త** ఓ యువకుడు దారుణ హత్య గురైన సంఘటన పెద్దారవీడు సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథన ప్రకారం మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల పట్టణానికి చెందిన అడపాల లాలు శ్రీను (37)ఈ హత్య గురయ్యాడు. గంజాయి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న లాలు శీను బెయిల్ పై విడుదలైన లాలు శ్రీను ఒంగోలు నుంచి స్వగ్రామైన పెద్దదోర్నాలకు వెళ్తుండగా పెద్దారవీడు సమీపంలో ఈ ఘటన జరిగింది. భార్య, బావుమర్ది లు కలిసి ప్రత్యేక కారులో ఒంగోలు నుంచి లాలు శ్రీనును దోర్నాలకు తీసుకెళ్తుండగా ఈ హత్య జరిగింది. లాలు శ్రీను ముఖంపై కారం చల్లి కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. పెద్ద దోర్నాల పట్టణానికి చెందిన అడపాల లాలు శీను(37) టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. లాలు శీను మద్యం, జూదానికి వ్యసనపరుడుగా మారిపోయాడు. గంజాయి కేసులో లాలు శీను పై పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ లో గత సంవత్సరం నవంబర్ లో కేసు నమోదయింది. ఈ కేసులో ఒంగోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న లాలు శ్రీను కు వారం రోజుల క్రితం బెయిల్ వచ్చింది. భార్య ఝాన్సీ, బావుమర్ది అశోక్ బుధవారం ఉదయం ఒంగోలు వెళ్లి శీనును ప్రత్యేక వాహనంలో దోర్నాలకు తీసుకెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

ఒంగోలు నుంచి కారు లో వస్తున్న శీను ను పెద్దారవీడు సమీపంలోని రోడ్డు పక్కలో లాలు శ్రీను పై కారం చల్లి కత్తితో పొడిచి బుధవారం రాత్రి 8 గంటల సమయంలో దారుణంగా హత్య చేశారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి: ప్రముఖులు

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కుటుంబం, తమిళనాడు ఎమ్మెల్యే సెల్లూర్ కె.రాజు, సినీనటి ఖుష్బూ, నటుడు నవీన్‌చంద్ర విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Online No.1167/0098/LP/VMRDA/2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ మేడపాటి సురేష్ రెడ్డి, అయినాడ గ్రామము, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా నందలి సర్వే సంఖ్య 50-1 (LPM.No.2716) లలో ఎకరములు 2.0861 సెంట్లు గల లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0098/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఎ. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, VMRDA



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ శాఖ

ప్రకటన

సూచిక సంఖ్య : 278/2025-ఎ7, తేది: 13.01.2026

కలప మరియు వెదురు వేలం పాటదారులకు తెలియజేయునది ఏమనగా ఫిబ్రవరి, 2026 మరియు మార్చి, 2026 నెలలకుగాను తాత్కాలిక కలప డిపో, కందిపూడి సిపి ఏరియా చోడవరం రేంజ్ నందు కలప మరియు వెదురు వేలం పాటలు నిర్వహించబడును. వేలం వేయు తేదిలు: ఫిబ్రవరి 3 & 17 మార్చి 4 & 17 ఇతర వివరములకు సెల్ నెం. 8919072357 లేదా 7396892466 సంప్రదించండి.

సం/-. జిల్లా అటవీశాఖాధికారి, అనకాపల్లి.

DIPR.NO. 18840/CL/ADVT/1/1/2022-23 తేదీ: 21.01.2026


## మినీబ్రహ్మోత్సవాన భక్తులు సంతృప్తి చెందేలా మెరుగైన సదుపాయాలు

### - అత్యవసర సమావేశంలో టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల, జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** మరో నాలుగురోజుల్లో కలియుగవైకుంఠం తిరుమలలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న మినీబ్రహ్మోత్సవం ఆదివారంరోజు మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు విచ్చేసే అశేష సంఖ్య భక్తులు సంతృప్తి చెందేలా సౌకర్యవంతమైన దర్శనంతోబాటు మెరుగైన సదుపాయాలు కల్పించామని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, పదిరోజుల వైకుంఠ ఏకాదశిపర్వదినాన్ని విజయవంతం చేసిన రీతిలో అదే స్ఫూర్తితో ఆదివారం రోజు జరిగే రథసప్తమిని అత్యంత వైభవంగా విజయవంతంగా నిర్వహిద్దామన్నారు. 25వతేదీ ఆదివారం సూర్యజయంతి (రథసప్తమి)సందర్భంగా మినీబ్రహ్మోత్సవం తిరుమలలో టిటిడి ఏర్పాట్లు చేసింది. ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఏడువాహనాలపై శ్రీవారు మాఢవీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకు సుమారు రెండులక్షలమందికిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు విచ్చేయనున్న భక్తుల రద్దకి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య,

టిటిడి సిపిఆర్‌ఒ డాక్టర్ తలారిరవి,తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ తదితర జిల్లా అధికారులతో గంటన్నరకు పైగా సమీక్షించారు.


దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానము

గుండ్లూరు గ్రా., కలికిరి (మం), అన్నమయ్య జిల్లా.

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్

NIT.No. P/COE/1317/2025 Dt. 31.10.2025

శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానము రీస్టోరేషన్ & రిహాబిలిటేషన్, శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

ఇట్లు : కార్యనిర్వహణాధికారి


# యేడాదిన్నర తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను ప్రారంభిస్తా : మాజీ సిఎం జగన్

## - ఈ లోపు ప్రతి నెలా జనంలోకి వస్తా, కార్యకర్తల సమావేశంలో వెల్లడించిన జగన్,

## .-సంకీర్ణ ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైంది, ప్రశ్నిస్తే కేసులు పెడుతుంది

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:**సంకీర్ణ ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పాలనా వ్యవస్థలన్నీ బలహీనపడ్డాయి. ప్రభుత్వం సమాజంలోని ఏ వర్గానికీ ప్రయోజనం చేకూర్చడం లేదు. ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయింది, ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో పోలికలు చేయడం సర్వసాధారణమైంది. అని జగన్ అన్నారు.సంకీర్ణ ప్రభుత్వం ఏకపక్ష పాలనకు పాల్పడుతోందని, పోలీసులను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రత్యర్థులు, విమర్శకులపై కేసులు పెడుతోందని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు.తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ఏడాదిన్నర తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను ప్రారంభిస్తానని ప్రకటించారు. అలా ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి మిగిలి ఉంది మూడేళ్లు అని తెలిపారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అమరావతి సమీపంలోని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రతి కార్యకర్తకు అండగా నిలవడం, నియోజకవర్గాల్లోని క్యాడర్‌తో మమేకం కావడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.



కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ యాత్ర దోహదపడుతుందని, దీనికోసం ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారిగా ఇంతటి భారీ కార్యాచరణను ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.గతంలో జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోయిన విషయం తెలిసిందే.

## లిక్కర్ కేసులో ఇద్దరు నిందితులకు సిట్ కస్టడీ

**విజయవాడ,.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసువిచారణలో సిట్ అధికారులు దూకుడు పెంచారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నిందితులను విచారించడం ద్వారా ఈ కుంభకోణంలో ఎవరెవరి హస్తం ఉంది, నిధుల మళ్లింపు ఎలా జరిగింది అనే కోణంలో సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. విజయవాడ కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు ప్రధాన నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. రోనక్ కుమార్‌ను మూడు రోజుల పాటు సిట్ కస్టడీకి కోర్టు అనుమతించింది. రోనక్ కుమార్‌ను సిట్ కార్యాలయానికి తరలించి, ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. మద్యం సరఫరా, లైసెన్సుల మంజూరులో జరిగిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది.అనిల్ చోక్రాను ఒక రోజు పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే.. భద్రతా కారణాల దృష్ట్యా అనిల్ చోక్రాను విజయవాడ జిల్లా జైల్లోనే విచారించాలని నిర్ణయించారు.సిట్ అధికారులు ఇప్పటికే విజయవాడ జిల్లా జైలుకు చేరుకుని అనిల్ చోక్రాను విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. లిక్కర్ పాలసీలో జరిగిన లోపాలు, ఇతర నిందితులతో ఉన్న సంబంధాల గురించి సిట్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు.. గుంటూరు జైల్లో ఉన్న మరికొంత మంది రిమాండ్ ఖైదీల గురించి కూడా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.


100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాలను నిల్వచేయడానికి మరియు విక్రయించడానికి నోటీసు

వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తేదీ 24 అక్టోబరు 2015న జారీచేసిన ఉత్తర్వు నం. 2900 (ఇ) మరియు ఆ తరువాత చేసిన సవరణ ప్రకారం, జువారీ ఫార్మ్‌హబ్ లిమిటెడ్ (జెడ్‌ఎఫ్‌హెచ్‌ఎల్) ఈ క్రింద పేర్కొనబడిన 100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిల్వ మరియు విక్రయంని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించబోతోందనే విషయం ప్రజానీకానికి తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.

| | గ్రేడ్‌లు | 1 | 2 |
|---|---|---|---|
| | స్పెసిఫికేషన్/కంపోజిషన్ | ఎన్‌పికె 19:19:19 | ఎన్‌పికె 13:40:13 |
| 1 | బరువు పరంగా తేమ శాతం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 2 | బరువు పరంగా మొత్తం నత్రజని, కనీసం | 19.0 | 13.0 |
| 3 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే భాస్వరం ($P_2O_5$గా), కనీసం | 19.0 | 40.0 |
| 4 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే పొటాషియం ($K_2O$గా), కనీసం | 19.0 | 13.0 |
| 5 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా సోడియం (Naclగా) శాతం, కనీసం | 0.5 | 0.5 |
| 6 | బరువు పరంగా నీటిలో కరిగిపోని పదార్థం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 7 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా మొత్తం క్లోరైడ్ (Clగా), గరిష్టంగా | 1.5 | 1.5 |
| 8 | బరువు పరంగా లీడ్ (Pbగా) శాతం, గరిష్టంగా | 0.003 | 0.003 |
| 9 | బరువు పరంగా క్యాడ్మియం (Cdగా), గరిష్టంగా | 0.0025 | 0.0025 |
| 10 | బరువు పరంగా ఆర్సెనిక్ (Asగా) శాతం, గరిష్టంగా | 0.01 | 0.01 |

FarmHUB జువారీ ఫార్మ్‌హబ్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: జై కిసాన్ భవన్, జువారీనగర్, గోవా - 403726, ఇండియా

22-P g7exHMNWJQE.qxd:22-P g7exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1





# రూ.8.74 కోట్లతో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి

- కార్పొరేషన్ సహకారంతో 100 ఎకరాల్లో సోలార్ పవర్ ప్రాజెక్ట్
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

నెల్లూరు రూరల్, జనవరి 21 ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.8.74 కోట్ల నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనేక ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రమని, భక్తుల సౌకర్యాలే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. తొలి దశలో రూ.8.74 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రారంభించి ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తామని తెలిపారు. దేవస్థానానికి చెందిన 1176 ఎకరాల భూముల్లో 100 ఎకరాలను వినియోగించి నెల్లూరు నగర కార్పొరేషన్ సహకారంతో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి అవసరమైన అన్ని అనుమతులు జారీ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని, నేడు ప్రభుత్వం నుంచి భారీ నిధులు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి నిధులు కోరిన వెంటనే స్పందించి మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, మండల కోఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, దేవరపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి, దేవస్థానం కమిటీ సభ్యులు ముత్యంశెట్టి శీనయ్య, చెరుకూరు సింహాద్రి, మురళి, దుబ్బుగుంట కిష్టయ్య, తోడేటి మురళి, టిడిపి నాయకులు వేమిరెడ్డి నారాయణ రెడ్డి, తాటిపర్తి బాబు, సుధాకర్ రెడ్డి, టి.వెంకటేష్, గుంజి అంకుల్ తదితరులు పాల్గొన్నారు.



# 23న వసంత పంచమి వేడుకలు

## విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా సరస్వతి యాగం, ఉచిత దర్శనం, ప్రత్యేక ప్రసాదం

ఇంద్రకీలాద్రి, జనవరి 21 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 23న వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. వసంతపంచమి పర్వదినాన సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలపై వైదిక కమిటీతో కలిసి ఈఓ, చైర్మన్, పాలకమండలి బుధవారంనాడు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం 7 గంటల వరకు యూనిఫారం, గుర్తింపుకార్డుతో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేశామన్నారు. అలాగే వారికి 6వ అంతస్థులో శ్రీ అమ్మవారి ప్రసాదంగా పెన్ను, లడ్డూ ప్రసాదం, శక్తికంకణం, శ్రీ అమ్మవారి ఫొటో అందిస్తామన్నారు. 6వ అంతస్థులో ఉచితంగా 500 మందికి అక్షరాభ్యాసం చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మవారు జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాతగా దర్శనమిస్తారన్నారు. అలాగే సరస్వతి హోమం నిర్వహిస్తామన్నారు.

### నకిలీ ఫోన్‌కాల్స్ పై అప్రమత్తంగా వుండాలి

దుర్గమ్మవారి ఆలయం నుండి అని చెప్పి భక్తులకు వస్తున్న నకిలీ ఫోన్‌కాల్స్ పట్ల అప్రమత్తంగా వుండాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. దుర్గమ్మవారి చీరలు ఇంటివద్దకే అందిస్తామని, దుర్గమ్మవారి పూజలు చేయిస్తామంటూ పలు అజ్ఞాత కాల్స్ భక్తులకందుతున్న నేపథ్యంలో ఇఓ బుధవారం భక్తులను ఈ నకిలీ కాల్స్ ను నమ్మవద్దని భక్తులు స్వయంగా కానీ, దేవస్థానం అఫిషియల్ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఏ రకమయిన సేవలనైనా బుక్ చేసుకోవాలన్నారు.

### నిత్యాన్నదానానికి విరాళం



దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,472ల విరాళాన్ని విజయవాడకు చెందిన ఎన్ గోపాలకృష్ణ బుధవారం అందించారు. గొల్లమామిడాడకు చెందిన కొప్పుల మనీషా, తమ కుటుంబసభ్యులు రు.1,35,516 విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# సంక్రాంతి సంబరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్

అమలాపురం, జనవరి 21 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా ఎస్ యానాం బీచ్ సంక్రాంతి సంబరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును శాసనమండలి సభ్యులు సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. అమలాపురంలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీచ్‌లో సంక్రాంతి సంబరాలు పేరిట కోట్ల రూపాయలు దోపిడీ చేశారని ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత రెండేళ్లుగా జరుగుతున్న సంక్రాంతి సంబరాలు ముసుగులో రూ10 కోట్ల వరకు దోపిడీ జరిగిందని ఆరోపించారు. షాపింగ్ మాల్స్, చమురు సంస్థలతోపాటు అధికారులు, కాంట్రాక్టర్లు నుంచి కూడా ఫెస్టివల్ ముసుగులో ఎమ్మెల్యే ఆనందరావు కోట్లాది రూపాయల బలవంతపు వసూళ్లతో అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్సీ బొమ్మి ఆరోపించారు. కోతకి గురైపోతున్న ఓడలరేవు గ్రామాన్ని విస్మరించి స్వగ్రామం యానం పట్ల మొగ్గు చూపారని వీటిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మెల్యేలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ఒక్కొక్కటిగా బయట పెడతాను అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చిన 18నెలల్లో కనీసం వందమంది దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరిగాయని ఎమ్మెల్సీ ఆరోపించారు. ఇంత జరుగుతున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ స్పందించక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జరుగుతున్న దళితులపై జరుగుతున్న దాడులకు కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఎపి కేంద్రంగా ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి

- పారిశ్రామిక పార్కుల రంగంలోనూ విస్తృత అవకాశాలు
- యుఎఇ మంత్రితో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చ




విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి నుంచి ఉద్యాన, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈకి ప్రతిపాదించారు. దావోస్‌లో ఆ దేశ విదేశీ వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఎపిలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో విస్తృతంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సిఎం వివరించారు. అగ్రిటెక్, ఫుడ్ టెక్, ఆక్వా టెక్‌తో పాటు ఫుడ్ పార్కుల అభివృద్ధి, ఆహార భద్రతా చర్యల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఆహార ఉత్పత్తులను వేగంగా రవాణా చేసేందుకు వీలుగా ఎపిలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్డు, రైలు నెట్‌వర్క్ విస్తృతంగా ఉందని యుఎఇ వాణిజ్య మంత్రికి వివరించారు. వీటితో పాటు జాతీయ పారిశ్రామిక కారిడార్లు కూడా రాష్ట్రంతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. యుఎఇకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్, ఏడీ పోర్ట్స్, యాడ్ నాక్ లాంటి కంపెనీలు ఎపిలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సిఎం కోరారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఎపి పనిచేస్తోందని.. యూఏ ఈకి చెందిన టాక్వా, మజ్దార్ లాంటి కంపెనీ లతో పాటు ఎడిఐఎ, ముబాద్లా, ఎడిక్యూ లాంటి ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడు లకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని స్పేస్, డ్రోన్ సిటీల్లోలోనూ యుఎఇ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా... దీనిపై యుఎఇ విదేశీ వాణిజ్య మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కార్యకర్త ఇంటికెళ్లి... నేనున్నానంటూ పవన్ భరోసా



చందు వెంకటవసంతరాయలు కుటుంబాన్ని పరామర్శిస్తున్న పవన్

- కష్టంలో తోడుంటామంటూ ధైర్యం నింపిన డిప్యూటీ సిఎం
- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీరవెంకట వసంతరాయలు కుటుంబానికి పరామర్శ

విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం. కష్టంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది జులైలో దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వసంతరాయలుకి బ్రెయిన్ డెడ్ కాగా, అతని కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న పవన్ ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి భరోసా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం పెదచందాలలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భార్య నాగ పుష్పావతి, కుమారుడు సీతారామరాజు, కుమార్తె జాహ్నవిలను ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలు ఓపికగా విన్నారు. తండ్రి మరణానంతరం ఉద్యోగం వదిలి కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న సీతారామరాజుని అభినందించి, అతని వివరాలు తెలుసుకున్నారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపం, మాటలు రావని తెలుసుకుని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సాయం చేయాలని అధికారులకు సూచించారు. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీం కింద ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలన్నారు. మీ కష్టంలో మేము తోడుంటామంటూ భరోసా ఇచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ.5 లక్షల బీమా చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ "ఇంటి పెద్దను కోల్పోతున్నామన్న బాధలోనూ వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సంఘటనలు అదురుగా జరుగుతాయి. దుఃఖాన్ని దిగమింగుకుని అవయవదానం చేసిన వసంత రాయలు కుటుంబానికి అభినందనలు తెలియజేస్తున్నా. మరణంలోనూ మరో ఐదుగురికి ఊపిరి పోయడం గొప్ప విషయం. వసంత రాయలు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం" అని అన్నారు.

### అడుగడుగునా జననీరాజనం

వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించేందుకు పవన్ కల్యాణ్ వస్తున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గ ప్రజలు ఆయనకు స్వాగతం పలికేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. పూలు, పూలమాలలతో కార్యకర్తలు, హారతులతో ఆడపడుచులు గ్రామ గ్రామాన స్వాగతం పలికారు. మచిలీపట్నం శివారు, పెడన, తోటమూల, హుస్సేన్ పాలెం, కట్లపల్లి, సింగరాయపాలెం, బల్లిపర్రు, మడక, నందమూరు, మంజులూరు, బంటుమిల్లి, చిన పాండ్రాక, చెరుకుమల్లి, కృత్తివెన్ను, గాంధీనగర్, పెద చందాల గ్రామాల్లో ప్రజలంతా రోడ్డు వెంట బారులుతీరారు. పలువురు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. కార్యక్రమంలో పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ బొమ్మడి నాయకర్, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, జనసేన ఎన్టీఆర్, కృష్ణా, జిల్లాల అధ్యక్షులు సామినేని ఉదయభాను, బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గాల పిఓసిలు పాల్గొన్నారు.



వైద్యశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

# వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

## ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ (గన్నవరం), జనవరి 21, ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా హెచ్చరించారు. విజయవాడ గిరిపురంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరుపట్టిని పరిశీలించారు. ఓపి సేవలు, రోగులకు అందుతున్న వైద్యపరీక్షలు, కన్సల్టేషన్‌రూమ్‌ల పని తీరును, టెలీక్లినిక్ సేవల అమలు తీరును సమీక్షించారు. లేబొరేటరీలో రోగులకు చేస్తున్న పరీక్షలు, నివేదికల వివరాలు ఆరా తీసారు. ఫార్మసీ విభాగంలో మందుల నిల్వలు, ఉచిత ఔషధాల పంపిణీ పై సిబ్బందికి సూచనలిచ్చారు. జాతీయ వ్యాదినిరోధక టీకాల కార్యక్రమం అమలుతీరును పరిశీలించి చిన్నారులు, గర్భిణీలకు తప్పనిసరిగా టీకాలు వేయాలని సూచించారు., ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని, వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోగులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. వైద్యశాలల్లో సమస్యలు ఉంటే క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి తెలియచేయాలని కలెక్టర్ లక్ష్మీశా సూచించారు. ప్రభుత్వవైద్యశాలల్లో సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.

### వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

పదవతరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున చదువులో వెనుకపడిన విద్యార్దులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లాకలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. బుధవారం విజయవాడలోని సివిఆర్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్దులతో ముచ్చటించారు. వారి మేధస్సును పరీక్షించి వారికి పలు ప్రశ్నలు సంధించారు. గణితం, సోషల్ స్టడీస్‌కు సంబందించిన ప్రశ్నలు అడిగారు. విద్యార్దుల సమాధానాల పట్ల సంతృప్తి చెందారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు సెలవులు పెట్టవద్దని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్దులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్దులను పరీక్షలకు తయారు చేయాలని, పరీక్షల్లో ప్రశ్నలకు జవాబులు రాసే విధానాన్ని తెలియచేయాలంటూ పలు సూచనలిచ్చారు.

**వ్యాపారస్తులపట్ల స్నేహ భావంతో వ్యవహరించాలి**

# పన్నుల రాబడి వృద్ధి చేయాలి

## రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్





విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యాపారస్తులపట్ల స్నేహ భావంతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో పన్నుల రాబడిని పెంచాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర పురోభివృద్ధికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాడేపల్లిలోని వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం రేంజ్ ఆఫీసర్లు (ఆర్వోలు), జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో మంత్రి పయ్యావుల కేశవ్ రెవెన్యూ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంస్కరణలు రాజకీయంగా సరైనవే కాక ప్రజలకు, వ్యాపారులకు అనుకూలమైనవని తెలిపారు. డిసెంబర్ నాటికి నిర్దేశించుకున్న వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని గుర్తుచేశారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పన్ను వసూళ్ల వృద్ధి రేటు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్ర పాలన సజావుగా సాగేందుకు రాబోయే మూడు నెలల్లో అవసరమైన నిధుల సమీకరణలో వాణిజ్య పన్నుల శాఖ పాత్ర కీలకమని మంత్రి స్పష్టం చేశారు. సంస్కరణల పేరుతో అధికారులు బాధ్యతల నుంచి రిలాక్స్ కావద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని గమనిస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ పనితీరును స్ఫూర్తిగా తీసుకుని, వాణిజ్య పన్నుల శాఖ కూడా పన్ను పరిధి పెంచి లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్యాక్స్ బేస్ పరంగా చూస్తే వృద్ధి చాలా స్వల్పంగా ఉందని, పన్ను సంస్కరణలకన్నా అధికారుల పనితీరు, సామర్థ్యమే ట్యాక్స్ బేస్ పెరుగుదలకు కీలకమని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో వాణిజ్య పన్నుల శాఖ పనితీరును పోల్చి విశ్లేషించాలని సూచించారు. ఆటో అప్రూవల్ (14ఏ) సౌకర్యాన్ని తప్పుడు మార్గాల్లో ఎవరైనా ఉపయోగిస్తున్నారా అనే విషయాన్ని నిశితంగా అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుతం 90 శాతం రిటర్న్ ఫైలింగ్ జరుగుతోందని, అధికారుల కృషితో దీన్ని 100 శాతానికి తీసుకెళ్లేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్దేశిత గడువు లోగా ఆడిట్ కేసులకు పరిష్కారం చూపాలని, క్షేత్రస్థాయి అధికారులు అంకితభావంతో పనిచేసి పన్ను ఎగవేతను అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సు ద్వారా గూగుల్ సంస్థ వంటి పెద్ద సంస్థల నుంచి పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. "స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంలో భాగంగా రాబోయే ఐదేళ్లలో రూ. 40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆశిస్తున్నామని, పరిశ్రమల రంగంలో ఇప్పటికే రూ. 16 లక్షల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 29 శాతానికి పైగా రెవెన్యూ వృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. జీఎస్టీ-2.0 ద్వారా సాంకేతికతను వినియోగించి రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఐటి ద్వారా పన్ను వసూళ్లు, డేటా విశ్లేషణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. వ్యాపారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ స్మార్ట్ గా పని చేయాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు. ఎ మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా పన్ను చెల్లింపుదారుల సందేహాలను నివృత్తి చేయడంలో రాష్ట్రం ముందుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్ జనరేషన్ పోర్టల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో పన్ను ఎగవేతలను అరికడుతున్నామని, పారదర్శకత పెరిగి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈవే బిల్లుల సంఖ్యలో గతేడాదితో పోలిస్తే 9.5 లక్షల పెరుగుదల ఉండటం రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకుంటున్నాయనేందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మార్చి నాటికి ఆదాయ వృద్ధిని 10 శాతానికి తీసుకెళ్లాలని అధికారులకు ప్రధాన కమిషనర్ బాబు. ఎ సూచించారు. వర్క్ షాపులో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ (లీగల్) డి. రమేష్, సెక్రటరీ టూ సిసిఎస్టి రవిశంకర్, స్పెషల్ కమిషనర్ అఫ్ స్టేట్ టాక్సెస్ ఎన్. సౌమ్య పాల్గొన్నారు.

# ఎపిలో ప్రత్యామ్నాయ ఇంధన రంగంలో పెట్టుబడులకు మంచి ప్రోత్సాహం



## దావోస్‌లో సిఇఓలతో భేటీలో మంత్రి లోకేష్


విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ప్రత్యామ్నయ ఇంధన రంగంలో పెట్టుబడులకు మంచి ప్రోత్సాహం అందిస్తామని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంవగా ఆయన మాట్లాడుతూ ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.


జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లోకార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌరపవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు.

జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీస్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్‌బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చేవారిని అతిథుల్లా చూస్తున్నాం. వారిని గౌరవిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇస్తాం. అభివృద్ధి ఏ ఒక్కరికో పరిమితం కారాదు. అందరూ భాగస్వాములు కావాలి. ఈ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి. ఈ ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానానికి శ్రీకారం చుట్టిందని వివరించారు.

# స్కానింగ్ సెంటర్‌లపై తనిఖీలు తప్పనిసరి: కలెక్టర్





నెల్లూరు కలెక్టరేట్, జనవరి 21 ప్రభాతవార్త: జిల్లాలోని స్కానింగ్ సెంటర్‌లపై సంబంధిత శాఖ అధికారులు తరచూ తనిఖీ చేసి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా కలెక్టర్, చైర్మన్ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ వారి అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ శుక్ల మాట్లాడుతూ గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కానింగ్ సెంటర్ల విషయంలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొత్తగా రెండు స్కానింగ్ సెంటర్లు, రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించి మూడు స్కానింగ్ సెంటర్లకు అదేవిధంగా పర్మిషన్ మోడిఫికేషన్ సంబంధించి ఏడు స్కానింగ్ సెంటర్‌లకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. అదే విధంగా అసిస్టెంట్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (సాంకే తిక సహాయ పునరుత్పాదన సెంటర్లు)కి సంబంధించి మూడు సెంటర్లకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత, పోలీసు శాఖ నుంచి టీవీ సుబ్బారావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆండాళ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భారత్‌లో ఉగ్రదాడులకు పాక్ కుట్ర!

## నిఘా వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 21:** పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకర దాడులకు పాల్పడేందుకు '26-26' అరు కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్ముకశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ జమ్ముకశ్మీర్, పంజాబ్, ఢిల్లీ హర్యానాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామన్నారు.

# అటల్ పెన్షన్ యోజన మరో ఐదేళ్లు

## కోట్ల మందికి భరోసా ఇస్తూ కేంద్రం కీలక నిర్ణయం

## సిడ్బీకి రూ.5 వేల ఈక్విటీ మద్దతుకు కేబినెట్ ఓకే

**న్యూఢిల్లీ, జనవరి 21:** కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు, సామాన్యులకు తీపికబురు అందించింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అటల్ పెన్షన్ యోజన పథకాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అటల్ పెన్షన్ యోజన గడువును 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ప్రచార మరియు అభివృద్ధి కార్యకలాపాలకు నిధుల మద్దతును మరియు లోటు నిధులను కూడా పొడిగించింది. ఈ పథకం ద్వారా అసంఘటిత రంగంలోని కోట్లాది మంది కార్మికులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేబినెట్ సమావేశం తర్వాత విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, అసంఘటిత కార్మికులలో అవగాహన కల్పించడం, సామర్థ్య నిర్మాణంతో సహా పథకాన్ని విస్తరించడానికి ప్రచార, అభివృద్ధి కార్యకలాపాలకు ప్రభుత్వ మద్దతుతో ఈ పథకం 2030-31 వరకు కొనసాగుతుంది. ఎపివై చందాల ఆధారంగా 60 ఏళ్ల వయస్సు నుండి నెలకు రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు హామీతో కూడిన కనీస పెన్షన్‌ను అందిస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేసే వారు తమ వృద్ధాప్యంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు 2015 మే 9న కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అటల్ పెన్షన్ యోజన ద్వారా చందాదారులు 60 ఏళ్లు నిండిన తర్వాత వారు చెల్లించిన చందాను బట్టి నెలకు రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు కనీస హామీతో కూడిన పెన్షన్‌ను పొందుతారు. అటల్ పెన్షన్ యోజన పథకం ఇకపై 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ పథకం వ్యాప్తిని పెంచడానికి, ప్రజల్లో అవగాహన కల్పించడానికి, గ్యాప్ ఫండింగ్ కోసం కేంద్రం నిధుల మద్దతును కూడా పొడిగించింది. ఈ ఏడాది జనవరి 19 నాటికి ఈ పథకంలో సుమారు 8.66 కోట్ల మంది పైగా చందాదారులు నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులకు చేరువ కావడానికి ప్రభుత్వం సామర్థ్య పెంపుదల, అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు, చిరు వ్యాపారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోనున్నారు.

తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో మరిన్ని కోట్ల మందికి ఈ పథకం కింద సామాజిక భద్రత లభించనుంది.



**చిన్న పరిశ్రమలకు కేంద్రం తోడ్పాటు**

దేశంలో చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బి)కి రూ.5 వేల కోట్ల ఈక్విటీ మద్దతు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.5 వేల కోట్ల ఈక్విటీ మూలధనాన్ని మూడు విడతలుగా సిడ్బి (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)లో పెట్టుబడిగా పెట్టనుంది. ఇందులో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3వేల కోట్లు, 2026-27లో వెయ్యి కోట్లు, 2027-28లో వెయ్యి కోట్లు చొప్పున కేంద్రం పెట్టుబడిగా పెట్టనుంది.




## మొజాంబిక్ హక్కుల కార్యకర్తకు ఇందిరాగాంధీ శాంతి పురస్కారం

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రతిష్టాత్మక ఇందిరా గాంధీ శాంతి పురస్కారానికి మొజాంబిక్ హక్కుల కార్యకర్త గ్రాకా మాచెల్ ఎంపిక య్యారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక సాధికారత, మానవతావాద పనులలో గ్రాకా మాచెల్ చేసిన విప్లవాత్మక కృషికి గుర్తింపుగా 2025 సంవత్సరానికి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్ట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మాజీ జాతీయ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్ అధ్యక్షతన సమావేశమైన అంతర్జాతీయ జ్యూరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇందిరాగాంధీ శాంతి బహుమతితో పాటు రూ.కోటి నగదు, ప్రశంసాపత్రం, ట్రోఫీని మొజాంబిక్ హక్కుల కార్యకర్త గ్రాకా మాచెల్‌కు అందించనున్నారు. మాచెల్ ఒక విశిష్ట ఆఫ్రికన్ రాజనీతిజ్ఞురాలు.

# ఎన్నికల ప్రచారానికి 'కమలం' భారీ వ్యయం

## అదే దారిలో కాంగ్రెస్ పార్టీ కూడా!




**న్యూఢిల్లీ, జనవరి 21:** లోక్‌సభ ఎన్నికలు, ఇతర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 2024-25 సంవత్సరంలో ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ రూ.3,335.36 కోట్లు ఖర్చు చేసినట్లు ఆ పార్టీ వార్షిక ఆడిట్ నివేదిక ఎన్నికల కమిషన్‌కు సమర్పించింది. 201920 సంవత్సరంలో 17వ లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల కోసం రూ.1,352.92 కోట్లు ఖర్చు చేసిన బీజేపీ అంతకు రెండున్నర రెట్లు అధికంగా 2024-25 (18వ లోక్‌సభ) ఎన్నికల కోసం ఖర్చు చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలను ఆ ఏడాది మార్చి 16న ఎన్నికల కమిషన్ ప్రకటించగా అంతకు ముందు ఆర్థిక సంవత్సరం నుంచే ప్రచార కార్యకలాపాలు మొదలయ్యాయి. 2024 ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 44 రోజుల పాటు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎన్నికలకు ముందు ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎన్నికలు, సొంత ప్రచారం కోసం బీజేపీ 1,754.06 కోట్లు ఖర్చు చేసింది. 18వ లోక్‌సభ ఎన్నికలు, 8 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు సంవత్సరం, ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసిన మొత్తం వ్యయం రూ. 5,089.42 కోట్లు. 17వ లోక్‌సభ ఎన్నికలు, 7 అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు రెండు సంవత్సరాల్లో ఖర్చు చేసిన రూ. 2,145.31 కోట్లతో పోలిస్తే ఇది రెట్టింపు కన్నా అధికం. 2025 డిసెంబర్ 27న ఎన్నికల కమిషన్‌కు బీజేపీ తన వార్షిక ఆడిట్ నివేదికను సమర్పించగా దాన్ని ఈసీ ఈ వారం ప్రచురించింది. 2024-25లో బీజేపీ చేసిన మొత్తం ఖర్చు రూ. 3,774.58 కోట్లలో ఎన్నికల కోసం ఖర్చు చేసింది 88 శాతమని తేలింది. ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం జరిగిన మొత్తం వ్యయంలో 68 శాతం అంటే రూ. 2,257.05 కోట్లు ప్రకటనలు, ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసింది. ఎలక్ట్రానిక్ మీడియా కోసం అత్యధికంగా రూ.1,124.96 కోట్లు ఖర్చు చేయగా ఆ తర్వాత వరుసగా ప్రకటనల కోసం రూ.897.42 కోట్లు ఖర్చు చేసింది. అంతేగాక ఎన్నికల ప్రచారం నిమిత్తం విమానాలు, హెలికాప్టర్లలో తిరిగినందుకు రూ. 583.08 కోట్లు ఖర్చయినట్లు తన ఆడిట్ నివేదికలో పేర్కొన్నది. ఎన్నికల కోసం పార్టీ అభ్యర్థులకు రూ. 312.90 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందచేసినట్లు కూడా బీజేపీ తన ఆడిట్ రిపోర్టులో వెల్లడించింది. మిగిలిన పార్టీల విషయానికి వస్తే 2024-25 సంవత్సరంలో ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ రూ.896.22 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో రూ. 619.67 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీకి ఇచ్చిన ఆడిట్ నివేదికలో కాంగ్రెస్ పేర్కొన్నది. బీజేపీ వార్షికాదాయం గత రెండేండ్లలో చాలా వేగంగా పెరిగింది. 2023-24లో రూ. 4.340.47 కోట్లు ఉన్న బీజేపీ మొత్తం ఆదాయం 2024-25లో రూ. 6,769.17 కోట్లకి పెరిగింది. స్వచ్ఛంద విరాళాల ద్వారా రూ. 6,124.85 కోట్లు లభించగా మిగిలిన ఆదాయం సభ్యత్వ రుసుములు, బ్యాంక్ వడ్డీ, ఇతర వనరుల ద్వారా సమకూరినట్లు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత వచ్చిన మొదటి ఆర్థిక సంవత్సరం 2024-25 కావడం గమనార్హం.

## అంతర్జాతీయ రౌడీలా వ్యవహరిస్తున్న ట్రంప్

### బ్రిటన్ పార్లమెంట్‌లో ఎంపి ధ్వజం

**లండన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై యూకే పార్లమెంట్ సభ్యుడు ఎడ్ డేవీ తీవ్రంగా మండిపడ్డారు. గ్రీన్ లాండ్ విషయంలో ట్రంప్ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిలా కాదు అంతర్జాతీయ రౌడీలా, గ్యాంగ్ స్టర్ లా ప్రవర్తిస్తున్నాడు. తాను కోరుకున్నది ఏదైనా సరే బలప్రయోగంతో లాక్కోవాలని చూస్తున్నాడు. అమెరికా చరిత్రలోనే ట్రంప్ అత్యంత అవినీతిపరుడైన అధ్యక్షుడు అంటూ యూకే పార్లమెంట్ లో వ్యాఖ్యానించారు. ట్రంప్ అహాన్ని శాంతింపజేయాలంటే ముందుగా ఆయనకు ఖరీదైన బహుమతులు ఇవ్వాలని, ఎంతసేపూ ఆయనను పొగడాలని అన్నారు. ప్రపంచంలో అందరూ తనను పొగడాలని భావిస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. ప్రైవేట్ జెట్ ల వంటి ఖరీదైన కానుకలిస్తూ, ఆయన క్రిప్టో ఖాతాలో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడితే ట్రంప్ సానుకూలంగా ఉంటారని విమర్శించారు. గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకోవాలన్న అమెరికా ప్రయత్నాన్ని తప్పుబట్టిన దేశాలపై టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేసిన బెదిరింపులు, ఈయూ దేశాలపై ఇప్పటికే విధించిన సుంకాలను తప్పుబడుతూ డేవీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ టారిఫ్ యుద్ధంతో పలు దేశాల్లో ఆర్థిక వ్యవస్థ కుదేలై లక్షలాది మంది ఉపాధి కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయినా సరే ట్రంప్ ఇదేమీ పట్టించుకోకుండా గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకోవడమే తన లక్ష్యమంటూ మాట్లాడడం సరికాదని అన్నారు. ఎవరేమైనా, ఏదేమైనా తాను కోరుకున్నది తనకు దక్కాలని భావించడం రౌడీయిజమేనని మండిపడ్డారు.

### రూ.20 వేలు పెట్టుబడి పెడితే పది రెట్లు రాబడి..

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విడియోలు

## ఖండించిన రాజ్యసభ ఎంపి సుధామూర్తి



### తాను ఆర్థిక పెట్టుబడుల గురించి మాట్లాడనని వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రసుతల కృత్రిమ మేధ యుగంలో సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. రాజ్యసభ ఎంపి సుధామూర్తి పెట్టుబడి స్కీమ్‌లను ప్రచారం చేస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా దీనిపై సుధామూర్తి స్పందించారు. అవి నకిలీవని, వాటిని నమ్మొద్దని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా ఆమె ఓ వీడియో విడుదల చేశారు. రూ.20 వేలు పెట్టుబడి పెడితే పదిరెట్లు రాబడి వస్తోందంటూ తాను చెప్పినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు నకిలీవని సుధామూర్తి పేర్కొన్నారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలను చూసి ప్రజలు మోసపోవద్దని కోరారు. వీటిని నమ్మి తనకు తెలిసినవారు డబ్బులు పోగొట్టుకున్నారని వెల్లడించారు. తాను ఎప్పుడూ ఆర్థిక పెట్టుబడుల గురించి మాట్లాడనని, ఇలాంటి హెచ్చరికలే చేశారు. అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలంటూ ఆమె చెబుతున్నట్లుగా ఉన్న వీడియో వైరల్ అయింది. అవి ఫేక్ అని, వాటిని నమ్మొద్దని ఆమె పేర్కొన్నారు.

## మోడీ సొంత రాష్ట్రంలోనూ అవినీతేనా?

### ప్రారంభోత్సవానికి ముందే కూలిపోయిన వాటర్‌ట్యాంక్



**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రధాని మోదీ సొంత రాష్ట్రం, దశాబ్దాలుగా బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్‌లో అవినీతి క్షేత్రస్థాయిలో భారీగా ఉందని ఈ ఘటన రుజువుచేస్తోంది. రూ. 21 కోట్ల ఖర్చుతో నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం జరుపుకోవడానికి ముందే కుప్పకూలిపోయింది. సూరత్ జిల్లాలో 33 గ్రామాలకు రక్షిత తాగు నీరు అందించే లక్ష్యతో నిర్మించిన వాటర్ ట్యాంకు పాలకుల నేలమట్టమైంది. వాటర్ ట్యాంకు నిర్మాణంలో నాసిరకం సామగ్రి వాడి ఉంటారన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రానికి చెందిన గాయ్‌పగ్లా గ్రూపు వాటర్ సైప్లె స్కీము కింద మాండ్వి తాలూకాలోని తాడ్‌కేశ్వర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 11 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో 15 మీటర్ల ఎత్తుతో వాటర్ ట్యాంక్ నిర్మాణమైంది. ట్రయల్ రన్ నిర్వహించగా పెద్దపెట్టున శబ్దంతో వాటర్ ట్యాంక్ కూలిపోగా స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు దాదాపు 9 లక్షల లీటర్ల నీటితో ట్యాంకును నింపినట్లు అధికారులు చెప్పారు. హఠాత్తుగా మొత్తం కట్టడం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ సహా ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. వాటర్ ట్యాంకుకు ప్రారంభోత్సవం కాకపోవడం, నివాస గృహాలకు మంచినీటి సరఫరా కనెక్షన్ ఇవ్వకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎన్డీయేలో చేరిన టిటివి దినకరన్



**చెన్నై,జనవరి 21:** తమిళనాడులో బిజెపి కి భారీ ప్రయోజనం లభించింది. ఎన్డీఏ నుంచి బయటికి వెళ్లిన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం (ఎఎంఎంకె) ఘర్ వాపసీ అయింది. ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ స్వయంగా ఎన్డీఏలో చేరినట్లు ప్రకటించారు. కొద్దిసేపటి కిందటే ఆయన కేంద్రమంత్రి పియూష్ గోయెల్ ను కలిశారు. ఎన్డీఏలోకి రీఎంట్రి ఇచ్చారు. అంతకుముందు చెన్నైలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎంకేను ఓడించి రాష్ట్రంలో స్థిరమైన పాలనను అందించడమే తన ఉద్దేశమని, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ఒకే జెండా కిందికి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్డీఏలోకి తిరిగి రావడాన్ని కొత్త ఆరంభంగా దినకరన్ అభివర్ణించారు. రాజకీయాల్లో రాజీ అనేది తప్పనిసరి అని వ్యాఖ్యానించారు. రాజీ పడటంలో తప్పులేదని, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్డీఏ కూటమికి తనవంతు సహాయం అందిస్తానని ఉద్ఘాటించారు. ఎక్కడా ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా అమ్మ జయలలిత నిజమైన అనుచరులుగా తామందరం కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దినకరన్ ఎన్డీఏలో కొనసాగారు.

## అవి విద్వేష వ్యాఖ్యలే..

### ఉదయనిధి మారన్‌కు మద్రాస్ హైకోర్టు షాక్



**చెన్నై, జనవరి 21:** డెంగ్యూ, దోమలు, మలేరియా, కరోనా ఇలా కొన్నింటిని మనం వ్యతిరేకిస్తే సరిపోదని సమూలంగా నిర్మూలించాలంటూ సనాతన ధర్మంపై గతంలో చేసిన వ్యాఖ్యల వ్యవహారంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. విచారణ జరిపిన మద్రాస్ హైకోరు ఈ వ్యాఖ్యలు విద్వేష ప్రసంగాల్లో భాగమేనని తేల్చిచెప్పేసింది. ఈ మేరకు కీలక తీర్పు వెలువరించింది. 2023లో ఉదయనిధి సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా పలు చోట్ల అభ్యంతరాలు వ్యక్తం అయి కోర్టుల్లో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ లోనూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇవాళ వాటిని విద్వేష వ్యాఖ్యలుగానే తేల్చింది. డీఎంకే 100 ఏళ్లకు పైగా హిందూ మతంపై స్పష్టమైన దాడి చేస్తోందని, మంత్రి అదే సైద్ధాంతిక వంశానికి చెందినవారని గుర్తుచేసింది. మరోవైపు విద్వేష ప్రసంగాలు చేసిన వారు బాగానే ఉంటారని, వాటిపై స్పందించిన వారే చట్టపరంగా ఇబ్బందులు పడుతున్నారంటూ హైకోర్టు బెంచ్ వ్యాఖ్యానించింది. కోర్టులు కూడా విద్వేష ప్రసంగాలపై స్పందించిన వారిని ప్రశ్నిస్తున్నాయి, వాటిని ప్రారంభించిన వ్యక్తులపై చట్టాన్ని అమలు చేయడం లేదని, తమిళనాడులో మంత్రి చేసిన ద్వేషపూరిత ప్రసంగానికి సంబంధించి ఎటువంటి కేసు నమోదు కాలేదని హైకోర్టు గుర్తుచేసింది.

## పూరీ జగన్నాథ ఆలయానికి బాంబు బెదరింపు

**పూరి, జనవరి 21:** ఒడిశాలోని పూరి జగన్నాథ్ ఆలయాన్ని పేల్చివేస్తామని సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆన్‌లైన్ పోస్టు ఆధారంగా ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందురోజు ఫేస్‌బుక్‌లో ఆ పోస్టు కనిపించింది. ఆలయాన్ని పేల్చడంతో పాటు బీజేడీ రాజ్యసభ ఎంపీ సుభాషిస్ కుంతియాను అటాక్ చేస్తామని కూడా ఆ పోస్టులో హెచ్చరించారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా పేల్చివేస్తామన్నారు. అయితే ఆ సోషల్ మీడియా పోస్టు కోసం ఓ మహిళ అకౌంట్‌ను వాడుకున్నారు. ఆమె పేరుతో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫేక్ యూజర్ ఐడీని క్రియేట్ చేసి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పూరి సైబర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బాంబు బెదిరింపు నేపథ్యంలో జగన్నాథుడి ఆలయ పరిసరాల చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారి వెల్లడించారు.

### బంగ్లాలోని రాయబార కార్యాలయ సిబ్బంది

## కుటుంబాలను వెనక్కి వచ్చేయాలని పిలుపు!

**న్యూఢిల్లీ,జనవరి 21:** ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఆందోళనకర పరిస్థితులు చూస్తుంటే భారత్‌పై బంగ్లావాసులు ద్వేషంతో రగిలిపోతున్నారు. మరోవైపు హిందువులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి. హిందువుల్ని చంపడం, దాడి చేయడం, వారి ఆస్తుల్ని ధ్వంసం చేయడం వంటి ఘటనలు బంగ్లాదేశ్ లో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్తితుల్లో ఇప్పటికే ఇరు దేశాల సంబంధాలు క్షీణించాయి. అక్కడ ఉన్న హిందువులతోపాటు భారతీయ అధికారులకు కూడా రక్షణ లేదనే నిర్ణయానికి ఇండియా వచ్చేసింది. అందుకే వారి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో ఉన్న రాయబార కార్యాలయ సిబ్బంది కుటుంబాల్ని తిరిగి ఇండియాకు వచ్చేయాలని ఆదేశించింది. బంగ్లాలోని భారత రాయబారి, ఇతర సిబ్బంది, వేరే విభాగాల్లో పని చేస్తున్న భారత సిబ్బంది కుటుంబ సభ్యుల్ని ఇండియాకు రావాలని భారత విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశించినట్లు ఆ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిర్ణయం సిబ్బంది కుటుంబ సభ్యులకు మాత్రమే అని సిబ్బంది మాత్రం అక్కడ పని చేస్తారని ఆయన తెలిపారు. భారతీయ రాయబార కార్యాలయం ఎప్పటిలాగే పని చేస్తుందని, ఇతర సేవలు కొనసాగుతాయని, ఎంతకాలంలోపు కుటుంబ సభ్యులు ఇండియా తిరిగి రావాలి అనే కాలపరిమితి విషయంలో ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతం ఢాకాలో ప్రధాన రాయబార కార్యాలయం ఉండగా, ఛట్టోగ్రామ్, ఖుల్నా, రజ్షాహి, సిల్హెట్‌లలో రాయబార కార్యాలయాలున్నాయి.

## సంక్షిప్తంగా..

### మాజీ ప్రధాని హత్యకేసు నిందితుడికి యావజ్జీవ ఖైదు



**టోక్యో,జనవరి 21:** జపాన్ మాజీ ప్రధాని షింజో అబేను హత్య చేసిన 45 ఏళ్ల టెట్‌సుయా యమగామికి జీవితకాల జైలుశిక్ష పడింది. నారా జిల్లా కోర్టు ఆ శిక్షను ఇవాళ ఖరారు చేసింది. మాజీ ప్రధానిని హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. జపాన్ అధికార పార్టీ, వివాదాస్పద దక్షిణకొరియా చర్చి మధ్య సంబంధాలను వ్యతిరేకిస్తూ నిందితుడు మాజీ ప్రధాని హత్యకు ప్లాన్ చేశాడు. జపాన్ రాజకీయాల్లో అత్యధిక కాలం ప్రధానిగా చేసిన వ్యక్తిగా అబెకు రికార్డు ఉన్నది. అయితే ప్రధాని హోదాను విడిచిన తర్వాత ఆయన ఎంపీగా కొనసాగారు. నారా సిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో అబేపై 2022లో కాల్పులు జరిపారు. గన్ కంట్రోల్‌పై పట్టు ఉండే జపాన్‌లో ఆ ఘటన జరగడం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది.

### దావోస్‌లో ఆకట్టుకున్న మెక్రాన్ సన్‌గ్లాసెస్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సామ్రాజ్యవాదం మళ్లీ పురుడుపోసుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గ్రీన్‌లాండ్' హెచ్చరికలను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ పెద్దన్న అమెరికాపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దాంతోపాటు మెక్రాన్ తన సన్‌గ్లాసెస్‌తోనూ ఆకట్టుకున్నారు. కళ్లజోడు తీయకుండా ఆయన కనిపించిన తీరుపై నెట్టింట్లో పెద్ద చర్చే నడుస్తోంది. దావోస్ సదస్సు జరుగుతున్న వేదిక లోపల కూడా మెక్రాన్ సన్‌గ్లాసెస్ ఎందుకు ధరించారు? దీని ద్వారా డొనాల్డ్ ట్రంప్‌కు ఏదైనా సందేశం ఇస్తున్నారా? లేకపోతే ఇదేమైనా ఫ్యాషనా? అంటూ నెటిజన్లు వరుస పోస్టులు పెడుతున్నారు.

### రిటైర్‌మెంట్ ప్రకటించిన సునీతా విలియమ్స్




**న్యూయార్కు,జనవరి 21:** భారత సంతతికి చెందిన ప్రముఖ నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్(60) 27 ఏళ్ల సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణానికి వీడ్కోలు పలికారు. నాసా నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు. గత ఏడాది డిసెంబర్ 25వ తేదీ నుంచే ఇది అమలులోకి వచ్చిందని నాసా పేర్కొంది. మానవ అంతరిక్ష ప్రయాణంలో సునీతా విలియమ్స్ మార్గదర్శకురాలు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఆమె చూపిన నాయకత్వం, టెక్నాలజీ అభివృద్ధికి చేసిన సేవలు చంద్రుడు, మార్స్‌పై భవిష్యత్తులో చేయబోయే మిషన్లకు బలమైన పునాది వేశాయని నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ప్రశంసించారు. 1998లో నాసాకు ఎంపికయ్యారు. 27 ఏళ్ల పాటు అమెరికా అంతరిక్ష కేంద్రంలో ఆమె పనిచేశారు.

### ప్రయాగ్‌రాజ్‌లో కుప్పకూలిన శిక్షణ విమానం

**ప్రయాగ్‌రాజ్, జనవరి 21:** భారతీయ వైమానిక దళానికి చెందిన టూ సీటర్ మైక్రోలైట్ విమానం కుప్పకూలింది. యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆ విమానంలో ఉన్న పైలెట్‌తో పాటు సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. మైక్రోలైట్ విమానాన్ని సాధారణంగా శిక్షణ, బర్డ్ రెక్కీ, సర్వే కోసం వినియోగిస్తుంటారు. రెగ్యులర్ సోర్టీలో భాగంగా ఆకాశంలో ఎగురుతున్న సమయంలో విమానం కూలినట్లు అధికారులు చెబుతున్నారు. ఓ చెరువులో అది కూలినట్లు గుర్తించారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. ఘటన పట్ల దర్యాప్తు మొదలుపెట్టారు. పప్పామావు, సంగం ప్రాంతాల్లో సోర్టీ నిర్వహిస్తున్నప్పుడు విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు ప్రయాగ్‌రాజ్ డీసీపీ తెలిపారు. పైలెట్లు సురక్షితంగా బయటకు వచ్చారని, జార్జ్‌టౌన్ పోలీసు ఏరియాలోని కేపీ కాలేజీ వద్ద చెరువులో ఆ విమానాన్ని దించినట్లు ఆయన చెప్పారు.

### మిస్టర్ ప్రెసిడెంట్! డెన్మార్క్ ఎంపి తీవ్ర విమర్శ



**కొపెన్‌హ్యాగన్, జనవరి 21:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు డెన్మార్క్ పార్లమెంట్‌లో ఊహించని పరాభవం ఎదురైంది. ఖనిజ నిక్షేపాలకు నిలయమైన గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని అమెరికాకు విక్రయించాలని ట్రంప్ చేసిన ప్రతిపాదనపై చర్చ జరుగుతుండగా ఎంపీ అత్యంత కటువైన పదజాలంతో విరుచుకుపడ్డారు. మిస్టర్ ప్రెసిడెంట్, ఫ ఆఫ్" అంటూ ఆగ్రహంతో సదరు ఎంపీ చేసిన అసభ్య పదజాలపు వ్యాఖ్యలు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతంలో మంచు కరుగుతున్న కొద్దీ అక్కడ కొత్త రవాణా మార్గాలు, అపారమైన ఖనిజ సంపద బయటపడుతున్నాయి. ఈ క్రమంలో రష్యా, చైనాల కంటే ముందే అక్కడ పట్టు సాధించాలని ట్రంప్ భావిస్తున్నారు. గ్రీన్‌లాండ్ తమ చేతిలో ఉంటే నాటో భద్రతకు, అమెరికా రక్షణకు తిరుగుండదు.



## అమరజీవి జలధారకు రూ.1400 కోట్లు

● జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

పాలకొల్లు, జనవరి 21 ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి సురక్షి త తాగునీరు అందించేందుకు అమరజీవి జలధార పథకం కింద రూ 1400 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో బుధవారం జిల్లాలో పథకం అమలుకు సంబంధించి ఆర్డబ్ల్యు ఎస్, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ప్రజల ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అమరజీవి జలధార పథకం పనులు వేగవంతం చేస్తున్నారు. గోదావరి నది ఉన్న డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పగా, నీరు కలుషితం అవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ సురక్షి త తాగునీరు అందించా లన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో తొలి దశలో ఐదు జిల్లాలు ఈ పథకాన్ని అమలు చేయనున్నారని అందులో పశ్చిమ గోదావరి జిల్లా ఒకటన్నారు. గోదావరి జలాలను పైపులైన్ ద్వారా నేరుగా ఇళ్లకు అందించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి విజ్జేశ్వరం దగ్గర 155 ఎంఎల్‌డి ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్, ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్స్, సంపులు, పైప్ లైన్ వంటి నిర్మాణాలు రూ.1000 కోట్లతో చేపడుతున్నామన్నారు. విజ్జేశ్వరం వద్ద గోదావరి నీరును తీసుకొని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతో నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం

విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి ప్రాంతం నీరుకొండలో బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రజా భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఎటువంటి నిధులూ మంజూరు చేయలేదని స్పష్టంచేశారు. జగన్ మాదిరిగా ప్రచార యావ కోసం వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదని, కులాల మధ్య చిచ్చుపెట్టేలా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ప్రకటిస్తే, జగన్ గాని, ఆయన పార్టీ నాయకులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 19 నెలల కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ అమలు చేశామని, సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఎన్నో అక్రమాలు చోటుసుకున్నాయని, అవన్నీ ఒక్కొక్కటికీ బయటపడుతున్నాయని, త్వరలో మరికొందరు గజదొంగల వివరాలు బయటకు రానున్నాయని, వారం దరిపైనా చట్టం తన పరిధిలో తాను పనిచేసుకుంటూ పోతుందని తెలిపారు.



## పలువురు సిఐడి అధికారులకు పతకాలు

విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి పోలీస్ సిఐడి విభాగంలో విశేష సేవలు అందించిన పలువురు వివిధ స్థాయి అధికారులకు పతకాలను అందజేసారు. ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ రామిశెట్టి మధు బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ సిఐడి హెడ్ క్వాటరు(మంగళగిరి) సిహెచ్ మణికంత, హెచ్‌సీ 525 సిఐడి కంట్రోల్ రూమ్ ఈ రామ్మోహన్ రెడ్డి, పిసి ఆర్వోయు, పెద్ద మాలకొండయ్య(నెల్లూరు) లకు డిజిపి కమాండేషన్ డిస్క్ బ్రాంజ్ మెడల్స్ ప్రకటించారు. డిజిపి కమాండేషన్ డిస్క్ మెడల్స్‌ను ప్రశంసా పత్రాన్ని డీజీపీ సిఐడి డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ చేతుల మీదుగా మెడల్ విన్నర్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజ్‌సింగ్ రానా, డాక్టర్ కేవీ శ్రీనివాసరావు, కె.చక్రవర్తి. ఎస్ శ్రీధర్, లీగల్ అడ్వైజర్ ఎం లక్ష్మణరావు, సైబర్ క్రైమ్ డీఎస్పి రవి కిరణ్, ఎస్ఈవో కేటీ టీవీ రమణరావు ఏఏఓ నందీశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్ కసిరెడ్డికి అస్వస్థత... ఆస్పత్రికి తరలింపు

విజయవాడ. జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: లిక్కర్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజ్ కసిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. జైల్లో ఉండగానే ఆయనకు స్వల్ప అనారోగ్యం తలెత్తడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆయన్ను విజయవాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)కు తరలించారు. ఆసుపత్రిలో రాజ్ కసిరెడ్డికి వైద్యులు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రాథమికంగా స్వల్ప అస్వస్థత కారణంగానే ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని సమాచారం. వైద్య పరీక్షలు పూర్తయ్యాక తిరిగి జైలుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు.



## మొగలిచెర్ల దత్తమందిరంలో 25న విశేష అభిషేకాలు

తిరుపతి, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: అవధూత మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో ఈనెల 25వతేదీ మాఘమాసం సప్తమితిధిన దత్తాత్రేయునికి విశేష అభిషేకాలు జరిపిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. మాఘమాసం విశిష్టతతో స్వామివారు కొలువైన బృందావనాన్ని భక్తులే స్వయంగా శుద్ధిచేసేందుకు అవకాశం కలుగుతుంది. 23వతేదీ శుక్రవారం ఉదయం బృందావర్చన సేవలో అభిషేకించే అవకాశం ఉంటుందన్నారు. 24న శనివారం సాయంత్రం విశేష పల్లకీసేవ, 26న ఉదయం ఐదుగంటలకు సుప్రభాతసేవ, అదేరోజు విశేష అభిషేకాలు జరుగుతాయన్నారు. ఈ సేవల్లో పాల్గొనడానికి భక్తులు ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలోని దత్తాత్రేయస్వామి మందిరంకు గానీ, 9908973699, 9652429852, 9440266380 నంబర్లకు సంప్రదించాలని కన్వీనర్ పవని విష్ణుకౌశిక్ కోరారు.

# మాతా, శిశు మరణాలు తగ్గించాలి

● ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి ● సేవల నాణ్యతపై జిల్లాల్లో అధ్యయనం కోసం చర్యలు ● ప్రత్యేకంగా ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాల ఏర్పాటు ● మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: మాతా, శిశు మరణాల్ని తగ్గించేందుకు ముందస్తుగా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మాతా, పుట్టిన ఏడాది లోపు శిశు మరణాలకు దారితీస్తున్న కారణాలు, వైద్యులు, సిబ్బంది అనుసరిస్తున్న విధానాల్లో ఉన్న చిన్న లోపాలు సైతం గుర్తించి వాటిని పునరావృతం కాకుండా చూసేలా తగిన సలహాలు, సూచనలతో కార్యాచరణ ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిశువుల్లో ప్రతి వెయ్యి మందిలో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జాతీయ స్థాయిలో ప్రతి వెయ్యి మందిలో 25 మంది ప్రాణాలు విడుస్తున్నారు. దీంతో పోల్చితే రాష్ట్రంలో శిశు మరణాలు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో ప్రాణాలు విడుస్తున్న 19 మందిలో 16 మంది పుట్టిన 28 రోజుల్లోపు కన్ను మూస్తున్నారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో పరిశీలించినట్లయితే ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

### యునిసెఫ్, డబ్ల్యూహెచ్ఓ సహకారం

నవజాత శిశు మరణాలను నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఆసుపత్రుల్లో గర్భిణిలు, మాతా, నవజాత శిశువులకు అందుతున్న వైద్యం, ప్రసవ సమయంలో అనుసరిస్తున్న విధానాల్లో లోపాలను (గ్యాప్ అసెస్మెంట్) గుర్తిస్తున్నారు. యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహకారంతో క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు, ఇతర అంశాలను ఎలా పరిశీలించాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం పంపించిన ఖిఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్ఖి ఫ్రేమ్ వర్క్‌ను అధికారులు అనుసరిస్తున్నారు.

### ప్రభుత్వాసుపత్రుల సందర్శన

ఈ క్రమంలో జిల్లాల వారీగా ముగ్గురు సీనియర్ వైద్యులతో ప్రత్యేక పరిశీలక బృందాలను వైద్య ఆరోగ్య శాఖ నియమించింది. ఈ బృందంలో చిన్న పిల్లల వైద్యులు, గైనకాలజిస్టు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు ఉన్నారు. ఈ బృందాలు సదరు జిల్లాల్లోని అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి. గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, ఐదేళ్లలోపు వయసు కలిగిన చిన్నారుల వరకు వివిధ దశల్లో అందుతున్న వైద్య సేవల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తాయి. నవజాత శిశు మరణాల వివరాలు కూడా సేకరిస్తారు. ఆదేవిధంగా గర్భిణులు, తల్లుల నుంచి కూడా వారికి అందుతున్న క్లినికల్ కేర్‌పు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటాయి. వీటి ఆధారంగా ప్రతి జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయానికి యథాస్థితి నివేదికలు అందుతాయన్నారు. వీటిని క్రోడీకరించి రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

### పరిశీలక బృందాలకు ప్రత్యేక కార్యశాల

రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా జిల్లాల్లో ఏ విధంగా సమాచారాన్ని సేకరించాలన్న దానిపై పరిశీలక బృందాల్లోని సభ్యులకు విజయవాడలో ప్రత్యేకంగా కార్యశాల (సదస్సు)ను బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ (మెటర్నల్ హెల్త్), సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎల్వీఎస్ హెచ్ దేవి మాట్లాడుతూ మాతా శిశు మరణాల తగ్గింపునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తూ ఇంకా దృష్టిపెట్టాల్సిన అంశాలపై పరిశీలక బృందాలకు అవగాహన కల్పించారు. అలాగే యునిసెఫ్ ముఖ్య ప్రతినిధులు, వైద్యులు శ్రీధర్, సలీమా (హెల్త్ స్పెషలిస్టులు), నాగేంద్ర (ఎంఏ కన్సల్టెంట్), డబ్ల్యూహెచ్ఓ ఢిల్లీ ప్రతినిధులు డాక్టర్ దీపాంకర్, వికాస్ మాట్లాడుతూ ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్ ఆధారంగా మాతా, నవజాత శిశు ఆరోగ్యంపై స్టడీ ఎలా జరగాలన్న దానిపై కూలంకషంగా వివరించారు. దీనికి అనుగుణంగా తయారయ్యే ప్రణాళిక భవిష్యత్తు తరాలకు ఓ దిక్సూచిగా ఉంటుందని అధికారులు వివరించారు.

## ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు రూ.53.05 కోట్లు

● ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రూ.7.16 కోట్ల ప్రోత్సాహకాలు ● మంత్రి కొండపల్లి శ్రీనివాస్



సచివాలయం, జనవరి 21 ప్రభాతవార్త: దళిత గిరిజన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 11451 మంది పారిశ్రామికవేత్తలకు రూ.269.9 కోట్లను పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించినట్లు రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దళిత గిరిజన పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో మరింతగా వృద్ధిలోకి తీసుకెళ్ళేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దళిత గిరిజన పారిశ్రామిక వేత్తలకు రెండు దశల్లో ప్రోత్సాహకాలు అందించామని మంత్రి తెలిపారు. మొదటి విడతగా 2025 అక్టోబర్‌లో 6675మంది ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు రూ.178.75 కోట్లు, 1159మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.30.94 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, ఆమోదం పొందిన యూనిట్లను కవర్ చేయడానికి బడ్జెట్ లభ్యత ఆధారంగా ప్రభుత్వం ఇప్పుడు రెండో విడతగా అదనంగా నిధులను విడుదల చేసిందని మంత్రి తెలియజేశారు. ఈ విడతలో 3122 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.53.05 కోట్లు, 495 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.7.16 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు, రెండు విడతల్లో కలిపి రూ.231.80 కోట్లు 9797 మంది ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు, అలాగే రూ.38.10 కోట్లు, 1654 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపిస్తున్న దృఢమైన నిబద్ధతకు ఈ నిధుల విడుదలే నిదర్శనమని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అరసవల్లి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

● భక్తుల భద్రతే ముఖ్యం ● అధికారులకు హోం మంత్రి అనిత దిశానిర్దేశం



శ్రీకాకుళం, జనవరి 21 ప్రభాతవార్త: అరసవల్లి క్షేత్రంలో జరిగే రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధి కారులు సమన్వయంతో పనిచేయాలని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా రానున్న ఉత్సవాల ఏర్పాట్లు, భద్రతా చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి ఆమె ప్రత్యేకంగా సమీక్షించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లను క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపు విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, పోలీసు, రెవెన్యూ విభాగాల మధ్య సమన్వయం ఉంటేనే ఉత్సవాలను దిగ్విజయం చేయగలమని ఆమె పేర్కొన్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరారు. అనంతరం జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితిపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అంతకుముందు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న హోం మంత్రికి జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కులరహిత సమాజమే ఎస్సీ కమీషన్ లక్ష్యం

● ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహార్

సచివాలయం, జనవరి 21 ప్రభాతవార్త: షెడ్యూల్డ్ కులాల హక్కుల కోసం పనిచేస్తూనే, వివక్ష లేని కులరహిత సమాజమే లక్ష్యంగా ఎస్సీ కమీషన్ పనిచేస్తుందని ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహార్ అన్నారు. జింఖానా గ్రౌండ్స్‌లోని కందుకూరి కళ్యాణ మండపంలో ఎస్సీ కమీషన్ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సభ్యులు మేకల బిక్షం (బాబు), ఎస్టీ రామాంజినమ్మ, రావాడ సీతారామ్, పి.గౌతంరాజ్, డాక్టర్ బాబుల చేత ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమీషన్ ఛైర్మన్ జవహార్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిని స్వీకరించిన సభ్యులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమీషన్ నిలవాలన్నారు. ఎస్సీల్లోని 59కులాలకు పక్షపాత దోరణి లేకుండా నిష్పక్షపాతంగా సేవలు అందించాలన్నారు. దళితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి ఉన్నతికి పాటు పడడమే ఎస్సీ కమీషన్ లక్ష్యంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనపై ఉంచిన నమ్మకాన్ని అంతే బాధ్యతగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా కమీషన్ పనిచేస్తుందని, బాధితులకు న్యాయం చేయడమే కమీషన్ లక్ష్యమన్నారు. వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎస్సీ కమీషన్ శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. దళితులు రాజకీయంగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, వినియోగదారుల రక్షణ మండలి ఛైర్ పర్సన్ పీతల సుజాత, మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తదితరులు ప్రత్యేక అతిథులు హాజరై ఎస్సీ కమీషన్ సభ్యులను అభినందించారు.



ఎస్సీ కమీషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు సన్మానం



## భక్తుల భద్రతే పరమావధి.. రథసప్తమి ఏర్పాట్లు పటిష్టం

● కోడి రామ్మూర్తి స్టేడియం, అరసవల్లి క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

శ్రీకాకుళం, జనవరి 21 ప్రభాతవార్త: అరసవల్లి రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలిసి కోడి రామ్మూర్తి స్టేడియం, అరసవల్లి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా మరో నాలుగు క్యూలైన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. స్టేడియం అంతటా వెలుతురు సరిగ్గా ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 24న జరగనున్న తమన్ సంగీత విభావరికి వేల సంఖ్యలో యువత, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున, గ్యాలరీల వద్ద బారికేడ్లను అత్యంత పటిష్టంగా నిర్మించాలని ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సూచించారు.

అక్కడి నుంచి అరసవల్లి వెళ్లిన అధికారులు, ఇప్పటికే రూపొందించిన రూట్ మ్యాప్ ఆధారంగా అన్ని సెక్టార్లను కలియ తిరిగారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల భక్తులను ఇతర మార్గాలకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. క్యూలైన్ల మధ్య బారికేడ్లు ఎక్కడా ఇబ్బంది లేకుండా, భక్తుల ఒత్తిడికి తట్టుకునేలా పటిష్టంగా ఉండాలని స్పష్టం చేశారు. సామాన్య భక్తుడికి పెద్దపీట వేస్తూ, అరగంటలోనే దర్శనం పూర్తయ్యేలా చేయడమే తమ లక్ష్యమని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్, ఆర్ అండ్ బి, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయండి




రాష్ట్ర శాసనసభ కమిటీ ఛైర్మన్ గౌరు చరితారెడ్డి

తిరుపతి కలెక్టరేట్, జనవరి 21 ప్రభాతవార్త: మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర శాసనసభ కమిటీ ఛైర్మన్ గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమంపై అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పురోగతిపై శాసన సభ డిప్యూటీ సెక్రటరీ ఆర్.వనితరాణి, జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్, కమిటీ సభ్యులతో కలసి ఛైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను కమిటీకి సమర్పించారు. సంక్షేమ పథకాలను పారదర్శకతతో సమర్థవంతంగా అమలు చేస్తూ లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత చురుకుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శాసనసభ కమిటీ సభ్యులు పల్లె సింధూర రెడ్డి, లోకం నాగమాధవి, వరపుల సత్యప్రభ, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ రెడ్డి, కల్పలత, మధుసూదన్, డిఆర్ఓ జి నర్సింహులు, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వినోద్ కుమార్, ఐసిడిఎస్ అధికారిని వసంతబాయి, సోషల్ వెల్ఫేర్ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజా సోము, బీసీ వెల్ఫేర్ డిడి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చెన్నారెడ్డి, డిఆర్డిఏ పిడి ప్రభావతి, మెప్మా పిడి ఇఫ్రామ్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్మన్ పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా కమిటీలో ఉన్న వారు కృషి చేస్తున్నామని తెలిపారు.

## ముగిసిన పోలవరం ప్రాజెక్టులో విదేశీ నిపుణుల బృందం పర్యటన

విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టులో విదేశీ నిపుణుల బృందం మూడు రోజుల పర్యటన బుధవారంతో ముగిసింది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్, డేవిడ్ బి పాల్, జియాన్ ఫ్రాంకో డి సీకో, కేంద్ర జలవనరుల శాఖ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, రవి అగర్వాల్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, చీఫ్ ఇంజనీర్ ఎం.రమేష్ కుమార్, ఎన్ఐ ఆర్ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతానిలతో కలిసి మూడు రోజుల్లో గ్యాప్ 1, డిహిల్, గ్యాప్ 2, జిహిల్, ప్రధాన డాం ఎగువ, దిగువ భాగాలు, డివాల్, డీవాటరింగ్ ఛానల్, రాక్ ఫిల్, క్లే స్టాక్, మెయిన్ డాం గ్యాప్-1లో మట్టి పటిష్టత ఎలా ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మూడో రోజు జరిగిన సమావేశానికి పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ ఎం.రమేష్ కుమార్ అధ్యక్షత వహించారు. మూడు రోజులపాటు జరిగిన క్షేత్రస్థాయి పరిశీలన, సమీక్ష సమావేశాల్లో ప్రభుత్వ సాగునీటి సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి కె.నరసింహమూర్తి, ఎస్ఈ ఆర్.రామచంద్ర రావు, పాల్గొని విదేశీ నిపుణులు, కేంద్ర ప్రభుత్వ అధికారుల సందేహాలు నివృత్తి చేశారు.

## అక్రమంగా తరలిపోతున్న గోవులు స్వాధీనం



పలమనేరు, జనవరి 21, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా పలమనేరు మీదుగా తమిళనాడుకు అక్రమంగా తరలిపోతున్న గోవులను తిరుపతి, పలమనేరు భజరంగబళి విశ్వహిందూ పరిషత్ నేతలు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణా నుండి వివిధ సంతల్లో కొనుగోలు చేసి 4 ట్రక్కుల్లో రహస్యంగా తరలిస్తుండగా బుధవారం తెల్లవారు జామున అందిన సమాచారం మేరకు దాడి చేసి అడ్డుకున్నారు. పలమనేరు సమీపంలోని హైవే వద్ద 1 ట్రక్కులో వెళుతున్న 32 గోవులు, మరో ట్రక్కులో వెళుతున్న 40 గోవులు మొత్తం 72 గోవులు పట్టుబడగా మిగిలిన రెండు ట్రక్కుల్లో గోవులు తీసుకొని దుండగులు పరారీ అయ్యారు. తమిళనాడు, కేరళలో పశుమాంసానికి విశేషమైన డిమాండ్ ఉంది. పలమనేరు చుట్టుపక్కల ప్రాంతాల్లోని సంతల్లో కొనుగోలు చేసిన లేగ దూడల నుండి వయసు మీరి పశువులను తక్కువ ధరలకు కొనుగోలు చేసి రాత్రికి రాత్రే తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసుల నుండి రవాణాశాఖ అధికారులకు, మార్కెట్ కమిటీ చెక్ పోస్టుల వరకు మామూ అందజేస్తూ గమ్య స్థానాలు చేరుస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణా నుండి వచ్చిన పశువులను భజరంగ భళి, విశ్వహిందూ పరిషత్ నేతలు స్వాధీనం చేసుకొని క్యాటిల్‌ఫామ్ వద్ద గో సంరక్షణ శాలకు అప్పగించడం విశేషం. తప్పించుకొని వెళ్ళిన మిగిలిన గోవులపై దర్యాప్తు చేయాలని నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోవులను సంరక్షించాలని, గోమాతలను పూజించాలని వాటిని మాంసం కోసం చంపడం మహాపాపమని వివరించారు. గోవులను తరలిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విన్నవించారు.

## రాముల గుడికి కోటిన్నర ఆస్తి విరాళం

దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు



ప్యాపిలి, జనవరి 21 ప్రభాతవార్త: ఆస్తుల కోసం హత్యలు చేస్తున్నారు. డబ్బుల కోసం అన్నదమ్ములు, బంధు వులు ఘర్షణలు పడుతున్న కాలమిది. మానవత్వం వంట కలిసి పోతున్న మంట కలిసి పోతున్న కాలంలో దాతత్వం కనుమరుగవుతున్న తరుణంలో కోటిన్నర రూపాయల ఆస్తిని శ్రీరా ముల వారి గుడికి విరాళంగా ఇచ్చి దాన గుణాన్ని దంపతులు నిరూపించిన ఉదంతం కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామంలో చోటుచేసుకుంది.

బొచ్చు పెద్ద వీరభద్రుడు, వెంకటేశ్వరమ్మ దంపతులు ఏకంగా కోటిన్నర రూపాయల విలువచేసే 8 ఎకరాల పొలాన్ని రాములోరి గుడికి విరాళంగా అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. మాధవరం గ్రామానికి చెందిన రాముల గుడికి ఎనిమిది ఎకరాలు పొలం రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా దాత బొచ్చు పెద్ద వీరభద్రుడు మాట్లాడుతూ తమకు పిల్లలు లేనందున శ్రీరాములు గుడికి విరాళం ఇచ్చామని తెలిపారు. తాము ముగ్గురు అన్నదమ్ములమని, తాను పెద్దవాడినని, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారన్నారు. తన భార్య మానసిక రోగిగా ఉండడంతో ఆస్తిని భగవంతుడు శ్రీరాముడికి విరాళంగా ఇచ్చామని వారు తెలిపారు. శ్రీరాముల ఆలయానికి ఆస్తిని ఇచ్చిన దంపతులను గ్రామస్తులు అభినందించారు.



# బృహత్తర ప్రణాళిక రహదారుల పనుల పురోగతి పరిశీలన

## త్వరితగతిన పనులు చేపట్టాలంటూ వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌పాల్

(ప్రభాతవార్త–విశాఖపట్నం)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే కాపులుప్పాడ–బోయపాలెం, తాళ్ళవలస–కొత్తవలస(భీమిలి)ల వద్ద వీఎంఆర్డీఏ చేపడుతున్న బృహత్తర ప్రణాళిక రహదారుల పనుల పురోగతిని మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్‌పాల్ బుధవారం పరిశీలించారు. అనంతరం తేజ్‌పాల్ 8వ పేజీలో

# విశాఖలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

## స్కేల్ ఏఐ గ్లోబల్ ఎండీ ట్రెవర్ థాంప్సన్‌తో మంత్రి నారా లోకేష్ చర్చ




విశాఖపట్నం – ప్రభాతవార్త


స్కేల్ ఏఐ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో బుధవారం భేటీ అయ్యారు. స్కేల్ ఏఐ భాగస్వామ్యంతో ఆర్ టీఐహెచ్‌లో ఏఐ భద్రత, ఎవాల్యుయేషన్ గవర్నెన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంలో చేయూత అందించండి. పబ్లిక్ డేటాసెట్‌లు, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్‌ల కోసం ఎల్ఎల్ఎం బెంచ్‌మార్కింగ్, రెడ్‌టీమింగ్, ఏఐ గవర్నెన్స్‌పై దృష్టి సారించడానికి స్కేల్ ఏఐ సీల్ ప్లాట్‌ఫామ్‌ను అందించండి. విశాఖపట్నంలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. అప్లైడ్ ఏఐ డెలివరీ, అడ్వాన్స్‌డ్ టాలెంట్ డెవలప్ మెంట్, విద్యా సహకారాన్ని సమగ్రపరచడంలో సహకారం అందించండి. రాష్ట్రంలో ఏఐ లిటరసీ, జియోస్పేషియల్ ఏఐ, కంప్యూటర్‌విజన్ టాలెంట్ పైప్‌లైన్‌లను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ట్రెవర్ థాంప్సన్ స్పందిస్తూ... ప్రపంచంలో అతి ముఖ్యమైన నిర్ణయాల కోసం నమ్మకమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. ఏఐ డేటా మౌలిక సదుపాయాలు, మోడల్ ఎవాల్యుయేషన్, అప్లైడ్ ఏఐ సాఫ్ట్‌వేర్‌పై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. స్కేల్ ఏఐ ప్రధానంగా అమెరికా నుంచి అంతర్జాతీయంగా ప్రభుత్వ సంస్థలు, వ్యాపార సంస్థల క్లయింట్లతో కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎంటర్ ప్రైజ్ గవర్నమెంట్ ఏఐ అడాప్షన్, పబ్లిక్ సెక్టార్ ఏఐ సేఫ్టీ, ఎకోసిస్టమ్ పార్టనర్ షిప్‌లపై తాము సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు. శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ) కేంద్రంగా పనిచేస్తున్న స్కేల్ ఏఐ సంస్థ 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగి ఉంది. యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ డిఫెన్స్, యూఎస్ ఆర్మీ, ఇతర 8వ పేజీలో

# ఐటీ అభివృద్ధికి... 2026 ఓ మైలురాయి



విశాఖలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఐటీ సంస్థలు సంసిద్ధత -త్వరలో కార్యకాపాలు సాగించనున్న పలు ఐటీ సంస్థలు -ఐటీ సంస్థల ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా పెరగనున్న ఉపాధి అవకాశాలు : రుషికొండ ఐటీ సెజ్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐటీ రంగ నిపుణులు ఓ.నరేష్‌కుమార్

8లో



ఒరిస్సాలో పూరి జగన్నాథం స్వామి వారి దర్శించుకున్న ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రత్యేక కుంకుమ పూజ, అభిషేకములతో అర్చనా చేశారు. (ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు విశాఖ వేదికగా..

# ఐఎఫ్ఆర్ -2026, మిలాన్ విలేజ్, రాష్ట్రపతి పర్యటన

## సమన్వయంతో విజయవంతం చేద్దాం.. ఏర్పాట్లపై సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. భాగస్వామ్యమైన నేవీ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు




విశాఖపట్నం – ప్రభాతవార్త

ఫిబ్రవరి 17 నుంచి 20వ తేదీ వరకు విశాఖపట్టణం వేదికగా జరగనున్న ఐఎఫ్ఆర్ 2026, మిలాన్ విలేజ్ కార్యక్రమాలను, రాష్ట్రపతి పర్యటనను సమన్వయంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగంలోని వివిధ విభాగాల అధికారులు, పోలీసు, రక్షణ శాఖ అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సమీక్షి ంచిన ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ఐఎఫ్ఆర్, మిలాన్ కార్యక్రమాలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు పని చేయాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటనను అత్యంత భద్రతతో, ప్రోటోకాల్‌కు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్ పవర్ బ్యాకప్, వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, పీఏ సిస్టమ్, బ్యారికేడింగ్, టెలిఫోన్, ఇంటర్నెట్ సదుపాయాలు, కాన్వాయ్ వాహనాల నిర్వహణ, ప్రజల రవాణా సౌకర్యాలు, తాగునీరు, క్యూలైన్, విశ్రాంతి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నిర్దేశించారు. సాంస్కృతిక, జానపద, సంప్రదాయ నృత్య బృందాల ప్రదర్శనలు, మార్చింగ్ కంటింజెంట్ నిర్వహణలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. మిలాన్ విలేజ్, క్రూయిజ్ టెర్మినల్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటు చేయాలన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ చెత్త సేకరణ, శుభ్రత 8వ పేజీలో

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే

# కూటమి సర్కార్ లక్ష్యం



ఐటీ శాఖ మంత్రి లోకేష్‌ను విమర్శించే స్థాయి కొడిగుడ్డు మంత్రి అమర్నాథ్‌కి లేదు - వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి -వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

8లో

# బల్లిగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

# భారత్ -న్యూజిలాండ్ టి20 మ్యాచ్ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

## ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి డిస్టిక్ జొమాటో యాప్‌లో టికెట్ల అమ్మకాల ప్రారంభం




విశాఖపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

భారత్ -న్యూజిలాండ్ 4వ టి20 మ్యాచ్‌ను విజయవంతం చేయడానికి చేపడుతున్న ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం విశాఖపట్నంలోని ఏసీఏ–వీడీసీఏ మైదానంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి 28వ తేదీన విశాఖ వేదికగా జరగనున్న మ్యాచ్ కోసం ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి డిస్టిక్ జొమాటో యాప్ ద్వారా ఆన్లైన్ లో టికెట్ల అమ్మకాలు ప్రారంభమవుతాయని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అధికారులు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మ్యాచ్?కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మైదానం నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టికెట్లకు నెంబరింగ్ సిస్టం ఏర్పాటు చేశామని, ఎవరికి కేటాయించిన సీట్లలో వారే కూర్చోవాలన్నారు. క్రికెట్ అభిమానులు ఆన్లైన్లో మాత్రమే టికెట్లు కొనుక్కోవాలని, టికెట్లు బయట ఎక్కడ అమ్మరని తెలిపారు. అలాగే పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ప్రవేశ ద్వారాల వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతను నిర్ధారించడానికి పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం అప్ గ్రేట్ చేయబడిన కేంద్రీకృత పబ్లిక్ అడ్రెస్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు క్రికెట్ జట్లు వారి బృందాల భద్రత కోసం ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం జివిఎంసీ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ ఈ మ్యాచ్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్‌తో మ్యాచ్‌ను నిర్వహించడానికి ఏసీఏతో కలిసి సన్నాహాలు చేస్తున్నామని పారిశుద్ధ సమస్యలు ఎక్కడ తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నామని స్టేడియంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో 8వ పేజీలో

# విఎంఆర్డీఏ కార్యాలయాన్ని సందర్శించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బృందం

విశాఖపట్నం – ప్రభాతవార్త

విఎంఆర్డీఏకార్యాలయాన్ని బుధవారం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి నేతృత్వంలోని 10 మంది ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భముగా వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ ఆ బృందంతో జరిగిన సమావేశంలో విశాఖ మెట్రోపాలిటిన్ రీజయన్ అథారిటీ మూడు జిల్లాల పరిధిలో చేపడుతున్న కార్యకలాపాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విఎంఆర్డీఎ బృహత్తర ప్రణాళిక రూపకల్పన, ప్రాజెక్టులు, పార్కుల అభివృద్ధి, నిర్మాణాలు తదితర అంశాల గురించి బృందానికి మెట్రోపాలిటన్ కమిషనర్ తెలియజేశారు. అంతేకాకుండా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ సన్నద్ధత, గుర్తించిన 15 ప్రధాన రహదారుల అభివృద్ధి గురించి వారికి తెలియపరిచారు. అదేవిధంగా సంస్థ చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనులను, పర్యాటక సంబంధిత ప్రాజెక్టుల పురోగతి గురించి జాయింట్ కమిషనర్ రమేష్ బృంద సభ్యులకు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి మాట్లాడుతూ... వైజాగ్ సిటీ ఆఫ్ డెస్టినీలో విఎంఆర్డీఏ భాగస్వామం, పరిధి ఎక్కువగా ఉందని.. మహానగరంలో వీఎంఆర్డీఏ పార్కులు, పర్యాటక ప్రాంతాలు సుందరీకరణ నగర అందాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం సంస్థ డైరెక్టర్‌ను విఎంఆర్డీఏ మెట్రోపాలిటిన్ కమిషనర్ టీ.తేజ్ భరత్, దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. తదుపరి బృందం విఎంఆర్డీఏ నిర్వహిస్తున్న పలు మ్యూజియంలు, పార్కులతో పాటు కైలాసగిరిని కూడా సందర్శించారు. ఈ సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన గణాంకాధికారి వై. హరిప్రసాద్, ప్లానింగ్ అధికారిణి రోహిణి తదితరులు పాల్గొన్నారు.



# వైన్ షాప్ వద్ద కలాసిపై రౌడీ మూకలు దాడి

## మద్యం మత్తులో రెచ్చిపోయిన ఆకతాయిలు



8లో

# రాజయ్యపేటలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు

## హోమ్ మంత్రి "అనిత"కు కృతజ్ఞతలు



8లో

## విశాఖలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

7వ పేజీ తరువాయి ..



ఫెడరల్ ఏజన్సీలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది. స్కేల్ ఏఐ కస్టమర్లలో అంతర్జాతీయంగా పేరొందిన మెటా, మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ, గూగుల్, ఎన్ విడియా వంటి టెక్ సంస్థలు, ఏఐ ల్యాబ్ లు ఉన్నాయి. ఆటోమోటివ్, టెక్, లాజిస్టిక్స్, ఆర్థిక సేవల రంగాల్లోని ఫార్చ్యూన్ 500 సంస్థలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది.

## బృహత్తర ప్రణాళిక రహదారుల పనుల పురోగతి పరిశీలన

7వ పేజీ తరువాయి ..



మాట్లాడుతూ, ప్రస్తుతం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో నాణ్యతా పరంగా శతశాతం రాజీ పడకుండా, సమయపాలన పాటిస్తూ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను, గుత్తేదారును ఆదేశించారు. వచ్చే నెల 10న టీడీఆర్‌లను పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా రహదారి రైట్ ఆఫ్ వే (ఆర్‌ఓడబ్ల్యూ)కు సంబంధించి ఇప్పటివరకు తమ సమ్మతిని తెలుపని భూ యాజమానుల ఉన్న చోట్ల, స్థానిక శాసనసభ్యులు సహకారం తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. వీఎంఆర్డీఏ పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు దుర్గా ప్రసాద్, రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్, సర్వేయర్ స్నేహ, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐఎఫ్ఆర్ -2026, మిలాన్ విలేజ్, రాష్ట్రపతి పర్యటన

7వ పేజీ తరువాయి ..

చర్యలు చేపట్టాలని సూచించారు. ఐఎఫ్ఆర్, మిలాన్ కార్యక్రమాలు జరిగే సమయంలో సముద్రంలో ప్రయివేటు బోట్ల రాకపోకలు, చేపల వేట వంటి కార్యక్రమాలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. అతిథుల రాకపోకలు, పర్యాటక ప్రాంతాల సందర్శన, దేవాలయ సందర్శన ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లను పక్కాగా చేయాలని సూచించారు.

### సుందరీకరణ, సివిల్ వర్కులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

ఐఎఫ్ఆర్, మిలాన్ 2026 కార్యక్రమాల నేపథ్యంలో నగర పరిధిలోని పార్కులు, ప్రధాన రహదారుల్లో సుందరీకరణ పనుల చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలను సుందరీకరించాలని, అభివృద్ధి పనులేమైనా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఐఎన్ఎస్ డేగా నుంచి మారుతీ జంక్షన్ వరకు రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సర్దార్ వల్లభ భాయ్ పటేల్ వంతెను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. సంకల్ప్ విలేజ్ సందర్శన ఉన్న నేపథ్యంలో పినగాడి వేపగుంట రోడ్డు పనులను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. పోర్టు, హెచ్పీసీఎల్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఎన్.హెచ్.ఏ.ఐ. పరిధిలో చేపట్టాల్సిన సివిల్ వర్కులు, సుందరీకరణ పనులను వాయువేగంతో పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

### ఫిబ్రవరి 18న ఫ్లీట్ రివ్యూ, 19న మిలాన్, సిటీ పరేడ్

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎన్నో విశిష్టతలు ఉన్నాయని, దీనికి దేశ, విదేశాల నుంచి 73 మంది అతిథులు విచ్చేస్తున్నారని నేవీ కమోడర్లు అమీ మాథ్యూ, రజనీష్ శర్మ తెలిపారు. 22 దేశాల నుంచి షిప్‌లు వస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో వారు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ వరకు మిలాన్ విలేజ్ కార్యక్రమం కొనసాగుతుందని, 18న రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్ తో పాటు, మిలాన్ ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. 19, 20వ తేదీల్లో మిలాన్ హార్బర్ ఫేజ్ ఉండగా, 21 నుంచి 25వ తేదీల వరకు సీ ఫేజ్ ఉంటుందని స్పష్టం చేశారు. ఫ్లీట్ రివ్యూకి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరకానుండగా, మిలాన్ విలేజ్ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా వ్యవహరించి ప్రారంభోత్సవం చేయనున్నారని వివరించారు. ఈ వేడుకల్లో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు భాగస్వామ్యం కానున్నారని తెలిపారు.సమావేశంలో నేవీ ఉన్నతాధికారులతో పాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, డీసీపీ మణికంఠ చందోలు, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భారత్ -న్యూజిలాండ్ టి20 మ్యాచ్ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

7వ పేజీ తరువాయి ..

త్రాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ టి20 మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆర్డీవో సంగీత్ మాథూర్ ఆదేశించారు. విశాఖ నగరం ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని జట్లు ప్రయాణించే మార్గాల్లోనూ ఇతర ముఖ్య ప్రాంతాల్లోనూ సుందరీ కారణంగా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కౌన్సిలర్ దంతు విష్ణు తేజ్, ఏసీఏ సి.వో.వో, డి.సి.పి -1 సి. హెచ్. మణికంఠలతో పాటు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్, ఎపిఈపిడిసిఎల్ విభాగం అధికారులతో పాటు ఎసిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## బల్లిగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న..

7వ పేజీ తరువాయి ..

అల్లిపురం వెంకటేశ్వర మెట్ట వద్ద శ్రీ బల్లిగిరి వెంకటేశ్వర స్వామిని దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజ అనంతరం తీర్థ ప్రసాదములను స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో స్థానిక మహోత్సవ పరస సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని కాసేపు స్వయంగా వడ్డించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి, సీనియర్ నాయకులు జీకే, వార్డు జనసేన అధ్యక్షులు ఆకుల రాజు, స్థానిక నాయకులు అప్పారావు, చంటి, నరసింగరావు, భాస్కర్, ఆలయ ఈవో సురేష్ బాబా, ప్రధాన అర్చకులు రఘు పాల్గొన్నారు.

## వైన్ షాప్ వద్ద కలాసిపై రౌడీ మూకలు దాడి

గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త

వైన్ షాప్ వద్ద మద్యం మత్తులో ఆకతాయిలు రెచ్చిపోయారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు ఓ కళాసిపై పిడిగుద్దులతో దాడికి దిగారు. గాజువాక పోలిస్టేషన్ పరిధి వంటిల్లు జంక్షన్ వద్ద నున్న ఓ మద్యం దుకాణం వద్ద బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో కళాసికి తీవ్ర గాయాలయ్యాయి. వైన్ షాప్ వద్ద ఉన్న కళాసిపై అకస్మాత్తుగా దాడి చేసిన యువకులు, తలపై ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో రక్తస్రావం జరిగింది. పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని, తీవ్ర గాయాలతో ఉన్న కళాసిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం, వంటిల్లు జంక్షన్ వైన్ షాప్ వద్ద ప్రతిరోజూ ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. మద్యం మత్తులో కొందరు ఆకతాయిలు హల్చల్ చేస్తూ, చిన్న విషయాలకే గొడవలకు దిగుతున్నారని వాపోతున్నారు.ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, తరచూ జరుగుతున్న ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వైన్ షాప్ వద్ద పోలీసు నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## పేదల గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:

పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, స్పెషల్ అధికారులు, జోనల్ కమిషనర్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధ దశలలో ఉన్న పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై దిశా నిర్దేశం చేశారు. ఉగాది నాటికి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయవలసి ఉన్నందున సంబంధిత అధికారులంరూ పేదల గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. రోజుకు 300 ఇళ్ల చొప్పున పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాల?ని సూచించారు. మార్చినాటికి పూర్తి చేసుకోకపోతే ఇంటితో పాటు స్థలం పట్టా కూడా రద్దు చేయడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియ జేయాలన్నారు. అదనపు ఆర్థిక సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. జోనల్ కమిషనర్లు పురోగతిపై దృష్టి పెట్టాలని, ప్రతి సచివాలయంలో జియో ట్యాగింగ్ పూర్తి చేయుటకు ప్రణాళిక రూపొందిం చాలని, లక్ష్యసాధనలో వెనుకబడిన వారిపై తగిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమా వేశంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఇంచార్జ్ డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ సుధా సాగర్, ఎస్ డి సి జ్ఞానవేణి, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జోనల్ కమిషనర్లు, హౌసింగ్ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఎస్‌పై ఆసక్తి లేని ఉద్యోగులౌ గడువు పెంచిన స్టీల్ ప్లాంట్ యాజమాన్యం




గాజువాక,జనవరి21,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అమలులో ఉన్న వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్‌కు సంబంధించి యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో వీఆర్ఎస్ దరఖాస్తుల గడువును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది డిసెంబర్ 24న విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించాల్సి ఉండగా, స్పందన తక్కువగా ఉండటంతో గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 500 మంది ఉద్యోగులు మాత్రమే వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసినట్లు సమాచారం. స్టీల్ ప్లాంట్ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఉద్యోగ భద్రతపై ఆందోళనలు, భవిష్యత్‌పై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు ముందుకు రావడం లేదని యూనియన్లు పేర్కొంటున్నాయి. గడువు పొడిగింపుతో మరింత మంది స్పందిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## ఐటీ అభివృద్ధికి... 2026 ఓ మైలురాయి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి... 2026 సంవత్సరం ఒక మైలురాయిగా నిలుస్తోందని రుషికొండ ఐటీ సెజ్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐటీ రంగ నిపుణులు ఓ.నరేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేస్తున్నది డేటా సెంటర్ కాదని, ఏఐ హబ్‌గా విశాఖ ఏదిగేందుకు.. ప్రపంచంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి, ఇది ఒక అడుగు అని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా వున్న ఐటీ రంగం సంస్థలు తమ క్యాంపస్‌లను విశాఖలో ఏర్పాటు చేస్తామని ముందుకు వస్తున్నాయని వివరించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ కృషితో పలు సంస్థలు విశాఖలో ఏర్పాటు చేసేందుకు తమ సంసిద్ధత తెలియజేయడమే కాదని.. ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు సిద్ధంగా వున్నాయన్నారు. ఏ ఐటీ సంస్థ విశాఖ వచ్చినా.. స్థలం, నీరు, విద్యుత్ రెడీ వున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలోనే టీసీఎస్‌కు 3 లక్షల అడుగుల విస్తీర్ణం కలిగిన ఒక భారీ భవనం(మిలీనియం టవర్) ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ కార్యకలాపాలను ఈ నెలాఖరు నుంచి కానీ వచ్చే నెల నుంచి ప్రారంభించబోతోందని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో టీసీఎస్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ పరిసర ప్రాంతంలో 22 ఎకరాలు భూమిని ప్రభుత్వం గుర్తించడం జరిగిందని, దాదాపు రూ.14 వందల కోట్ల పెట్టుబడులను పెట్టనుందని ఆయన వివరించారు. రుషికొండలో కాగ్నిజెంట్ సంస్థ వెయ్యి మంది ఉద్యోగులతో కార్యకలాపాలను కొనసాగించనుందన్నారు. మరో 4 వేల మంది ఉద్యోగులకు అవకాశం కానుందన్నారు. రానున్న రోజుల్లో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిం చనున్నాయన్నారు. ఇన్ఫోసిస్ కార్యకలాపాలను కొనసాగుతున్నాయని, త్వరలో మరింత విస్తరించకోనున్నదని పేర్కొన్నారు. అమెజాన్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా వుందన్నారు. గూగుల్ తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు సమాయత్తమైందని, ఒక డేటా సెంటరే కాదని, ఏఐ హబ్ అని వివరించారు. ఈ సంస్థకు తర్లువాడలో 400 ఎకరాలు స్థలాన్ని గుర్తించారన్నారు. మెటాతో పాటు పలు సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టనున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే విశాఖ రూపరేఖలు మారనున్నాయన్నారు. ఈ సంస్థలు ఏర్పాటుతో ప్రత్యక్షంగా.. పరోక్షంగా అన్ని రంగాలు వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఇక్కడున్న వారికి నైపుణ్యం పెంచేందుకు త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను విశాఖలో ఏర్పాటుకానున్నాయన్నారు. తద్వారా.. మరింత మెరుగైన అవకాశాలు లభించనున్నాయని ఆయన వివరించారు.

## కేంద్రకారాగారంలో జైల్ శాఖ అధికారులకు శిక్షణ తరగతులు

### పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా ప్రారంభం




ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త

బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో, "జైలు పరి పాలనలో సాంకేతి కత" అనే అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం కేంద్ర కారాగారం, విశాఖపట్నంలో బుధవారం ప్రారంభించారు. జైళ్ల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై జైలు అధికారులకు అవగాహన కల్పించడం, ఈ-ప్రిజన్స్, డిజిటల్ రికార్డు నిర్వహణ, వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థలు, భద్రతా పర్యవేక్షణ, ఖైదీ నిర్వహణ సాఫ్ట్వేర్ తదితర అంశాలపై శిక్షణ అందించబడుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జైళ్లతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు పాల్గొన్నారు. ప్రముఖ వనరుల వ్యక్తులు, అంశ నిపుణులచే ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడుతున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. జైళ్ల భద్రత, పరిపాలన, ఖైదీల పునరావాసంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఎం. మహేష్ బాబు, ఈ శిక్షణా కార్యక్రమ కోర్సు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు జైలు సిబ్బంది సామర్థ్యాభివృద్ధికి దోహదపడుతూ, జైలు పరిపాలనను జాతీయ స్థాయి ఉత్తమ ఆచరణలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే

7వ పేజీ తరువాయి ..

వైసీపీ హయాంలో పదేళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రానికి తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలిరావడం, పెద్ద ఎత్తున పెట్టుబడులు రావటంతో తట్టుకోలేక వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐటీ మంత్రిగా ఎన్ని ఐటీ సంస్థలు, ఎన్ని పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకువచ్చారు అనేది కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో దావోస్ వెళ్ళి ఎన్ని పరిశ్రమలు, ఎంత మొత్తంలో పెట్టుబడులు తీసుకువచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదని, అనేక ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టి, తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయంటే కేవలం అది విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకమే అని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పెట్టుబడులు సున్నా అని, పలు పరిశ్రమలను బయటకు పంపించిన ఘనత మీదే అని విమర్శించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్ళి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకువస్తున్నారని, 2029 నాటికి రూ.10 లక్షల కోట్లు మేర పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో దావోస్‌లో మైనస్ డిగ్రీల చలి ఉంటుందని కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పిన విషయాన్ని మరిచిపోయినట్లు ఉన్నారని, మాజీ మంత్రి అమర్నాథ్ మరిచిపోయినా, గూగుల్‌లో చూస్తే తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రాజకీయ విమర్శలు చేయకుండా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూడాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నారా లోకేష్‌పై సవాలు చేసే స్థాయి మీకు లేదని పేర్కొన్నారు.అభివృద్ధి పెట్టుబడులపై వైసీపీ నేతలు మాట్లాడడటం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు.

## రాజయ్యపేటలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామం శివారు లో యువకుల కోసం క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేశారు. ఏపీఐఐసి భూసేకరణలో భాగంగా పాత క్రికెట్ గ్రౌండ్ కోల్పోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఆర్డీవో వివి రమణ ముందుకొచ్చి ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ వివి వి రమేష్ తో మాట్లాడిన మేరకు ఎస?ర?ర్ సహకారంతో రాజయ్యపేట గ్రామానికి నూతన క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముందుకొచ్చిన ఎస?ర?ర్ కంపెనీ ఆధ్వర్యంలో రాజయ్యపేట గ్రామంలో ఏపీఐఐసీ లో క్రికెట్ గ్రౌండ్ ప్రత్యేక మిషనరీ (యంత్రాలు) సహకారంతో ఏర్పాటు చేశారు. నూతన క్రికెట్ గ్రౌండ్ రాజయ్యపేట గ్రామంలో ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కి గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెతో పాటు ఆర్డీవో వివి రమణ, ఎస?ర?ర్ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ లకు గ్రామ యువకులు, పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్కే బీచ్‌లో లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ఆర్కే బీచ్‌లో లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు నిర్వహించారు. వరుసగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో విశాఖ సిటీ లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ యం. దామోదర నాయుడు బుధవారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో ముద్రించిన ధరలు కంటే అధికంగా విక్రయించిన, ముద్రించిన ధరలను చెరిపి నచ్చిన ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై 6 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఇకపై ఇలాంటి నేరాలకు పాల్పడవద్దని వ్యాపారస్తులను హెచ్చరించారు. అక్కడున్న వినియోగదారులకు అవగాహన పరిచి ఎవరైనా తూనికలు, కొలతల్లో ఏవైనా మోసాలు గుర్తించినా లేదా ఏవైనా ప్యాకేజీలు ముద్రించిన ధరలు కంటే అధికంగా విక్రయించినా తమ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు.



## విదేశీ ఉద్యోగాల ముసుగులో సైబర్ నేరాలు

### - యువతను కంబోడియాకు తరలిస్తున్న ప్రధాన ఏజెంట్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తక్కువ చదువు సరిపోతుంది, విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ నిరు ద్యోగ యువతను నమ్మించి, సైబర్ నేరాలకు పాల్పడే చైనా కంపెనీలకు తరలిస్తున్న అంతర్జాతీయ ముఠాపై విశాఖ పట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు కీలక దెబ్బ కొట్టారు. నగరానికి చెందిన ప్రధాన ఏజెంట్ బొంగు మురళిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఐటౌన్ ప్రాంతానికి చెందిన మురళి, భావన ఫ్యాబ్రికేటర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్ అనే సంస్థను నడుపుతూ, కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాల్లోని ఏజెంట్లతో సంబంధాలు పెట్టుకొని యువతను సైబర్ స్కామ్ కంపెనీలకు పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ యువకుడిని కంప్యూటర్ డేటా ఎంట్రీ ఉద్యోగం పేరిట రూ.1.60 లక్షలు తీసుకొని కంబోడియాకు పంపగా, అక్కడ భారతదేశానికి వ్యతిరేకంగా సైబర్ స్కామ్?లు చేయమని బలవంతపెట్టారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో అరెస్ట్ అయిన మురళి బెయిల్?పై విడుదలైన తరువాత కూడా మరో ఇద్దరు యువకులను కంబోడియాకు పంపినట్లు తేలింది. దీంతో మరో రెండు కేసులు నమోదు చేసి తాజాగా మళ్లీ అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఇప్పటికే 9 కేసులు నమోదై ఉండగా, వాటిలో 4 చీటింగ్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అభ్యర్థుల నుంచి నగదు లేదా డిజిటల్ చెల్లింపుల రూపంలో డబ్బులు వసూలు చేసి, ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాల ఏర్పాట్లు చేసి, అక్కడి స్కామ్ కంపెనీలకు యువతను అమ్మేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో నిందితుడిపై లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్‌వోసి) జారీ చేయడంతో పాటు, పీడీ యాక్ట్ అమలుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విదేశాల్లో భారీ జీతంతో ఉద్యోగాలు అంటూ మభ్యపెడితే నమ్మవద్దని, మయన్మార్, కంబోడియా, వియత్నాం, లావోస్ వంటి దేశాలకు వెళ్లి స్కామ్ ఉద్యోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, TATA SHWETA W/O TATA VENKATA JAGANNATH previously called SHARMA SHWETA R/O 1-270/2, B-90, DAYAL NAGAR, VISALAKSHINAGAR, VIZAG now changed my name from SHARMA SHWETA to TATA SHWETA. Henceforth I will be called as TATA SHWETA for all purposes.
(Ro.No.39716)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కార్పొరేటర్ గులిగిందాల లావణ్య, వార్డు వైకాపా అధ్యక్షుడు గులిగిందాల కృష్ణలను కలిసిన వైకాపా నేతలు



గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త

58వ వార్డు కార్పొరేటర్ గులిగిందాల లావణ్య, వార్డు వైకాపా అధ్యక్షుడు గులిగిం దాల కృష్ణలను బుధవారం 62వ వార్డు వైకాపా అధ్యక్షుడు భీశెట్టి గణేష్, 63వ వార్డు వైకాపా అధ్యక్షుడు రాజు, వైఎస్ ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ నియోజకవర్గం అధ్యక్షుడు భూపతి తదితరులు మర్యాద పూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. వారు త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ మార్కండేయుని జయంతి వేడుకలు




గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త :

జీవీఎంసీ 69వ వార్డు తుంగలాంలో మార్కండేయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మార్కండేయుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం పెద్దలు నావన సింహాచలం, కొల్లి కుంచారావు, నావన వెంకట అప్పారావు, గిడితూరి అప్పారావులు శ్రీ మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ మార్కండేయుడు ధర్మం, సత్యం, నైతిక విలువలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఇలాంటి జయంతి వేడుకల ద్వారా సమాజంలో సాంస్కృతిక విలువలు మరింత బలోపేతమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో శీరం పైడిరాజు, దొడ్డి బంగార్రాజు, నీలి సంతోష్, కొల్లి అప్పారావు, మామిడి మోహనరావు, శీరం చిన్నారావు, శీరం అప్పారావు, నీలి సుశీల, మాడిమి రూపతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

### -హర్షం వ్యక్తం చేసిన కేఎనర్

గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త



బీజేపీ నూతన జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎనర్) హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన?ర్ మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రానికి చెందిన యువ నాయకుడు నితిన్ నబీన్ చిన్న వయసులోనే వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషమని పేర్కొన్నారు. కేవలం 45 ఏళ్ల వయస్సులోనే బీజేపీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నూతన జాతీయ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు.

## లేజర్ దృష్టి సవరించుటపై అవగాహన

ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త



ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాలలో లేజర్ దృష్టి సవరించుటపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులో నేత్రవైద్య నిపుణులు డాక్టర్ నికితా దాస్ మాట్లాడుతూ.. ఈ లేజర్ దృష్టి దిద్దుబాటు చేయుటకు కంటికి సమగ్రమైన మూల్యాంకన అతికీలకమని అప్పుడే సరియైన సురక్షితమైన, ఫలవంతమైన చికిత్స అవకాశం కలిగిస్తుందని, ఇది అందరికీ సరిపోయే చికిత్స కాదని, మంచి ఫలితాలను సాధించాలంటే రోగి ఎంపిక కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. లేజర్ సాంకేతిక ప్రక్రియను వినియోగించుట ద్వారా కంటిలోని కార్నియాను పునరుద్దరించి కంటి రెటీన పైన ప్రసరించి దృష్టిని సరిచేస్తుందన్నారు. మయోపియా, హైపర్?మెట్రోపియా, ఆస్టిగ్మాటిజం వంటి దృష్టి లోపాలున్న రోగులలో అద్దాలు/ కాంటాక్ట్ లెన్స్?ల అవసరాన్ని తగ్గించటానికి లేదా పూర్తిగా తొలగించిటకు ఈ ప్రక్రియ దోహదపడుతుందని తెలిపారు. ఈ శస్త్రచికిత్స ముందుగా కంటికి సమగ్ర పరీక్షలు అవసరమని, ఈ లేజర్ శస్త్రచికిత్స ఎలాంటి నొప్పి బాధను కలిగించదని, చాలామంది రోగులు ఈ చికిత్స సమయంలో నొప్పి కంటే ఒత్తిడికి ఎక్కువగా గురవుతారని తెలిపారు. అంతేకాక చికిత్స సమయంలో అధునాతన కంటి-ట్రాకింగ్ సాంకేతికత వలన ఖచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునన్నారు.

# నిరుపేదలకు చీరలు, పండ్లు పంపిణీ



ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ జన్మదిన వేడుకలు పెదగదిలి జంక్షన్ లో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వార్డులో ఉన్నటువంటి పేదలకు మహిళలకు చీరలు, పండ్లు, కూల్డ్రింక్స్ గోవింద్ చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బుడుమూరి గోవింద్ ఉద్దేశించి మాట్లాడుతూ... గోవింద్ నిస్వార్ధపారుడు, మృధుస్వభావి, ప్రజాసేవలో చిత్తశుద్ధి గలిగిన వ్యక్తి అని పార్టీ కి అంకితభావంతో పనిచేస్తాడని, పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యానివాహన కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, 9వ వార్డు అధ్యక్షులు వి. సుబ్బరాజు, 12వ వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, 13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, కాకి గంగరాజు, గాడి సత్యం, బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



విశాఖపట్నం జనవరి 21 ప్రభాతవార్త

బురుజుపేట శ్రీ భావన ఋషీశ్వర ఆలయంలో శ్రీ లలిత అమ్మవారి ఉపాసకులు బ్రహ్మశ్రీ అక్కాజోస్యుల రమేష్ శర్మ గారి దివ్య ఆశీస్సులతో పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం కమిటీ వారి ఆధ్వర్యంలో 13వ సారి ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించి, భావనా ఋషి బద్రావతి దేవిని శ్రీ భక్త మార్కండేయుని పూలమాలలతో అలంకరించి అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మృత్యుంజయ గాయత్రి హోమాన్ని వేదొక్తంగా సాంప్రదాయ రీతిలో జరిపించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్, స్థానిక శాసనసభ్యులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, సీతం రాజు సుధాకర్, పరశురామరాజు మరియు పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం ప్రతినిధి కొప్పల రామకుమార్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, పప్పు రాజారావు వివిధ ప్రాంతాలకు చెందిన పద్మశాలి కుల ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయాలి




పద్మనాభం, జనవరి 21, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలో ఈ నెల 22న జరగనున్న పద్మనాభం మండల వైసీపీ కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయ వంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, ఎంపీపీ కె.రాం బాబు కోరారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్న శ్రీను హాజరవుతారని అన్నారు. కార్యకర్తలకు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ఉదయం పదిగంటల నుండి జరగనున్న ఈ సమావేశానికి కార్యకర్తలు హాజరవ్వాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీ కైలాసనాధుని ఆలయ 75వ వార్షికోత్సవం










సీతమ్మధార, జనవరి 21 ప్రభాతవార్త

కైలాసగిరి కొండపై వేయించేసి ఉన్న శ్రీ కైలాసనాధుని ఆలయం 75వ వార్షికోత్సవంతో పాటు శ్రీ ఓంకార స్వామీజీ 132వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం కైలాస నాధునికి ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు నిర్వ హించారు. అనంతరం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు భజనలు, కీర్తనలు, కోలాటం చేపట్టారు. మధ్యాహ్నం నారాయణ సేవ (అన్నసంతర్పణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రెండు గంటలు ఉంటే సాయంత్రం ఐదు గంటల వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం (నర్సీపట్నం)చే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు కే.కాశీ స్వామి, అవినాష్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అఖిల ఆంధ్ర సాధు పరిషత్ షష్ట్యబ్ది మహాసభలను విజయవంతం చేయాలి

పద్మనాభం, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలో ఆధ్యాత్మిక, భక్తి బావాలను కలిగిన మద్దిగ్రామంలో ఉన్న ఎంవివి లే అవుట్ లో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న అఖిల ఆంధ్ర సాధు పరిషత్ షష్ట్యబ్ది మహాసభలను విజయవంతం చేయాలని గంగాపురం లక్ష్మీనారాయణ ఆశ్రమ పీఠాధిపతి, అఖిల ఆంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు పరమాత్మనం దగిరిస్వామి కోరారు. బుధవారం మహాసభల వేదిక వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయనతో ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణచరనానందభారతీ స్వాములవారు మాట్లాడుతూ 1965లో తెనాలిలో స్థాపించి నప్పటి నుండి దేశంలో 59 పరిషత్ మహాసభలను నిర్వహించినట్లు వారు అన్నారు. మద్దిగ్రామ ప్రజలు, నాయకులు కోరిన మేరకు 60వ మహాసభలను ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. ఈ సభలకు రెండు రాష్ట్రాల నుండి సుమారు 300 మంది పీఠాధిపతులు రానున్నారని వారు చెప్పారు. రోజుకి ఉదయం, సాయంత్రం రెండుసార్లు ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని అన్నారు. సభలకి వచ్చిన వారికి మూడురోజులు అన్నప్రసాదాలు ఉంటాయని, భక్తులు తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమం భక్తుల సహకారంతో జరుగుతుందని చెప్పారు. ఎంపీపీ రాంబాబు, నాయకులు కోటి, సత్యనారాయణ, సన్నిబాబు, పాల్గొన్నారు.



## జీవీఎంసీ సేవలకు నివాసిత సంక్షేమ సంఘాలు సహకరించాలి

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





విశాఖపట్నం,జనవరి 21 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రజలకు అందించే సేవలలో నివాసిత సంక్షేమ సంఘాలు పాత్ర కీలకమైనదని, జీవీఎంసీకి సహకరిస్తూ ప్రజలకు అందిస్తున్న సేవల్లో భాగస్వామ్యం కావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ఏపీ పేర్వాస్ ప్రెసిడెంట్ ఉదయ్ శిర్నామే, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కేఎసర్ మూర్తి, మధురవాడ, తూర్పు, దక్షిణ జోన్‌ల నివాసిత సంక్షేమ సంఘాలతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గల నివాసిత సంక్షేమ సంఘాలు విశాఖ నగర అభివృద్ధిలో భాగంగా విశాఖ నగర పరిశుభ్ర స్థాయి ర్యాంకు సాధనకు స్వచ్ఛ సర్వేక్షన్లో ప్రతి సంవత్సరం నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యమై సహకరించడం అభినందనీయమన్నారు. జీవీఎంసీ అందిస్తున్న సేవలలో భాగస్వామ్యమై సహాయ సహకారాలు అందించాలన్నారు. ఏపీ పెర్వాస్ సేవలు మరువలేనివన్నారు. నివాసిత సంక్షేమ సంఘాల సమస్యలను తెలియపరచాలని కమిషనర్ సంఘాలను కోరగా... ప్రెసిడెంట్ ఉదయ్ శిర్నామే మాట్లాడుతూ 2016లో ఏపీ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభమైందని, ఏపీ పెర్వాస్ ఆంధ్రప్రదేశ్లో నివాసిత సంక్షేమ సంఘాలను సంఘటితం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. విశాఖ నగరంలో నివాసిత సంక్షేమ సంఘాలు జోనులవారీగా జోనల్ కోఆర్డినేటర్‌లను ఏర్పాటుచేసి ప్రజల సమస్యల పరిష్కార దిశగా జీవీఎంసీ కి సహకరిస్తున్నామన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కేఎస?ర్ మూర్తి మాట్లాడుతూ విశాఖ నగరంలో నివాసిత సంక్షేమ సంఘాలు ఆరు జోన్లలో జోనర్ కోఆర్డినేటర్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. జీవీఎంసీ నివాసిత సంక్షేమ సంఘాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించినట్లయితే కాలనీలలో సమస్యలు పరిష్కారం, ప్రజలకు అందించే సేవలలో జీవీఎంసీ మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని సూచించారు. అనంతరం నగరంలో మధురవాడ, తూర్పు, దక్షిణ జోన్‌ల పలు నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఆయా కాలనీలలో రోడ్లు, కాలువలు మరమ్మతులు చేపట్టాలని, పార్కులు, స్మశాన వాటికలు అభివృద్ధి పరచాలని, వీధిలైట్లు, తాగునీరు సమస్యలు పరిష్కరించాలని, కొత్తగా రోడ్లు కాలువలు తాగునీటి పైప్లైన్లు కల్పించాలని, పశుసంచారాన్ని నియంత్రించాలని, పలుచోట్ల ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ గురికాకుండా కాపాడాలని, పార్కులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పలుచోట్ల కాల్వలలో తాగునీటి పైపులైన్లను కలుషితం కాకుండా సరిచేయాలని, పలు కాలనీలలో చెట్లను ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేయాలని, కాలనీలో అనధికార వాహనాలు నిలుపుతూ ట్రాఫిక్‌కు, వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నందున ఆ సమస్యను పరిష్కరించాలని, సగంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని తదితర మౌలిక వసతులను కల్పిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్ స్పందిస్తూ విశాఖ నగర అభివృద్ధి దిశగా ప్రజలకు సేవలు అందించే కార్యక్రమాల్లో భాగంగా జీవీఎంసీ ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాలను నిత్యం కల్పిస్తూ, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా కాలనీలలో పార్కులు అభివృద్ధి,మౌలిక వసతులు జీవీఎంసీ కల్పిస్తుందని నివాసిక సంక్షేమ సంఘాలు సంఘటితంగా జీవీఎంసీ ఒప్పందంతో వాటి నిర్వహణను, రక్షణ చర్యలను చేపట్టాలని అన్నారు. కాలనీలో వాహనాల పార్కింగ్, స్థలాల ఆక్రమణ తదితర సమస్యలు ట్రాఫిక్ పోలీసు విభాగానికి, వీఎం ఆర్‌డిఏకి చెందుతాయని, మిగిలిన మౌలిక సదుపాయాలు, సమస్యలను జీవీఎంసీ తప్పకుండా పరిష్కరిస్తుందని తెలిపారు. నివాసిత సంక్షేమ సంఘాలు కాలనీలలో ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్నట్లయితే స్థానిక ప్రతినిధి అయిన కార్పొరేటర్ ద్వారా తెలియపరచవచ్చని, పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకున్నట్టయితే వెంటనే సమస్యలను యాప్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని, జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 180042500009 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా వెంటనే సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నేను స్వయంగా వినతులను స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తానని ఆ సౌకర్యాన్ని కూడా ప్రజలు వినియోగించు కోవచ్చని కమిషనర్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షన్‌లో కూడా నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యమై జీవీఎంసీకి సహకరిస్తూ విశాఖ నగర పరిశుభ్ర స్థాయి సాధనకు సహకారం అందించాలన్నారు. అనంతరం అదనపు కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో గల నివాసిత సంక్షేమ సంఘాలకు ప్రజా సమస్యలపై జీవీఎంసీకి తెలియపరచినట్లయితే వెంటనే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని, అలాగే కాలనీలలో జీవీఎంసీ పార్కులను నివాసిత సంక్షేమ సంఘాలు నిర్వహించుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. ప్రధాన వైద్యాధికారి డా.ఈఎన్‌వి నరేష్ కుమార్, జోనర్ కమిషనర్లు శివప్రసాద్, మల్లయ్య నాయుడు, బి.రాము, పర్యవేక్షక ఇంజనీరు కే.శ్రీనివాసరావు డిడిహెచ్ ఇంచార్జ్ వాసుకి పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ పరిరక్షణకు కేంద్రం చొరవ చూపాలి

### -ఎంపీలకు ఉక్కు పోరాట కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి



గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ తదితరులు పార్లమెంట్ సభ్యుల బృందాన్ని కలిశారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని వివరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్లాంట్ నష్టాల బాట నుంచి బయటపడాలంటే సొంత గనుల కేటాయింపు గానీ లేదా సెయిల్ సంస్థలో విలీనం గానీ చేయాలని వారు కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి సహకారం ఉన్నప్పటికీ ఉత్పత్తి వ్యయం అధికంగా ఉండటంతో లాభాల స్థానంలో నష్టాలు ఎదురవుతున్నాయని ప్రతినిధులు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని, ఉద్యోగుల భవిష్యత్తును కాపాడాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రం అందజేసినట్లు పోరాట కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## మింది డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త



మింది శ్మశానవాటిక సమీపంలో, రైల్వే బ్రిడ్జి కింద డ్రైనేజ్ నీరు నిలిచిపోవడంపై బుధవారం సంబంధిత అధికారులు అక్కడికక్కడే లొకేషన్ ఇన్?స్పెక్షన్ నిర్వహించారు. ఈ పరిశీలనలో గెయిల్ అథారిటీ సభ్యులు రమేష్, నేషనల్ హైవే అథారిటీ సభ్యులు రిచర్డ్, జివిఎంసి ఏఎంహెచ్ఓ కిరణ్‌తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల అనంతరం మింది అవుట్ డ్రైన్ నుంచి పోర్ట్ డ్రైన్ వరకు కొత్త డ్రైనేజ్ నిర్మాణాన్ని నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. ఈ పనులతో ప్రాంతంలో కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. డ్రైన్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానుండగా, అప్పటివరకు జివిఎంసి శానిటేషన్ సిబ్బంది ద్వారా తాత్కాలికంగా డ్రైన్ల శుభ్రపరిచే పనులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన గెయిల్, నేషనల్ హైవే, జివిఎంసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలు చూపిన ఓర్పు, సహకారానికి రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ధన్యవాదాలు తెలిపారు.

vsp - 11_vsp - 11.qxd 1/22/2026 12:30 AM Page 1






## 5 కేజీల కనితి తొలగింపు



**అనకాపల్లి జనవరి 21:(ప్రభాతవార్త)**
చోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన దొడ్డి నూకరాజు భార్య దొడ్డి లక్ష్మి విపరీతమైన కడుపునొప్పితో ఐదు సంవత్సరముల నుండి బాధపడుతూ వచ్చిన సందర్భంగా శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ నరసింగరావుపేట, అనకాపల్లి డాక్టర్ డి డి నాయుడు, సర్జన్ డాక్టర్ సౌమ్య,మత్తువైద్యులు డాక్టర్ గౌతమ్ వీరి బృందం ఆపరేషన్ చేసి 5 కేజీల బరువు ఉన్న అండాశయ తిత్తిని మంగళవారం రాత్రి తొలగించారు.నొప్పి నుండి ఆమెకు ఉపశమనం కలిగినది.పేషెంట్ ఆరోగ్యంగా హాస్పిటల్లో ఉన్నట్లు డాక్టర్ డిడి నాయుడు తెలియజేశారు.

## అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లపై కొణతాల సమీక్ష



**అనకాపల్లి,జనవరి21:( ప్రభాతవార్త)**
ఈ నెలాఖరులోగా జరగబోవు అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బుధవారం సమీక్షించారు. విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లలో భాగంగా అనకాపల్లిలో ఈ అనకాపల్లి ఉత్సవ్ నిర్వహించాలని మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ సదుద్దేశంతో అనకాపల్లి విచ్చేసిన టూరిజం అధికారులతో , ఈవెంట్ ఆర్గనైజర్స్ తో కలిసి పరిసరాలను పరిశీలించి అనకాపల్లి ఉత్సవ్ వివరాలు తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ మనోరమ , శ్రేయస్ మీడియా సంస్థ, పోలీస్ శాఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎండిఓ



**చోడవరం, జనవరి 21, ప్రభాతవార్త**
ఎంపీడీవో ఎన్ వి హెచ్ సీతారామస్వామి, ఎంపీపీ గాడి కాసులమ్మ బుధవారం చోడవరం యం పి మెయిన్ స్కూల్ ,గర్ల్స్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ మధ్యాహ్న భోజనం పరిశీలించి రుచి చూశారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు స్కూల్లో విద్య బోధన ఎలా జరుగుతుందో అన్న విషయాన్ని పరిశీలించారు. వీరితో ఎంపీటీసీ శ్రీ.కొత్తపూరూపాదేవి అధికారులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి ఆత్మార్పణ దినోత్సవం



**చోడవరం, జనవరి 21, ప్రభాతవార్త:**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా చోడవరం వాసవి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి దేవాలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది దంపతులతో 102 కలశాలతో పాలాభిషేకం నిర్వహించారు. ఆలయంలో దేవతామూర్తులకు విశేష పూలంగి అలంకరణలు శ్రీ సూక్తం పూర్వక పంచామృత సహిత కుంకుమ అభిషేకములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్, పూసర్ల వెంకట రమణ మూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కలగళ్ల శేషగిరిరావు,క్యాబినెట్ సెక్రెటరీ పసుమర్తి మల్లికార్జున రావు, క్యాబినెట్ ట్రెజరర్ సత్యవరపు శ్రీనివాసరావు హాజరవుగా,పెన్నం రాజు, ఉప్పల చిన్న రాజలింగం గుప్తా, నాలం మూర్తి, పూసర్ల కిరణ్, డిస్టిక్ ఇంచార్జ్ కొల్లూరు మణికుమార్, విశాఖ ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కేతవరపు రామకృష్ణ, సెక్రటరీ పి.నాగేశ్వరరావు, ట్రెజరర్ ఎం. హరికుమార్,సంఘం పూర్వపు అధ్యక్ష కార్యదర్శులు పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సిమెంట్ పరిశ్రమలో రోడ్డు ప్రమాదాలు పై కార్మికులకు లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**కసింకోట, జనవరి 21, ప్రభాతవార్త;**
37వ జాతీయ రహదారి వారోత్సవాల సందర్భంగా సిమెంట్ పరిశ్రమలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కార్మికులకు, ఉద్యోగులకు, లారీ డ్రైవర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు, ఎస్సై కె .లక్ష్మణరావు పాల్గొని కార్మికులకు లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సాగర సిమెంట్ పరిశ్రమ జనరల్ మేనేజర్ ఎన్ వి ప్రసాద్, బ్యాటరీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. అప్పారావు, అసిస్టెంట్ మేనేజర్ మదిన వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాళ్లపాలెం తీర్థ మహోత్సవం



**కసింకోట, జనవరి 21, ప్రభాతవార్త;**
మండలం లో తాళ్లపాలెంలో బుధవారం శ్రీ రాములవారీ తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లపాలెంలో భారీ విద్యుత్తు కటౌట్లు, విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తాళ్లపాలెం పరిసర గ్రామాల ప్రజలు తీర్థంలో పాల్గొని విజయవంతం చేశారు. రాత్రికి గ్రామంలో ఫ్యాన్స్ బేబీ డ్యాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళి,అద్దంకి సతీష్, గల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ కే వెంకటలక్ష్మీ



**(ఎస్ రాయవరం జనవరి 21 ప్రభాతవార్త)**
బుధవారం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన ద్వారం నుండి హాస్పిటల్ వరకు మండల పరిషత్ నిధులతో 3 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ఎంపీపీ వెంకటలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి. డాక్టర్ వాసంతి. ఆయుర్వేదిక్ డాక్టర్ సుజాత. సర్పంచ్ కురుందాసు గణేష్. మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పడమట సతీసు. మూర్తి. రమణాజీ. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ బస్సు మోటార్ సైకిల్‌ను ఢీ కొని వ్యక్తి మృతి...

**ఎలమంచిలి, జనవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని పాత జాతీయ రహదారి సోమన్నపాలెం గ్రామం వద్ద బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్తున్న బైకును పులపర్తి నుండి అచ్యుతాపురం వెళ్తున్న బ్రాండిక్స్ బస్సు వాటర్ సైకిల్ను ఢీకొనడంతో సంఘటన స్థలం వద్దే మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి యొకోహామా టైర్స్ కంపెనీలో పనిచేస్తున్న గింజల తాతఅబ్బాయి వ్యక్తిగానూ అతని జేబులో ఉన్న ధ్రువపత్రాల ద్వారా తెలిసిందని అతని స్వస్థలం ఎస్ రాయవరం

# మేలు జాతి ఆడపెయ్యి దూడలను ఎక్కువగా ఉత్పత్తి చేసి పాల ఉత్పత్తిపెంచండి

**- లింగ నిర్ధారిత వీర్యం ద్వార పుట్టిన మేలు జాతి లేగ దూడల ప్రదర్శన..ముఖ్య అతిథిగా... ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**



**కశింకోట, జనవరి 21, ప్రభాతవార్త**
మండలం లోని, జోగారావుపేట గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ , విశాఖ డైరీ వారి ఆర్థిక సహాయంతో ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పుట్టిన మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,ఎలమంచిలి నగరపాలక సంస్థ చైర్మన్ విశాఖ డైరీ బోర్డ్ డైరెక్టర్, పిల్లా రమా కుమారి ,ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్.ఎం.శ్రీనివాసరావు ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్.బి.రామ్మోహన్ రావు , విశాఖపట్నం ఉపసంచాలకులు డాక్టర్.ఎం.చంద్రశేఖర రావు ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, విశాఖ డైరీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కేవీ ప్రసాద్ , విశాఖ డైరీ సీనియర్ జనరల్ మేనేజర్ ఏ.ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గొంతిన.శ్రీనివాసరావు , సిదిరెడ్డి శ్రీను , కర్రి నారాయణరావు , గ్రామ పెద్దలు హాజరైనారు. అనకాపల్లి ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రామకృష్ణ కీర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా మేలు జాతి ఆడపెయ్యి దూడలను ఎక్కువగా ఉత్పత్తి చేసి తద్వారా అధిక పాల దిగుబడి పొందవచ్చునన్నారు. భూమిని నమ్ముకున్న వారు పాడిన నమ్ముకున్న వారు నష్టపోయినట్లుగా ఎక్కడా లేదని ప్రతి ఒక్క రైతు పాడిని పెంచుకోవాలని, గ్రామంలో ఉన్న పాడి రైతులందరూ వారి పశువుల పట్ల పశుపోషణ పై చూపిస్తున్న శ్రద్ధని చూసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేసారు.విశాఖ డైరీ బోర్డ్ డైరెక్టర్ పిల్ల.రమాకుమారి మాట్లాడుతూ ఈ లింగ నిర్ధారిత వీర్యం ను విశాఖ డైరీ పరిధిలో ఉన్న అందరు పాడి రైతుల పశువులకు అందించాలని కోరారు. పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక ప్రభుత్వ పథకాలు రాయితీలు సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. లేగ దూడల ప్రదర్శనలో 03 నెలల వయసు గల దూడలకు మూడు బహుమతులు,3 6 నెలల వయసు గల దూడలకు మూడు బహుమతులు 612 నెలల దూడలకు మూడు బహుమతులు , ప్రదర్శనకు తీసుకువచ్చిన ప్రతి ఒక్క రైతుకు ఖనిజ లవణ మిశ్రమ పొట్లాలు,నట్టల నివారణ మందులు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. డా. మాదిన ప్రసాద రావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.జోగారావుపేట గ్రామంలో డైరీ ఎక్స్టెన్షన్ వర్కర్ గా పనిచేస్తున్న సంతోష్ ను ఆయన కృషికి విశిష్ట సేవలకు గుర్తింపుగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి డి ఎల్ డి ఏ డాక్టర్ ఎస్ సౌజన్య, కసింకోట మండల పశువైద్యాధికారులు డా.సిహెచ్.చైతన్యమని, డా.ఆల్ఫొన్సా జార్జ్ ,డా.ఎం.దయానా, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, మండల పశు సంవర్ధక శాఖ సహాయకులు,1962 అంబులెన్స్ సిబ్బంది, గోపాలమిత్రులు ,విశాఖ డైరీ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాల వైసిపి నేతలు విడనాడాలి

**- గవరకార్పొరేషన్ చైర్మెన్ సురేంద్ర డిమాండ్**

**అనకాపల్లి,జనవరి21:(ప్రభాతవార్త)**



హత్యా రాజకీయాలను వైసిపి నేతలు విడనాడక పోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని ఏపి గవరకార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర హెచ్చరించారు. బుదవారం స్తానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ హత్యా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి నీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పినప్పటికీ వారి హత్యా రాజకీయాలు నుండి మార్పు రావడం లేదు , తుని నియోజకవర్గంలో కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామం లో బీసీ నేతైనటువంటి లాలం బంగారయ్యను అతి కిరాతకంగా వైసీపీ మూకలు హత్య చేయడం చాలా దురదృష్టకరం ,వైసిపి పాలనలో కూడా నందం సుబ్బయ్య అమర్నాథ్ గౌడ్ పలనాడులో జల్లయ్య యాదవ్ తోట చంద్రయ్య పుంగనూరులో రామచంద్ర యాదవ్ అదేవిధంగా మహిళలని కూడా చూడకుండా ప్రకాశం జిల్లాలో పద్మ అనే మహిళ వైసీపీలో చేరను అన్నందుకు అతినీచమగా కిరాతకంగా సభ్యసమాజం తలవంచుకునే విధంగా ఆమెను వివస్త్రను చేసి నడివీధిలో తిప్పడం జరిగిందనిలపేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం వారి పాలనలో లో బి సి మహిళలకు, నాయకులకు బలహీనవర్గాల టిడిపి సానుభూతిపరులను వారి ఐదేళ్ల పాలనలో సుమారు 188 మందిని పొట్టన పెట్టుకున్నారు, అదే కాకుండా బీసీలను అణగదొక్కేందుకు బీసీ సబ్ ప్లాన్ పక్కదోవ పట్టించి 75 వేల 760 కోట్ల రూపాయలు దారిమల్లించి వారి ప్రయోజనాలను దెబ్బతీశారు,అంతేకాకుండా ఎనిమిది వేల ఎకరాలు అసైన్డ్ భూములను బీసీలు వద్ద తీసుకొని వారి జీవితాల పైన దెబ్బ తీశారు పై విషయాలన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు పై విషయాలు గమనించిన వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల మనుగడకు ఏ విధంగా అనగదొక్కుటకు కుట్ర పన్నుచున్నది అన్న విషయాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి 82,83,టీడీపీ ఇంచార్జ్ లు పోలవరపు త్రినాథ్,బొడ్డాపు ప్రసాద్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శ్రీను, అనకాపల్లి జిల్లా బీసీ మహిళా నాయకురాలు బత్తుల లక్ష్మి, గౌరీ పి ఏ సి స్ డైరెక్టర్ కాండ్రేగుల చిన్న, టిడిపి మీడియా కోర్డినేటర్ భాను అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరానికి విశేష స్పందన




**మాకవరపాలెం**

**జనవరి 21 ప్రభాతవార్త :**
పశుఆరోగ్య శిబిరానికి రైతుల నుంచి విశేషమైన స్పందన వచ్చింది. ఈ మేరకు బుధవారం మండలంలోని జి.కోడూరు పాలసొసైటీ కేంద్ర ఆవరణలో జరిగిన పశుఆరోగ్య శిబిరంలో రైతులు తన పశువులకు వైద్య పరీక్షలు చేయించారు.పశువైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన పాడి పశువులకు,గొర్రెలకు,మేకలకు, కుక్కలకు, ఆరోగ్య శిబిరంలో చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మళ్ల జగన్నాధరావు(జైబాబు) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశుఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అన్ని రకాల పశువులకు మూగజీవులకు ఉచితంగా పశు వైద్యులు శిక్షణ నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. మరిముఖ్యంగా ప్రభుత్వ ఆదేశాలతో శిబిరంలోనే పశువులకు భీమా(ఇన్సూరెన్స్) సౌకర్యం కల్పించడం జరుగు తుందన్నారు.పశువుల బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని జైబాబు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జి.కోడూరు పాలసొసైటీ అధ్యక్షులు బొడ్డేటి పరదేశి నాయుడు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా అందరూ పని చేయాలి

**(ఎస్ రాయవరం జనవరి 21 ప్రభాతవార్త)**



బుధవారం ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం గ్రామం పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ కోసం 1.60 లక్షలతో నాలుగు రిక్షాలను కొనుగోలు చేసి ప్రారంభించామని సర్పంచ్ సత్యనారాయణ తెలియజేశారు. ఈ రిక్షాలు పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.ప్రతిరోజు వీధిలలో తిరిగి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలని. ఎప్పటికప్పుడు రోడ్లపై చెత్తను సేకరించి రోడ్లను శుభ్రంగా ఉంచాలని. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని. గ్రామంలో అందరూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా అందరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ గోపి. పంచాయతీ సిబ్బంది. పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

### చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన

## మద్యం సీసాల స్వాధీనం - ఒకరి అరెస్ట్

**నక్కపల్లి, రూరల్ ,ప్రభాతవార్త**



మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి పర్యవేక్షణలో బుధవారం ఉదయం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నక్కపల్లి ఎస్సై మల్లేశ్వరరావు, సిబ్బంది చినదొడ్డిగల్లు గ్రామంలోని ఒక పాన్ షాపుపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయానికి సిద్ధంగా ఉంచిన 161 మద్యం , బీరు సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ మద్యం నిల్వలకు సంబంధించి గ్రామానికి చెందిన కె.రామకృష్ణ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు రిమాండ్ కు తరలించినట్లు సీఐ మురళి తెలిపారు. మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా మద్యం విక్రయించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.హెచ్.ఓ మురళి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వారితోపాటు కిషోర్ ఉన్నారు.

## జనవాని కార్యక్రమానికి 40 అర్జీలు...




**ఎలమంచిలి జనవరి 21 ప్రభాతవార్త:**
పట్టణంలో జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాలకు చెందిన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఎంపీడీవో కొండలరావు ప్రజలను వద్దనుండి అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్యల పరిష్కారం కోసమే ఈ జనవాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రాస్ కంట్రీ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక..



**ఎలమంచిలి, జనవరి 21, ప్రభాతవార్త:**
పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి యం టి నారాయణ నాయక్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పది కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పోటీలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించి నేషనల్ క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయక్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్ చార్జి చిరంజీవి, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఇతర అధ్యాపకులు అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక కావడం పట్ల కళాశాల కి మంచి పేరు తెచ్చినందుకు తమ హర్షాన్ని తెలియజేశారు.జాతీయ స్థాయిలో కూడా తమ విద్యార్థి చక్కని ప్రతిభను ప్రదర్శించి కళాశాల కు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి...

**- ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి ..మోహన్ రావు..**



**ఎలమంచిలి , జనవరి 21, ప్రభాతవార్త**
మండలం ఏటికొప్పాక , బయ్యవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సోదరులు వరి పంట పండించిన రైతులు త్వరగా కుప్పలు నూర్చుకోవాలని తద్వారా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు ఒక క్వింటా 2,369 రూపాయలు గా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి అమ్మకాలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మోహనరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణరావు వ్యవసాయ సహాయకులు కుమార్. మధు , రైతులు పాల్గొన్నారు

## వీధి కుక్కల బెడద నుండి అనకాపల్లి వాసులకు రక్షణ కల్పించాలి

**- విఎంసి కమీషనర్‌కు దాడి రత్నాకర్ లేఖ**



**అనకాపల్లి,జనవరి21:( ప్రభాత వార్త)**
ప్రజలకు ప్రాణాంతకంగా మారిన వీదికుక్కల బెడదనుండి అనకాపల్లి వాసులను కాపాడాలని జివిఎంసి అనకాపల్లి జోనల్ కమీషనర్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గట ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలను జనావాస ప్రాంతాలకు దూరంగా తరలించవలసిందిగా కోరారు. దాడి రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ ప్రాంతంలో వీధి కుక్కల స్వైర విహారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. మిగతా ప్రదేశాలలో పట్టుకున్న వీధి కుక్కలను మిగతా మండలాల నుండి తీసుకువచ్చిన వీధి కుక్కలను అనకాపల్లి పట్టణంలో వదిలివేయడం వలన ఈ కుక్కలు గత ఆరు నెలల్లో విపరీతమైన సంఖ్యలో పెరిగిపోయి వీధుల్లో స్వైర విహారం చేయడమే కాకుండా చిన్న పిల్లల, వృద్ధుల మీద దాడులు చేసి అనేకచోట్ల బీభత్సం సృష్టిస్తున్నాయన్నారు. ఇప్పటికే రెండు, మూడు సంవత్సరాల పిల్లలు కుక్కల బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాఖలాలు అనేకం ఉన్నాయని, ఇది అనకాపల్లి పట్టణానికే చెడ్డ పేరు వచ్చే విధంగా ఇక్కడ వృద్ధులకు కూడా ప్రజలు భయపడేపరిస్థితితీసుకువచ్చారన్నారు. కావున తక్షణమే విశాఖపట్నం , గాజువాక జోన్ల నుండి డాగ్స్ స్క్వాడ్స్ ని ఇక్కడ స్వైర విహారం చేస్తున్నటువంటి వీధి కుక్కలను పట్టుకొని జనసంచారం లేనటువంటి ప్రాంతాల్లో వదిలి వేసేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఈ వారం రోజుల్లోనే చర్యలు తీసుకొని కుక్కల దాడుల నుండి అనకాపల్లి పట్టణ ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.జీవీఎంసీ ప్రధాన కమిషనర్, జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ రలకు వినతి పత్రాలు అందజేశారు. . ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కుక్కలను జనావాస ప్రాంతాల నుండి తరలించాలనే తీర్పును ఇచ్చినటువంటి విషయాన్ని జీవీఎంసీ అధికారులకు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కొణతల భాస్కర్, బోటపాటి చిన్న రాజారావు, యాల్లపు శ్రీనివాస్, కోటిపల్లి శ్రీను, కాంద్రేగుల రవికుమార్,

## రథసప్తమి ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి జనవరి 21:( ప్రభాత వార్త)**
అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సూర్యనారాయణమూర్తి దేవస్థానం లో ఈనెల 25న ఆదివారం జగనన్న శ్రీ సూర్యనారాయణమూర్తి రథసప్తమి మహోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రభుత్వ అధికారులతో కలిసి బుధవారం దేవస్థాన పరిసరాలను సందర్శించి ఏర్పాట్లపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, రోడ్లు, పార్కింగ్, దర్శనార్థమై విచ్చేసే భక్తులకు వసతులు, పర్యవేక్షణ చేసి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు, లైటింగ్, మంచినీరు, ఆరోగ్యం, రక్షణ, ట్రాఫిక్ సమస్యలు గురించి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాన్ని వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు, దేవస్థానం కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు రామకృష్ణ ని స్వామివారిని దర్శింప చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, సీఐ అశోక్ కుమార్, అధికారులు, దేవస్థానం కమిటీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 1/22/2026 12:30 AM Page 1






## షార్ట్ సర్క్యూట్ తో లారీ దగ్ధం...

**ఏటిపాక: జనవరి 21( ప్రభాతవార్త):**



మండల పరిధిలోని బండి రేవు గ్రామ శివారు ప్రాంతం లో ఒరిస్సా రాష్ట్రం లోని నవరంగాపూర్ నుంచి జామాయి కర్రలతో తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఐటీసీ పేపర్ మిల్లుకు వస్తున్న వీడి 24 డి 6679 నెంబర్ గల లారీ అగ్ని ప్రమాదానికి గురైంది.పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా డ్రైవర్ క్యాబిన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి అని వెంటనే డ్రైవర్, హెల్పర్ సురక్షితంగా వాహనం నుంచి కిందకు దిగారు అని తెలిపారు.సమాచారం అందుకున్న ఎస్ ఆర్. సి కంపెనీ కాంట్రాక్టర్ వారి వాటర్ ట్యాంకర్ సహాయంతో పోలీసులు సకాలం లో స్పందించి మంటలను అదుపు చేయగలిగారు. అనంతరం కూనవరం నుండి అగ్నిమాపక యంత్రం కూడా సంఘటనా స్థలానికి చేరుకునిపరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అని ఎస్సై అప్పలరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అడ్డతీగలలో ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత సదస్సు

**అడ్డతీగల జనవరి 21 ప్రభాతవార్త**



అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్‌బీఐ–ఎస్‌ఎస్‌బీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పీఎం జేజేబీవై, పీఎం ఎస్‌బీవై, పీఎం జేడీవై వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు. అనంతరం ఏపీజీ ఎ. నానిబాబు ఆధ్వర్యంలో సుమారు 60 మంది చిన్న వ్యాపారస్తులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం అప్పారావు, కౌన్సిలర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## అడ్డతీగల ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం

**అడ్డతీగల జనవరి 21 ప్రభాతవార్త**



ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శిశు సంక్షేమ శాఖ ద్వారా సరఫరా చేసిన సామగ్రిని స్థానిక కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ పరిధిలోని 132 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీ స్కూల్ కిట్లు, 11 పోషణ్ వాటిక సెంటర్లకు వంట, నిల్వ సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ పి. క్రాంతి కుమారి మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనతో పిల్లలు, గర్భిణీలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, బీటీసీ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారాలకు 28 మంది అర్జీలు

**రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఉద్యమ కార్యక్రమంలో 16 గ్రామాల నుండి వచ్చిన 35 మంది నిరుద్యోగులు చిరు వ్యాపార రుణాలకు అర్జీలను ఇవ్వారని ఎపిఎం.డి. లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ వివరాలన్ని ఆన్ లైన్ చేసి ఉన్నత స్థాయి అధికారులకు పంపుతామని అన్నారు. వ్యాపారం చేసే ఆర్థిక ప్రగతిపై అర్జీదారులకు ఏ. పి. ఓ రామాంజనేయులు అవగాహన ను కల్పించారు.ఈకార్యక్రమంలో ఎపిఎం.డి. లోకుల యాదగిరీశ్వరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, ఏ. పి. యం రామాంజనేయులు, తం టికోండ ఎంపిటిసి నిర్మలాదేవి, ఏ. ఐ. పి. ఓ ఇంద్రా అప్పారావు, సీసీ లు రామకృష్ణ, లింగమ్మ, దిలకమ్మ, సింహాచలం, సూర్యనారాయణ, సిబ్బంది రాజకుమార్, విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## చీడిపాలెంలో పశు వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాత వార్త**



బుధవారం గడుఒకుర్తి పంచాయితీ చీడిపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రభుత్వ పశు వైద్య శిభిరానికి అనూహ్య స్పందన వచ్చింది. పశువై ద్య లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు పర్యవేక్షణలో సచివాలయాల పశు వైద్య సహాయకులు సంయుక్తంగా పశువులు.. 40, మేకలు 100, గొర్రెలు.30, కోళ్లు 500, గేదెలు 08 కు వైద్య పరీక్షలను వ్యాదులు బారినపడకుండా మందులను ఇవ్వడం జరిగింది. పశువులు, మేకలు, గొర్రెలకు భీమా సౌకర్యాన్ని లక్ష్మణరావు అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో నల్లజాతి పశువులకు ఈ సీజన్ లో వచ్చే గొంతువాపు వ్యాధికి గురికాకుండా ముందస్తుగా హెచ్ ఎస్ వ్యాక్సిన్ ను వేయించాలని రైతులకు లక్ష్మణరావు సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయాల పశు వైద్య సహాయకులు రమణమ్మ, అమ్మిరాజు, కృష్ణ, చిన్నబాబు, రవి, 100 మంది రైతులు పాల్గొన్నారు.

## జిల్లాపారిశ్రామిక,వ్యవసాయ,పర్యాటక అభివృద్ధికి శాఖల వారీగా డిపిఆర్ లు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్:

**పాడేరు, జనవరి 21, ప్రభాతవార్త:**

జిల్లా సమగ్ర అభివృద్ధికి శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన పరిశ్రమలకు అనుమతులు జారీ చేయాలని, వివిధ శాఖల సమన్వయంతో పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన అనుబంధ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీలను కల్పించి ప్రోత్సహించాలన్నారు . పాడేరు, అరకు, చింతపల్లి, రంపచోడవరం, చింతూరు ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటకాభివృద్ధికి అవసరమైన పర్యాటక ప్రాజెక్ట్ లకు కమ్యూనిటీ సంబంధ అభివృద్ధిలో భూ సేకరణలు చేపట్టి ముందుకు తీసుకు వెళ్ళుటకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ఇంచార్జ జాయింట్ కలెక్టర్ వారిని ఆదేశించారు. పర్యటకంగా ఎక్కువగా సందర్శకులు వచ్చే ప్రాంతం కాబట్టి వారికి అసౌకర్యం కలగకుండా రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను అరకు నుండి చింతపల్లి లో కలిసే ఎన్ హెచ్516 ఈ రోడ్లతో కనెక్టివిటీ చేసి అనుసందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా పర్యటక శాఖ అధికారి , వివిధ మండలాలనుంచి వచ్చిన జీసీసీ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులకు అలసత్వం వద్దు

### - అరకు పార్లమెంట్ సభ్యులు డా. గుమ్మ తనూజరాణి: జిల్లా కలెక్టర్ ఏ. ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:**

గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులలో అలసత్వం వద్దు గిరిజన ప్రాంతాలలో పనిచేసే అవకాశం రావడం ఒక గొప్ప వరంగా భావించి , దీనిని అధికారులు, సిబ్బంది ఒక సేవగా భావించి పనిచేయాలని అరకు పార్లమెంట్ సభ్యులు మరియు దిశ కమిటీ చైర్ పర్సన్ డా. గుమ్మ తనూజరాణి పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ ( దిశ ) సమావేశం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్,అరకు ఎంపీ దిశ కమిటీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీ తనూజ రాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అధికారులు భారంగా కాకుండా, బాధ్యతగా భావించి పనిచేయాలని ఈమె కోరారు. మండల ప్రజా పరిషత్ సభ్యులు గ్రామ సచివాలయంలో సిబ్బంది కొరత ఉందని అందుకు ప్రజలు అడిగిన సమాచారం అందించలేకపోతున్నారని, అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు పంపనున్నట్టు ఎంపీ తనుజరాణి స్పష్టం చేసారు. చింతపల్లి, జీకే వీధి, పెదబయలు, ముంచంగి పుట్టు, రంపచోడవరం, అనంతగిరి మండలాల ప్రాంతంలోని రోడ్లు సరిగా లేవని వాటిని మరమ్మతులు చేయాలని సభ్యులు కలెక్టర్‌ను కోరగా అందుకు సంబంధించిన పనులపై ఇప్పటికే జరుగుతున్నట్లయితే త్వరగా పూర్తి చేయాలని కొత్త పనులకు ప్రతిపాదనల వేదిక రూపొందించాలని ఈఈ పిఆర్, ఆర్ అండ్ బి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ,మండల పరిషత్ స్కూళ్లలో, ఆశ్రమ పాఠశాలలో, డైనింగ్ సెట్స్, మరుగుదొడ్ల వసతులు సరిగా లేవని సభ్యులు తెలపగా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబల్ వెల్ఫేర్, సమగ్ర శిక్షణ అధికారులకు సూచించారు.ఎన్ హెచ్ 516 ఈ రోడ్డు విస్తరణ పనుల్లో వేగవంతం చేయాలని అరకు చింతపల్లి పాడేరు మీదుగా నిర్మితమవుతున్న పనులకు గ్రామాలలో అవసరం ఉన్న దగ్గర క్రాస్ రోడ్డు జంక్షన్ ల వద్ద డైవర్షన్ ఉండే విధంగా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ హైవేస్, ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు. జిల్లాలో ఉన్న అంబులెన్సులు పూర్తిస్థాయిలో వినియోగించాలని రోగులకు









ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లాలో అందుకు తగినన్ని అంబులెన్స్‌లో ఉన్నాయని, వీటిలో ఏమైనా రిపేర్లు ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేయాలని, అందులో పాడై పనికిరాని అంబులెన్సులు ఉంటే ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారి ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. అంబులెన్స్ల కొరతపై ప్రజల నుండి ప్రజా ప్రతినిధుల నుండి అంబులెన్సులపై ఎటువంటి కంప్లైంట్ రాకూడదని జిల్లా వైద్య శాఖ అధికారి వారిని ఆదేశించారు. ప్రజలు అంబులెన్స్ వినియోగం కొరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 6303921274 కు ఫోన్ చేయాలని తెలిపారు. గిరిజన పాఠశాలలను తప్పనిసరిగా ఏఎన్ఎం హాజరుకావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ శాఖను సమీక్షిస్తూ జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టబోయే పథకాల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపే ముందు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. తద్వారా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు త్వరగా మంజ మంజుల ఏవిధంగా చూస్తారని తెలిపారు పి ఎం జె ఎస్ వై, పి ఎం ఎస్ జె వై పథకం ద్వారా జరిగే పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఇంకను బీమా పథకం కింద చేర్పించే విధంగా వారిని గుర్తించి బీమా చేయాలని తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకం కింద స్కిల్ డెవలప్మెంట్ ప్రోత్సహించాలన్నారు. ఉగాది నాటికి పీఎం ఏవైజీ, పీఎం ఏవై గృహాలు పూర్తిచేసుకుని వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. జిల్లాలో సెల్ టవర్లు 542 సాంక్షన్ కాగా అందులో 472 పనిచేస్తున్నావని, మిగతా 70 వివిధ దశల్లో ఉన్నవని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ జరుగుతున్న రోడ్ల పనులపై దృష్టి సాధించాలని, పనులు నాణ్యతగా ఉండే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల వైద్య ఆరోగ్యం, విద్య తదితర శాఖలు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై సంబంధిత అధికారులుఎంపీకి వివరించారు. అలాగే పాఠశాలల్లో అమలవుతున్న ముస్తాబు కార్యక్రమం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమనణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, మండల ప్రజా పరిషత్, కమిటీ సభ్యులు గంగవరం రాజోమంగి రంపచోడవరం అనంతగిరి అరకువేలి చింతపల్లి జీకే వీధి, హుక్కుం పేట, ముంచంగిపుట్, పాడారు పెదబయలు, విశాఖపట్నం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి నారాయణ మూర్తి, వివిధ శాఖలజిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - సెంట్రల్ నోడల్ ఆఫీసర్ అమిత్ సింగ్లా

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:**





ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలని సెంట్రల్ నోడల్ ఆఫీసర్ అమిత్ సింగ్లా ఆకాంక్షించారు. బుధవారం ఆయన లంబసింగి, తాజంగి, రాజుపాకల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను, సాగు క్షేత్రాలను పరిశీలించారు.

ముందుగా లంబసింగిలో పర్యటించిన ఆయన, అక్కడ సాగవుతున్న స్ట్రాబెర్రీ తోటలను సందర్శించారు. వీటితో పాటు ఆధునిక పద్ధతుల్లో పండిస్తున్న జుకినీ , బ్రోకోలి మరియు ఫ్లోరికల్చర్ (పూల తోటలను) పరిశీలించారు. పంట పెట్టుబడి, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు వస్తున్న దిగుబడి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాజంగి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్‌లో నూతనంగా 700 ఎకరాల్లో సాగు చేపట్టిన వేరుశనగ ప్లాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రైతులకు మినుము మరియు వేరుశనగ విత్తనాలు, సైకిల్ వీడర్స్, వేప నూనెను పంపిణీ చేశారు.



రాజుపాకలలోని "లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్" ను సందర్శించిన అమిత్ సింగ్లా, అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ డ్రైయర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లను పరిశీలించారు. ఐటీడీఏ , హార్టికల్చర్ శాఖల సబ్సిడీతో నడుస్తున్న చెక్కీలు, పచ్చళ్లు, చిప్స్ తయారీ కేంద్రాలను ఆయన అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు సరైన వేదిక కల్పించడం ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

రైతుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం రైతులకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన విశాఖపట్నంకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు వర్ధక శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లాకు సంబంధించిన వ్యవసాయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 31 కల్లా గ్రామ కమిటీల నియమ ప్రక్రియ పూర్తి చేయాలి: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం


**డుంబ్రిగూడ: జనవరి 21:( ప్రభాతవార్త):**



ఈనెల 31 కల్లా గ్రామ కమిటీల నియమ ప్రక్రియ పూర్తి చేయాలని అరకు ఎమ్మెల్యే రేగం.మథ్యలింగం మండల వైసీపీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల కమ్యూనిటీ భవనంలో వైఎస్ఆర్సిపి మండల అత్యవసర సమావేశాన్ని స్థానిక వైసిపి మండల అధ్యక్షులు పరశురాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కొరకు శ్రమించి పనిచేస్తే అది ఎప్పటికైనా పార్టీ గుర్తించి మంచి భవిష్యత్తును ఇస్తుందని ఆయన తెలిపారు. వ్యక్తుల కొరకు కాకుండా పార్టీకి కట్టుబడి పనిచేసే విధంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ సంబంధించి విభాగాలు కొన్ని పదవులు ప్రక్రియపై నియమ ప్రక్రియ పూర్తి చేయాలని వైసిపి నేతలకు ఆయన సూచించారు. తద్వారా వైసిపి పార్టీ మరింత క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని ఆయన చెప్పారు. వైసిపి పార్టీ స్థాపించి మూడు దపాలుగా ప్రజల్లో వెళ్లినప్పటికీ మూడుసార్లు వైసిపి అభ్యర్థులే మన్య ప్రాంతంలో గెలుపొందిన సందర్భం ఉందని, ఈ తరుణంలో వైసిపిని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఓటర్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత వైసిపి నాయకులపై ఉందని ఆయన చెప్పారు. అనంతరం అరకు నియోజకవర్గం పాడేరు నియోజకవర్గ వైసిపి పార్టీ అబ్జర్వర్ సత్య రావు మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి శ్రమించినప్పుడే ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు. అలాగే నియోజకవర్గం ఎమ్మెల్యే సూచన మేరకు కార్యకర్తలు మండల నాయకులు నియమా నిబంధనలతో నడిచినప్పుడు అధిష్టానంలో ప్రజల్లోని నాయకత్వ లక్షణాలు తో ముందుకు సాగగలమని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి వారి స్థానిక జడ్పిటిసి జానకమ్మ ఎంపీపీ ఈశ్వరి పోతంగి సర్పంచ్ వెంకట్రావు, వైస్ ఎంపీపీలు ఆనందరావు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు హరి 18 పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు

## నేడు బస్సు సర్వీసులు పూర్తిగా నిలుపుదల.. డి.యం. సత్యనారాయణ

**రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాత వార్త**



కాకినాడ జిల్లా జె. అన్నవరం.. రమణయ్యపేట మధ్య ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా ఉన్న నేపథ్యంలో గురువారం భారీ స్థాయిలో నిరవధిక నిరసనకు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపు నిచ్చారు. ఈ పరిస్థితులు లో ఏలేశ్వరం డిపో బస్సు సర్వీసులను రోజంతా నిలుపుదల చేస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ప్రయాణికులు గమనించాలని అయన తెలియజేస్తున్నారు. కాకినాడ, అల్లూరి, పోలవరం, అనకాపల్లి జిల్లాలకు ఏలేశ్వరం డిపో సర్వీసులు పూర్తిగా నిలిచిపోనున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన అల్లూరి జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

### - జిల్లా అధ్యక్షులుగా రావుల. జగన్ మోహన రావుఎన్నిక:

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం పాడేరు జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు రావుల. జగన్ మోహన రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి మరియు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి డి.సరస్వతి, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి కోటాన శ్రీనివాస్ వ్యవహరించారు. కౌన్సిల్ సమావేశం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభం అయ్యి రాత్రి 7:30 గంటలకు ముగిసింది.54 మంది కౌన్సిలర్ లకు గాను 48 మంది హాజరయ్యారు. అలాగే 9 మంది సబ్ కమిటీ సభ్యులకు గాను 8 మంది హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు అంబిడి.శ్యాంసుందరం సంతాప తీర్మానాలు ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ రెండు నిమిషాలు సంతాపం ప్రకటించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.సరస్వతి మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని లేనిచో డిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఎన్నికలు పరిశీలకులుగా విచ్చేసిన కోటాన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనకు మాత్రమే ఉపయోగించాలని త్వరలో ఎపిటిఎఫ్ కు జాయింట్ స్టాఫ్ కౌన్సెల్ లో మెంబర్షిప్ వస్తుందని సరస్వతి తెలిపారు.అనంతరం జిల్లా ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఎన్నికల అధికారి వారికి జి. మాడుగుల మండలం నుండి రావుల జగన్ మోహన రావు ఒక ప్యానెల్ ను అందించగా ఎన్నికల అధికారి ప్యానెల్ మొత్తం చదవకుండా కేవలం అధ్యక్షుని పేరు మాత్రమే చెప్పి అభ్యంతరాలు ఉంటే తెలుపమని అడుగగా హుకుంపేట మండలం నుండి మోస్య సత్యారావు అభ్యంతరం తెలుపటం తో అధ్యక్షులు రావుల జగన మోహన రావు మరియు బట్టి .చిన్నారావు పోటీపడగా రావుల జగన్ మోహన రావు కు 31 ఓట్లు, బట్టి. చిన్నారావుకు 25 ఓట్లు రాగా రావుల.జగన్ మోహన రావు గెలుపొంది నట్లు ఎన్నికల అధికారి డి.సరస్వతి ప్రకటించారు. అనంతరం మిగిలిన పోస్టు లు అన్నింటినీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ డి.బాబూరావు ని జిల్లా ప్రధాన కార్యదర్శి గా బౌడు.గంగరాజు, ఉపాధ్యక్షులు గా అంబిడి. శ్యాం సుందరం,పసుపులేటి. కొండమ్మ, దుంబెరి.సన్యాసిరావు, కిల్లో. పోతురాజు, కార్యదర్శులు గా రెమల.నాగేశ్వరావు, దేపూరు. శశికుమార్, శెట్టి. శాంతకుమారి, కె. మోద కొండ,డి. ప్రసాద్ దొర ను రాష్ట్ర కౌన్సిలర్ గా కొర్ర.ధనుర్జాయ్ ను ఆడిట్ కమిటీ కన్వీనర్ గా రెడ్డి.వెంకటేశ్వర్లు ను సభ్యులుగా కోరాబు.రంజన్ కుమార్,బి. రత్నకుమారి లను అకాడమిక్ సెల్ కన్వీనర్ గా ఏం.. కైలాసం ను సభ్యులుగా బి. సొంబాబు ,జే. గోపాలరావు లను మరియు జి ఒ ల కమిటీ కన్వీనర్ గా జి. సత్యనారాయణ, సభ్యులుగా వి. రామారావు ,టి మత్యరాజు లను ఎన్నుకన్నారు.

## విద్యార్థులకు ఆత్మ నియంత్రణ ఎంతో అవసరం

### - గురుకుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తో పోలీసుల అవగాహ

**కొయ్యూరు జనవరి 21 ప్రభాతవార్త**



ప్రస్తుతం ఉన్న సమాజ పరిస్థితులలో సమాజంలో కీలకమైన విద్యార్థులకు ఆత్మ నియంత్రణ ఎంతో ప్రాముఖ్యమని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ అభిప్రాయపడ్డారు. బుధవారం సీఐ, ఎస్సై కలిసి కొయ్యూరు గురుకుల పాఠశాలను ను సందర్శించి విద్యార్థులు మరియు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆత్మ నియంత్రణ, మొబైల్ ఫోన్లను అధికంగా మరియు అనవసరంగా వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలు, వృత్తి మార్గదర్శకత్వం, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన, అలాగే పాఠశాల స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదనంగా, పాఠశాల సిబ్బందికి రోడ్డు భద్రతా నియమాలు మరియు మహిళలపై జరిగే నేరాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు మరియు సిబ్బంది సానుకూలంగా స్వీకరించారని, సురక్షితమైన మరియు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు.

## ఉద్యోగుల మరణాలకు చంద్రబాబు సర్కారుదే బాధ్యత

### : భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు మొట్టడం రాజబాబు

**కొయ్యూరు జనవరి 21 ప్రభాతవార్త**



ఉద్యోగుల మరణాలకు చంద్రబాబు సర్కారుదే బాధ్యతని, కొయ్యూరు తహసీల్దార్ ఎస్ఎల్ వి ప్రసాద్ హఠన్మరణాన్ని ఉద్దేశించి భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. .కొయ్యూరు మండల తహసీల్దార్ ఎస్ఎల్ వి ప్రసాద్ ఏజెన్సీకి సుపరిచితుడని, చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండల తహసీల్దార్ గా పనిచేసారని, వ్యక్తిగతంగా సౌమ్యుడు, విధి నిర్వహణలో భాగంగా కలెక్టర్ విసికి హాజరైన తహసీల్దార్ కు గుండె పోటు రావడం, వెంటనే హస్పటల్ కు తీసికెళ్ళినప్పటికి హటన్మరణం పొందడం బాధకరమని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం బాగా పనిచేస్తుందని గొప్పలు చెప్పుకోవ డానికి ఉద్యోగుల మీద ఒత్తిడి పెంచడం జరుగుతుందని, ఉద్యోగులను కనీస గౌరవం ఇవ్వడంలేదని, కలెక్టర్స్ కాన్ఫిరెన్స్ లో చూస్తున్నామని,కలెక్టర్ లకే సరైనా గౌరవం లేదని, చంద్ర బాబు పని రాక్షసే కావొచ్చు కానీ ఉద్యోగులను తన రాక్షసత్వంతో హించించకూడదని, ఉద్యోగ సంఘాలు కూడా చెప్పా లని,ఒత్తిడి కారణంగా ఉద్యోగులు ఎప్పుడు ఉద్యోగం నుండి శేషజీవితంలోకి వెళ్దామా? అని ఆలోచి స్తున్నారని, శేష జీవితం(రిటైర్మెంట్ )లోకి వెళ్లిన వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని, అదో రకమైన ఒత్తిడని, చివరకు ఉద్యోగులకు ఇచ్చే బహుమానం బిపి, సుగర్ లని, సూచించారు.

## సీఆర్పీలు శిక్షణ.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండల మహిళా సమాఖ్య(వెలుగు) కార్యాలయం లో సి ఆర్ పిలకి నాలుగు రోజులు పాటు నాలుగు బ్యాచ్ గా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఏపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ పాల్గొని పలు విషయాలు తెలియజేశారు. మండలంలో ఉన్న 2214 స్వయం సహాయక సంఘాల కు పుస్తక నిర్వహణ మెరుగైన స్థాయిలో జీవనోపాధి లు అందించే సేవలు విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశం లో ఐబీపీఎం కళ్యాణి ,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కొల్నాటి అనంతలక్ష్మి, సీసీలు రాజు,కోటేశ్వర రావు,ప్రసాద్, సన్యాసిరావు, దీవెనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నరేగా (ఎంజిఎన్ఆర్ఈజిఏ) పాత చట్టాన్ని కొనసాగించాలి

(రాంబిల్లి జనవరి 21 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం జెడ్. చింతువా పంచాయతీలో గల వెంకయ్య పాలెం, లోవపాలెం, గజ రెడ్డిపాలెం గ్రామాలలో బుధవారం సిపిఎం నాయకులు పర్యటించి ఉపాధి శ్రామికులతో ఆందోళన చేశారు, నరేగా పాత చట్టాన్ని కొనసాగిస్తూ నూతన చట్టాన్ని నిలిపివేయాలని సిపిఎం నాయకులు జి. దేవుడు నాయుడు,వై రాము డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ చట్టం గా మార్చడంతో సిపిఎం నాయకులు ఆందోళన చేశారు, దేశంలో పేద ప్రజలకు ఎంతో మేలు జరిగే ఈ పథకాన్ని మార్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నారని మండిపడ్డారు, వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి శ్రామికులు వలస వెళ్లకుండా ఎటువంటి పనులు లేని సమయంలో ఈ ఉపాధి చట్టం ఎంతో ఉపయోగపడిందని అన్నారు, అటువంటి చట్టాన్ని నీరుగార్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రాష్ట్రాల వాటాగా 60 శాతం కేంద్రం వాటాగా మార్చి, పని భారం పెంచి శ్రామికులకు కూలి డబ్బులు సక్రమంగా ఇవ్వకుండా ఈ పథకం ఎత్తివేయడానికి పెద్ద కుట్ర జరుగుతుందని దేవుడు నాయుడు ఆరోపించారు, అంతిమంగా కార్పొరేట్ లాభాల కోసం భూస్వాములు ప్రయోజనం కోసం ఈ పథకాన్ని రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అత్యంత దుర్మార్గం అని అన్నారు, ఏడాదికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని రోజుకూలి రూ 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి ఉపాధి శ్రామికులు, పేద రైతులు, కూలీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఉపాధి శ్రామికులు, పేద రైతులు, పాల్గొన్నారు

## మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి

చోడవరం, జనవరి 21, ప్రభాతవార్త:

వచ్చే నెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను ప్రజలంతా జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి ఉత్సవ ముహూర్తపు రాటను వేసి శివరాత్రి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో 20 రోజులు ముందుగానే కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నారు ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు ఈ మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి తెలిపారు. ప్రతి ఏడది కూడా ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు దేవాదాయ శాఖ ఆలయం ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, బిజెపి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కందర్ప రమణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు మూలినాయుడు, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, యువనాయకులు సకురు కోటేశ్వరరావు, నౌడు సుధాకర్, గూనురు కనకమహాలక్ష్మి (బుజ్జి), ప్రధానార్చకులు చలపతి, కొడమంచిలి శ్రీనివాస్, కూటమి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## సూక్ష్మనీటి సాగు పథకం రైతులు అవగాహన.. విశేష స్పందన.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

సూక్ష్మ నీటి సాగు పథకం ఆధ్వర్యంలో సెల్ ఫోన్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పంటకు నీటి సరఫరా చేసే విషయంపై జిల్లా అధికారి జీవీ లక్ష్మి పర్యవేక్షణలో మండలంలోని చుక్కలవాని లక్ష్మీపురం గ్రామములో దాట్ల శ్రీనివాసరాజు ఉద్యాన క్షేత్రంలో రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సెల్ ఫోన్ తో డ్రిప్ ఇరిగేషన్ పంటకు నీటి సరఫరా చేయుట అనే అంశంపై రైతు లకు పలు మెలకువలను తెలియజేశారు. బిందు సేద్య నిర్వహణలో కూలీల ఖర్చు పూర్తిగా తగ్గించి సెల్ ఫోన్ ద్వారా సెన్సార్ల సహాయంతో నీటి సరఫరా చేయడం ద్వారా పంటకు ఎంత తేమ అవసరమో అంత మాత్రమే తీసుకునేటట్లు ఏ విధంగా వ్యవహరించాలని దానిపై రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు . ఇదే కాకుండా సహాయంతో ఎరువుల యాజమాన్యం కూడా భూమిలోని పోషకాల లభ్యతను బట్టి ఎంత అవసరమోతుందో అంతే ఎరువులు ఇచ్చుటకు సెన్సార్ల ద్వారా అమర్చుట వీలు కలిగి రైతులకు నీరు ఎరువుల వృధా లేకుండా పంట ఖర్చు తగ్గి అధిక దిగుబడి సాధించి ఆదాయము సంపాదించుటకు వీలు పడుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధానం ద్వారాబిందు సేద్యం నిర్వహణకు చిన్న, సన్నకారు రైతులకు 55 రాయితీ అనగా హెక్టార్ కు రూ.22,000/రాయితీ కల్పిస్తుంది అని చెప్పారు. మిగతా రైతులకు 45 రాయితీ అనగా హెక్టార్ కు రూ.18,000/ రాయితీ కల్పిస్తూ గరిష్టంగా ఒక రైతుకు 5.00 హెక్టార్ల వరకు ప్రభుత్వ రాయితీ ఇవ్వబడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమము నకు అనకాపల్లి జిల్లాలోని 24 మండలాల ఉద్యాన రైతులు పాల్గొనగా ఈ మేరకు జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారి జి.వి. లక్ష్మి సూక్ష్మ నీటి సాగు పథకం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కల్పిస్తున్న రాయితీలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ కంపెనీ రాష్ట్ర సమన్వయ అధికారి కుమార్, యం.ఐ ఇంజనీర్ అజీత్ పొవార్ లు సంయుక్తంగా రైతులకు పవర్ పాయింట్ తో ప్రదర్శన చేసి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మైకో ఇరిగేషన్ క్షేత్ర స్థాయి సిబ్బంది. మైక్రో ఇరిగేషన్ కంపెనీ జిల్లా సమన్వయ కర్తలు, చుక్కలవాని లక్ష్మీపురం గ్రామము యం.పి.టి.సి పి.సత్యనారాయణ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా. శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల రైతు పోరాటం : రిలే దీక్షలకు ఇంకా పరిష్కారం దొరకలేదు

(రాంబిల్లి జనవరి 21 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం పెద్దకలవలపల్లి గ్రామంలో వెయ్యి రోజులు దాటినా రిలే దీక్షలు ఇంకా పరిష్కారం దొరకలేదు అని రైతులు వాపోయారు, తమకు అప్పగించిన అటవీ భూములు చుట్టూ రక్షణ శాఖ నిర్మించే ప్రహరీతో తలెత్తిన ఇబ్బందులు పరిష్కరించాలంటూ రైతులు రిలే దీక్షలు చేపట్టారు, తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులను, అధికారులను కోరుతున్నామన్నారు, ఈ దీక్షలో పాల్గొన్న రావి లోవలక్ష్మి ,ఎలమంచిలి సన్యాసమ్మ, వై నాగరత్నం మొదలగు మహిళలు కోరారు.

## రాయపురాజుపేటలో పశు ఆరోగ్య శిబిరాలు

చోడవరం, జనవరి 21, ప్రభాతవార్త:

చోడవరం మండలం రాయపురాజుపేటలో బుధవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అడ్డూరి పశువైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బి రామనాయుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బి నాగ గంగాధర్ ప్రారంభించారు. పాడి పశువులకు, పెయ్యలకు స్వయంగా నట్టల నివారణ మందులు అందచేశారు. ఈ సందర్భంగా రైతులకు పశు వైద్యాధికారి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఎల్లి పి శ్రీదేవి, రాయపు రాజుపేట పశుసంవర్ధక శాఖ సహాయకుడు వై నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా లాలం ఎరికిరెడ్డి నాయుడు తీర్థ మహోత్సవం

(రాంబిల్లి జనవరి 21 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో గురువారం లాలం ఎరికినాయుడు, ఆదమ్మ దంపతుల తీర్థ ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు, స్వర్గీయ లాలం భాస్కరరావు కుటుంబ సభ్యులు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, ఈ వేడుకలో ఆటపాటలు మహిళ కబడ్డీ పోటీలు, అన్న సమారాధన, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని అన్నారు.

## భక్తుల సందడిలో కొత్తమ్మ తల్లి తీర్థం

(రాంబిల్లి జనవరి 21 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం పెద్ద కలవలపల్లి గ్రామంలో బుధవారం కొత్తమ్మ తల్లి తీర్థ మహోత్సవం వైభవంగా జరిగింది, ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద దీప అలంకరణలతో, కోలాటాల తో, భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు, గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల కు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు, సర్పంచ్ ఎలమంచిలి కనకారావు, మాజీ సర్పంచులు కర్రి సింహాగిరి ప్రసాద్, పుణ్యమంతుల తాతబాబు అమ్మవారిని దర్శించుకున్నారు, ఎటువంటి అసాంఘిక జరగకుండా సీఐ నరసింగరావు ఆదేశాలతో పోలీసులు పహారా కాసారు.

## బస్సు మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి..

ఎలమంచిలి, జనవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని పాత జాతీయ రహదారి సోమన్నపాలెం గ్రామం వద్ద బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్తున్న బైకును పులపర్తి నుండి అచ్యుతాపురం వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వాటర్ సైకిల్ను ఢీకొనడంతో సంఘటన స్థలం వద్దే మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి యుకోమాహ్ టైర్స్ కంపెనీలో పనిచేస్తున్న గ్రామ తాతబ్బాయి వ్యక్తిగానూ అతని జేబులో ఉన్న ద్రువపత్రాల ద్వారా తెలిసిందని అతని స్వస్థలం ఎస్ రాయవరం వాసిగా గుర్తిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని మృతదేహాన్ని ఎలమంచిలి ప్రభుత్వాసుపత్రి మార్చరీ కి తరలిస్తున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

## ఎన్ఓఎఎస్ సర్టిఫికెట్ పంపిణీ..కాయాకల్ప్ అవార్డుల సన్మానం

పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:

ఆలూరి జిల్లా పాడేరు కలెక్టరేట్లో బుదవారం ఉదయం 11 గంటలకు నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్ఓఎఎస్) సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం మరియు కాయాకల్ప్ అవార్డు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షత జరిగింది. జిల్లా వైద్యాధికారి డా. కృష్ణమూర్తి నాయక్, జిల్లా క్వాలిటీ అష్యూరెన్స్ కన్సల్టెంట్ డా. ఎం.ఎస్. లలిత, మరియు ఇతర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఓఎఎస్ సర్టిఫికేషన్ పొందిన ఆరోగ్య కేంద్రాలు మరియు కాయాకల్ప్ అవార్డు విజేతలను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరగాలంటే నాణ్యతతో కూడిన వైద్య సేవలు మరియు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ ఎన్ఓఎఎస్ సర్టిఫికేషన్ మరియు కాయాకల్ప్ అవార్డులు సాధించడంలో వైద్యులు, సి హెచ్ ఓ లు సిబ్బంది కృషిని అయన ప్రశంసించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సేవలను మరింత మెరుగుపరచాలని డా.నాయక్ సూచించారు.జిల్లా క్వాలిటీ అష్యూరెన్స్ కన్సల్టెంట్ డా. ఎం.ఎస్. లలిత మాట్లాడుతూ, సర్టిఫికేషన్ ప్రక్రియలో చేపట్టిన నాణ్యతా మెరుగుదల చర్యలను వివరించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలు ఎన్ఓఎఎస్ ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని కోరారు.ఎన్ఓఎఎస్ సర్టిఫికేషన్ పొందిన కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: దుంబ్రిగుడ పీహెచ్ డా. పి. రాంబాబు, అనంతగిరి పిహెచ్సి డా. గ్నానేశ్వరి, భీమవరం పిహెచ్సి డా. టి. ఎస్. అనూప్, ఆరోగ్య మరియు వెల్నెస్ కేంద్రాలు లగిసపల్లి హెచ్ డబ్ల్యూక్ జి. రాజులమ్మ, పెద్దలువాసింఘి హెచ్ డబ్ల్యు సి జె. ఎస్. ఎస్. సాయి కుమార్, కితలంగిహెచ్ డబ్ల్యూ సి ప్రియాంక, కాయాకల్ప్ అవార్డులు పిహెచ్సి విభాగం – విజేత: కిలోగూడ – డా. నజీబుల్లా,హెచ్ డబ్ల్యూసి విభాగం – విజేత: కితలంగి హెచ్ డబ్ల్యు సి ప్రియాంక లను ఈ సందర్భంగా అన్ని అవార్డు గ్రహీతలను అధికారులు సన్మానించి, భవిష్యత్తులో కూడా నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు కొనసాగించాలని డా.నాయక్ కోరారు.

## మాజీ సర్పంచ్ జనం మూల్య సేవలు మరువలేనిది

### - రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్....

ముంచంగిపుట్టు జనవరి 21 (ప్రభాతవార్త)

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం మూల్య సంస్మరణ దినం సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ , అరకు అసెంబ్లీ ఇన్చార్జ్ , విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సి య్యారి. దొన్ను దొర, ఎస్ టి ఎస్ సి కమిషన్ మాజీ సభ్యులు సివేరి. అబ్రహం లు పాల్గొని జనం మూల్య చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి జనం మూల్య కుటంబాన్ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి స్వర్గీయ జనం మూల్య అందించిన సేవలను మరువలేనిదని పార్టీ కోసం గ్రామ ప్రజల కోసం ఆయన నిరంతరం తపించే వారిని చెప్పారు. గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా ఎప్పుడూ ఆలోచించే వాడని అంతటి మహోన్నత వ్యక్తి మాజీ సర్పంచ్ జనం మూల్య ను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అతనిఅవసరం కుటుంబ సభ్యులకి ఎంత ఉంటుందో పార్టీ కి కూడా అంతే ఉంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నాయకుడు సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే సుభాష్ భార్యకి ఇల్లు మంజూరు చేయాలని ఫోన్ ద్వారా మండల హోసింగ్ సిబ్బందిని ఆదేశించారు. ధైర్యంగా ఉండాలని పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం తపించే ప్రతి ఒక్కరికి ప్రతి కార్యకర్తకు వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారిని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ ఇంచార్జి సియ్యారి దొన్నుదొరా,మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీలు సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతి రావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామమూర్తి, దారేల సర్పంచ్ పాండు, రంగస్వామి, వనభసింగి సర్పంచ్ లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ కోడా శివ శంకర్, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాంగి.శాస్త్రి బాబు, మాజీ మండల అధ్యక్షులు నీల కంఠం పాత్రో, క్లస్టర్ ఇంచార్జ్ రామారావు, చిన్ని బాబు సీనియర్ నాయకులు త్రినాథ్,తిరుపతి రావు లైచోన్, ప్రకాష్, మండల ట్రెజరీ వంతల జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ కామరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర నాగరాజు, రఘుపతి పడాల్ గంగాధర్, లోక్కిరం, లైకోన్ అల్లంగి సింహాచలం, జనం సోదోనో, గొల్లోరి రఘునాథ్, సుబ్రమణ్యం, మడగడ మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు టి ఎన్ ఎస్ ఎఫ్అరకు నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర తదితరులు పాల్గొన్నారు..

## అడాకులలో రూ.4 లక్షలతో కల్వర్టు పనులు ప్రారంభం

### - వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ వెల్లడి

కొయ్యూరు, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని ఆడాకుల గ్రామంలో మండల పరిషత్ నిధులతో సుమారు రూ.4 లక్షలతో కల్వర్టు పనులను కొయ్యూరు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తో కలసి పనులను ప్రారంభించారు. స్థానిక గ్రామప్రజలు ఈ కల్వర్టు పనులను ప్రారంభించి నందున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురుపల్లి అప్పారావు, గ్రామ పెద్దలు బాలేపల్లి వెంకటరమణ ,అప్పన గజ్జియ్య దొర ,ముత్యాల లోవరాజు, విప్పల అప్పారావు ,ఎల్లంకి నాగేశ్వరరావు,బాల శంకర్రావు,కాపారపు నూకరాజు,కూనిసెట్టి సత్తిబాబు ,అప్పల దాసు , పళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణా పై పకడ్బందీగా ఏర్పాట్లు ..

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:

జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో వేర్వేరు తేదీల్లో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అల్లూరు జిల్లా మరియు వర్చువల్ విధానంలో పాల్గొన్న పోలవరం జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ల మీటింగు హాల్ నుండి ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వనరబుల్ సెంటర్లు ఏవైనా ఉన్నట్టుగా ముందుగానే పరిశీలించి ఆ సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టిసి అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాల వద్దా తాగునీటి సదుపాయం కల్పించాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత అధికారులు పరిశీలించాలని, ఫర్నిచర్, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు ఉన్నది లేనిది ముందుగానే చూసుకోవాలి అన్నారు. 26 కేంద్రాల్లో థియరీ,35 కేంద్రాల్లో ప్రాక్టికల్స్.. హాజరుకానున్న 6747 మంది.. ఈ నెలాఖరు నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు 6747 మంది హాజరవుతున్నారని, 26 కేంద్రాల్లో థియరీ పరీక్షల జరుగుతుండగా, 35 కేంద్రాల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయని కలెక్టర్ వారికి వివరించారు. ఇంటర్ తొలి ఏడాదిలో 7346 మంది, ద్వితీయ ఏడాదిలో 6410 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ గ్రూపుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, సాధారణ గ్రూపుల విద్యార్థులకు ఫిబ్రవరి 01 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయని వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎస్ భీమశంకర్ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి, వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కొత్తపల్లిలో పోలీసుల అవగాహనా సధస్సు

చింతూరు జనవరి 21 ప్రభాతవార్త

సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు మండలం కొత్తపల్లి గ్రామములో పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై నేరాలు , గంజాయి, రోడ్ పై జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం దుప్పట్లు, దుస్తులు పంపినీ చేసారు.ఈ కార్యక్రమములో చింతూరు సబ్ డివిజన్ బొడ్డు హేమంత్, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, మోతుగూడెం అబ్దుల్ నాసిర్ హుస్సియన్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 23న వైసీపీ మండల స్థాయి సమావేశం

### వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు

ముంచంగి పుట్టు జనవరి 21 (ప్రభాతవార్త)

ఈనెల 23న శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర క్యాంపు కార్యాలయం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకు శాసనసభ్యులు రేగం. మత్స్య లింగం ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు రాంగి పద్మారావు అధ్యక్షతన మండల స్థాయి సమావేశం ఈనెల 21 శుక్రవారం నాడు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు శాసనసభ్యులు రేగం. మత్స్య లింగం, అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ. తనుజారణి, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు పాడేరు నియోజకవర్గం పరిశీలకులు సత్యారావు లు పాల్గొంటున్నారన్నారు.

## మూడు జిల్లాల ముఖ్య రహదారి సమస్యను పరిష్కరించాలని విన్నపం

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

మూడు జిల్లాల వారికి అత్యవసరమైన కాకినాడ జిల్లా జె. అన్నవరం నుండి రమణయ్య పేట మధ్యలో ఆర్ అండ్ బి రహదారి సమస్యను పరిష్కరించాలని ధర్నాలు చేసినా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మీ బుధవారం పాడేరు లో జరిగిన దిశ సమావేశంలో పోలవరం జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్ దినేష్ కుమార్ కు వివరించారు. పోలవరం నూతన జిల్లాలో అడ్డతీగల, రాజవొమ్మంగి, వై. రామవరం, అల్లూరి జిల్లా కొయ్యురు మండలాలకు చెందిన వారు కాకినాడ జిల్లా జె. అన్నవరం మీదుగా కాకినాడ, రాజమండ్రి వెళ్తారని, ఈ రహదారి మధ్యలో చెరువులను తలపించేలా గోతులు ఉన్నాయని ఎంపిపి కలెక్టర్ కు తెలిపారు. ఈ రహదారి సమస్య పరిస్కారం అవ్వక పోవడంతో విసిగిపోయి జనవరి 22 తేదీన కూడా ధర్నా చేస్తున్నట్లు కలెక్టర్ కు పరిస్థితిని ఎంపిపి వివరించారు. రంపచోడవరం పి. ఓ తో ఈ రహదారి సమస్యపై మాట్లాడటం జరిగిందని కలెక్టర్ అన్నారు. సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారని ఎంపిపి తెలిపారు.

## జిల్లాలో కాఫీ సాగు విస్తరణకు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలి:

### జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ:

పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:



జిల్లాలో కాఫీ సాగు విస్తరణ పెంచే విధంగా అధికారులు, క్షేత్ర సహాయ సిబ్బంది సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ వారు ఆదేశించారు. బుధవారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరం నందు కాఫీ బోర్డు అధికారులతో, సిబ్బంది తో జిల్లాలో లక్ష ఎకరాల్లో ముందస్తుగా కాఫీ పంట సాగు కొరకు చేపట్టవలసిన విధి విధానాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాఫీ పంట దిగుబడులను పెంచుటకు, నాణ్యమైన కాఫీ పంట సాధించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించడం, సేంద్రియ పద్ధతుల్లో పంటను సాగు చేయడం, పంటకు తెగుళ్ల ఆశించకుండా ఆధునికమైన పద్ధతులను అవలంబించుట ద్వారా మంచి దిగుబడులను సాధించవచ్చు అన్నారు. కొత్తగా చేపట్టబోయే లక్ష ఎకరాల్లో కాఫీ పంట విస్తరణ కొరకు ప్రతి పంచాయతీ పరిధిలో మూడంచెల విధానం ద్వారా ముందస్తు ప్రక్రియలో 5 నుండి 10 ఎకరాల రైతులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అరకు కాఫీకి జిఐ ట్యాగ్ ఉన్నందున ప్రతి రైతు కాఫీ బోర్డు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా, రైతులు పండించే పంటకు అంతర్జాతీయ మార్కెట్లో సరసమైన ధర లభిస్తుందన్నారు. అరుకు కాఫీకి యూరోపియన్ దేశాలలో మంచి మార్కెట్ ఉన్నందున వారు నిర్ణయించిన నియమ నిబంధనల మేరకు పంట సాగు చేపట్టినవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే కాలంలో రైతులకు, పంటకు జియో ట్యాగింగ్ అనుసంధానం ద్వారా మార్కెట్ ధర లభిస్తుందన్నారు. ఈ సీజన్ కు సంబంధించి సీడ్ అందుబాటులో ఉన్నందున సీడ్ పాయింట్లలో వాటిని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి కాఫీ పంట సాగు కొరకు వచ్చే రాయితీలు, శిక్షణలను కాఫీ పంట రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ఎపీఓ వెంకటేశ్వరులు, పాడేరు కాఫీ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ మురళీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ బొంజుబాబు, సీనియర్ లైజనింగ్ ఆఫీసర్ రమేష్, లైజనింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ప్రత్యేక బీమా సౌకర్యం...!

### - పెదమాకవరంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

కొయ్యూరు జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిభిరాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద మాకవరం పంచాయతీలో బుధవారం పశువైద్యాధికారులు డా. కె.రాజేష్ కుమార్, డా. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈనెల 31 వరకు జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీలలో పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి తగిన మందులు అందిస్థామన్నారు. పంచాయతీలోని 98 పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు. 20 పశువులకు చూలు తనిఖీలు నిర్వహించి, చూలు కట్టని పశువుల్లో వ్యాధిని గుర్తించి మందులను అందించారు.అలాగే 128 పెద్ద పశువులకు, 45 దూడలకు, 260 జీవాలకు నట్టల నివారణ మందులు అందించి, 183 కోళ్లకు టీకాలు వేశారు. అనంతరం రైతులు, గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో డా. కె.రాజేష్ కుమార్ మాట్లాడుతూ పశు పోషణ, శాస్త్రీయ యాజమాన్యంలోని మెలకువలు గురించి రైతులకు వివరించారు. డా. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం 85శాతం సబ్సిడీతో పశు భీమా పథకం అమలులో ఉందని రైతులు తమ పశువులకు భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ పథకంలో నాటు జాతి ఆవులు, గేదెలకు మరణించిన తర్వాత 15 వేల రూపాయల వరకు భీమా వర్తిస్తుందని అందుకుగాను రైతు కేవలం రూ.144 చెల్లిస్తే చాలన్నారు. మేలు జాతి ఆవులు, గేదెలకు రూ.30 వేల భీమాకు గాను రూ.288 వరకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు, గరిష్టంగా ఒక రైతు 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందుల వరకు బీమా చేయించుకోవచ్చునన్నారు. ఈ భీమా మూడు సం.ల వరకు వర్తిస్తుందని ఈ మూడు సం.ల కాలంలో పశువు మరణించినట్లయితే భీమా తాలూకా అమోంట్ నేరుగా రైతు ఖాతాలోకి జమ చేయబడుతుందని తెలిపారు. అలాగే గొర్రెలు మేకలలో రూ.27 చెల్లిస్తే అవి మరణించిన అనంతరం ఒక్కో మేక లేదా గొర్రె కు రూ.6000 చొప్పున భీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సెగ్గే నూకాలమ్మ, వైస్ సర్పంచ్ సాతా మనోహర్, పెస కమిటీ సభ్యులు జర్రా సురేష్, జెవిఓ ఆశాజ్యోతి, వి ఏ శ్రీనివాస్, గ్రామ పెద్దలు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు పోలీసుల భారీ ఆపరేషన్...

### - 25 లక్షల రూపాయల విలువచేసే 500 కేజీల గంజాయి సీజ్

### - ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్ట్...

ముంచంగిపుట్టు జనవరి 21 (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించిన తనిఖీల్లో ముంచంగిపుట్టు మండలంలో భారీగా గంజాయి పట్టుబడింది. అందుకు సంబంధించి స్థానిక ఎస్సై పి. నాని అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.విశ్వసనీయ సమాచారం మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు ఎస్.ఐ పి. నాని మరియు సిబ్బంది బుధవారం లబ్బూరు గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిస్సా నుండి ఆంధ్ర సరిహద్దుల్లోకి ప్రవేశిస్తున్న ఒక మోటార్ బైక్ మరియు బొలెరో వాహనాన్ని అనుమానంతో ఆపగా, అందులోని వ్యక్తులు తప్పించుకోవడానికి ప్రయత్నించారని. పోలీసులు వారిని చాకచక్యంగా వెంబడించి పెట్టుకోవడం జరిగిందన్నారు. భారీగా పట్టుబడ్డ గంజాయి: నిందితులు ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో సుమారు 500 కేజీల గంజాయి ని గుర్తించడం జరిగిందన్నారు. దీని బహిరంగ మార్కెట్ విలువ సుమారు 25 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. అధికారులు నిందితుల్లో ఒకరిని ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లాకు చెందిన ఖేముడు పురంధ్ర (26) గా గుర్తించగా, మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు. మరో ముగ్గురు నింధితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. .గంజాయితో పాటు ఒక బొలెరో వాహనం, ఒక హీరో స్ప్లెండర్ బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి స్మగ్లర్లకు స్థానిక ఎస్సై పి . నాని హెచ్చరిక:.ఈ సందర్భంగా ముంచంగిపుట్టు ఎస్.ఐ పి.నానిమాట్లాడుతూ...మండలం లో గంజాయి సాగు చేసినా లేదా అక్రమంగా రవాణా చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. గంజాయి నేరస్థులపై ఉక్కుపాదం మోపుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మ య్యకానిస్టేబుళ్లు శ్రావణ్, రవి, మూర్తి హోమ్ గార్డ్ మత్స్యలింగం వీరితో పాటు ఏపీఎస్పీ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొని ఆపరేషన్ను విజయవంతం చేశారు.

## రహదారి సమస్యపై పి. ఓ కు విన్నపం

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

పోలవరం కాకినాడ మధ్య అధ్వానంగా ఉన్న జె. అన్నవరం రమణయ్యపేట ఆర్అండ్ బి రహదారి సమస్యను పరిష్కరించాలని బుధవారం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ రాజ్ కు మండల వైయస్సార్ నాయకులు కనిగిరి దుర్గాప్రసాద్ వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ రహదారి ఆధారంగా రాజవొమ్మంగి, అడ్డతీగల, వైరామవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లాకు వెళ్లడానికి నిత్యం బస్సులు, ప్రైవేట్ వాహనాలు రాకపోకలు సాగిస్తారన్నారు. పోలవరం జిల్లాలో మూడు మండలాల వారు అత్యవసర వైద్య సేవలకు ఈ రహదారిపై ప్రయాణం చేయాలని ఆర్జీలో వివరించారు. ఆర్టీసీ బస్సు చక్రాలు ఊడిపోవడం, అద్దాలు పడిపోతున్నాయంటే రహదారి పరిస్థితి అలా ఉందని, ధర్నాలు చేసినా రహదారి సమస్య తీరడం లేదన్నారు. ==కాకినాడ.. జడ్పీ సమావేశంలో... జె. అన్నవరం.. రమణయ్య పేట ఆర్ అండ్ బి రహదారి సమస్యపై ఎన్ని సార్లు జిల్లా పరిషత్ సమావేశం పరిస్కారం కావడం లేదని రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ సమావేశంలో అన్నారు. పోలవరం జిల్లా.. కాకినాడ జిల్లా మధ్యలో ఈ రహదారి సమస్య ను పరిష్కరించాలని జ్యోతి కోరారు.

## ఆగని బస్సులు-- ఆందోళనలో ప్రయాణీకులు

### వంతెన ప్రారంభంతో బస్సు ప్రయాణంపై పెట్టుకున్న ఆశలు ఆవిరి

గరివిడి జనవరి, 21 ప్రభాతవార్త

గరివిడి నడిబొడ్డున గల సినిమా హాలు సెంటర్‌లో ఎక్స్ ప్రెస్ బస్సులు నిలుపుదల చేయక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసి అధికారులు తీరుపై వారు మండి పడుతున్నారు. కెళ్లేదుటే బస్సులు పరుగులు తీస్తున్నప్పటికీ బస్సులు నిలుపుదల చేయక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర అసహనానికి లోనై ఆర్టీసీ డ్రైవర్‌లను నిందిస్తూ అధికారులుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిరీక్షణ అనంతరం ఎంతో సేపటికి బస్సు ఆగమనం చెందిన తరువాతఆశలు చిగిరిస్తున్న తరుణంలో బస్సు చేయి ఎత్తినా, ఆపండి, ఆపండి అంటూ అరచినా అంతవరకు నెమ్మదిగాతో బస్సు డ్రైవర్ స్పీడ్ పెంచి మరి బస్సుని ఆపకుండా వెళ్లడం నిత్య కృత్యమైంది. ప్రయాణీకులు సహనానికి పరీక్షగా నిలిచే పరిస్థితి కల్పించి చివరకు ఆపకుండా వెళ్లడం పై స్థానికులు తీవ్ర వేదనకు లోనవుతున్నారు. గతంలో అన్ని ఎక్స్ ప్రెస్ బస్సులు గరివిడి సినిమాహాలు వద్ద నిలుపుదల చేసేవారు. గత ఏడేళ్ళుగా చీపురుపల్లి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో బస్సులు ఈ రూటులో నడవ లేదు. ఆ సమయంలో బస్సులు లేవు, నిలుపుదల లేదు. అయితే ఈ నెల 10న చీపురుపల్లి రైల్వే వంతెన నిర్మాణం పూర్తి అయి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో గరివిడి పట్టణ ప్రజలుతో పాటు సమీప గ్రామాల ప్రజలు గరివిడి పట్టణంలో ఏ సమయంలో నైన దిగి తమ ఇంటికి చేరుకోవచ్చని ఆశించారు. ఎప్పుడైనా దూర ప్రయాణాలు బస్సుల్లో సాగించ వచ్చని సంబర పడ్డారు. బస్సులు నిలుపుదల చేయక పోవడంతో వారి ఆశలు ఆడియాశలయ్యాయి. ప్రయాణీకులు ఎక్కకక ముందే బస్సు కదలికలు ఉంటాయనేది బస్సు ప్రయాణీకులని ఎవరిని అడిగినా ఇట్టే తమ అనుభవాలు చెప్పే పరిస్థితి నెలకొంది.

## విద్యుత్ సంస్థలపై అవగాహన సదస్సు మన్యం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ కే.మల్లికార్జున్



బలిజిపేట జనవరి 21 ప్రభాతవార్త

బలిజిపేట మండలంలో బుధవారం వివిధ గ్రామాలు బర్లి వెంగాపురం నారాయణపురం చిలకలపల్లి గ్రామాలలో పార్వతిపురం మన్యం జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ కే.మల్లికార్జున్, సిబ్బందితో విద్యుత్ సమస్యలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తూ గ్రామంలో ఎటువంటి సమస్యలున్న నేరుగా మాకు తెలియపరచవలసిందిగా కోరారు. మా పరిధిలో ఉన్నంతవరకు మీ సమస్యలను పూర్తిస్థాయిలో నివారణ చర్యలు చేపడతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సభకు ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రజలకు విద్యుత్ శాఖకు మధ్య అనుబంధం అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండి సమస్యను నిర్వహించేయవలెను తెలియపరిచారు సూపర్డెంట్ ఈనాడు మాట్లాడుతూ పిఎం సూర్య కింద ఎస్సీ ఎస్టీలకు సోలార్ విద్యుత్తు ఉచితంగా మేము సిద్ధంగా ఉన్నాము తెలియపరిచారు. ఏడీఈ రంగారావు ఏఈ సింహాచలం ఏఈ కృష్ణా రావు లైన్ ఇన్స్పెక్టర్లు లైన్ మాన్ జూనియర్ లైన్మెన్ అసిస్టెంట్ లైన్మెన్, వెంగాపురం ఎంపీటీసీ గులిపల్లి మురళి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన..



చీపురుపల్లి, జనవరి 21 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎల్.దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు చట్టాల పైన అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. గవర్న మెంట్ బాయ్స్ హై స్కూల్‌లో ఉన్న 40 మంది ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి పలు అంశాలను ఉపాధ్యా యులకు వివరించారు. దీనిలో భాగంగా స్టూడెంట్స్ పట్ల ఎలా వ్యవహరించాలి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం పైన పలు అంశాలు సూచించారు.మరియు రీసెంట్‌గా ఎవరెవరు మీద కేసులు అయ్యాయి అనే వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం ఎలా మెలగాలి అనేది తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లకు ముహూర్తపురాట..



చీపురుపల్లి జనవరి 21 ప్రభాతవార్త

ఫిబ్రవరి 22,23,24, తేదీలలో ఘనంగా నిర్వహించనున్న చీపురుపల్లి శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఏర్పాట్లకు బుధవారం ఆలయ ప్రాంగణం వద్ద ముహూర్త ప్రాటను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు, పవర్ సరఫరాల డైరెక్టర్ గదే బాబురావు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, విసనగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి అడ్డూరు వంశీయుల నుండి అడ్డూరి కృష్ణ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ ముఖి. టిడిపి అధ్యక్షులు యుగంధర్



పాచిపెంట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలో కర్రీ వలస గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మరియు మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ బుధవారం ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పశు వైద్య శిబిరం పాచిపెంట పశు వైద్యశాల సీనియర్ వైద్యాధికారి మంచాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్రివలస మాజీ సర్పంచ్ రవుతు తిరుపతిరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి మతాల బలరాము, సాలూరు పట్టణం టిడిపి అధ్యక్షులు నెమ్మది చిట్టి ఏఎంసి డైరెక్టర్ పూసర్ల సర్ల నరసింగరావు, కర్రి వలస దేశం పార్టీ నాయకులు భాస్కరరావు రైతులు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంభద్రపురం మండలంలో పశు ఆరోగ్య శిబిరం



రామభద్రపురం,జనవరి 21, ప్రభాతవార్త

అరికతోట కోట సిర్లం, రాంభద్రపురం మండలంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. 63 రైతులకు హాజరయ్యారు. ఈ శిబిరంలో 55 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు మరియు 75 పశువులకు సాధారణ చికిత్సలు, 36 లేగ దూడలకు నట్టల నివారణ మందులు, 1200 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు, 200 కోళ్లకు నట్టల నివారణ మందులు, 26 పశువులకు చూడిపరీక్షలు,200 గొర్రెలు మేకలకు, ఒప్పవలూ జాతీయ టీకలు వెయ్యడం జరిగినిది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. డా.డి సురేష్ పశు వైద్యాధికారి అరికతోట పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం.. ఐసిడిఎస్ పిఓ నాగమణి..

చీపురుపల్లి జనవరి 21 ప్రభాతవార్త

బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చీపురుపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పి.నాగమణి అన్నారు. బుధవారం చీపురుపల్లి పట్టణంలోని జి అగ్రహారం శివాలయం వీధి బైబిల్ మిషన్ చర్చ్, కన్నా వీధి, పాత ఐస్కాండ్, రామ మందిరాలు, మసీదుల వద్ద సంబంధిత మత పెద్దలతో చర్చలు జరిపి బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి జరపాలని కోరారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రచారాల నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. బాల్య వివాహాల కారణంగా జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించరాదంటూ ఆమె కోరారు.అంగన్వాడీ సూపర్వైజర్ పి.శశికళ, కార్యకర్తలు బి.రాము, రోజా, తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావిని ప్రారంభించిన ఎమ్మెల్యే..



శృంగవరపుకోట,జనవరి21,ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు గ్రామంలో మండల పరిషత్ నిధులు నుంచి ఏర్పాటు చేసిన బోరుబావిని ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు బుధవారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరుబావి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.తాగునీటి సమస్యలు లేకుండా తనవంతు ఎప్పుడూ కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు,వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపీటీసీలు సింహాచలం, బషీర్, బి.గోవింద, ఎం.శ్రీనువాసరావులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ : బలగ రాధ



సాలూరు జనవరి 21ప్రభాతవార్త

సాలూరు పట్టణ 14వ వార్డు బంగారమ్మ కాలనీలో స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీని చేపట్టారు. ఆమె మాట్లాడుతూ బాలికలు చదువుకుంటున్న వయసులో వివాహాలు చేసినట్లయితే జీవితాలు నాశనం అవుతాయన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు బాల్యవి వాహాలు చేస్తే చట్టపరంగా నేరమన్నారు. అంతే కాకుండా ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లయితే పోలీస్ అధికారులకు అలాగే స్ఫూర్తి మహిళ సంఘం సభ్యులకు గాని సమాచారం ఇవ్వాలని కోరుతీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దారని అచ్యుత ఇంకా మహిళలు బాల్య ప్రజలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి.. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



నెల్లిమర్ల, జనవరి 21, ప్రభాతవార్త

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశించారు. మండలంలోని కొండ గుంపాం గ్రామ సచివాలయం వద్ద పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రక్రియ తీరుతెన్నులపై ఆయన ఆరా తీశారు. అక్కడే ఉన్న తాసిల్దార్ కే శ్రీకాంత్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణలతో మాట్లాడారు. గ్రామస్థులతోనూ రైతులతోనూ మాట్లాడి పాస్ సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం లేకుండా పాస్ పుస్తకాల తయారీలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. తాసిల్దార్ కే. శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పతివాడ అప్పన్న, పంచాయతీ కార్యదర్శి తౌడు, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు - కాకిల్లి గ్రామంలో 50 కుటుంబాల చేరిక



కురుపాం జనవరి 21 ప్రభాతవార్త

కురుపాం మండలం ఇబ్బంది పంచాయితీ కాకి గిరిజన గ్రామం నుండి 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు బుధవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నేరేడుపల్లి వంశీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి. కాకిలి గ్రామ ప్రజలతో పాటు సుమారు 50 కుటుంబాలు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పార్టీ నిబద్ధతతో కూడిన సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు నేరేడుపల్లి వంశీ మాట్లాడుతూ ఇకపై గ్రామ ప్రజల సమస్యల్లో జనసేన పార్టీ అండగా నిలుస్తుందని, పార్టీ పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ నాయకులు అధికారి అనిల్, గండిమాని అజయ్ కుమార్, బిడ్డిక సురేష్, దుక్కా చిన్న గిరి, ఆరిక రాముబాబు, మురళి, కవ్వటి రంజిత్, కామేశ్వరరావు, నూకరాజు వెంకట్రావు తదితర జనసేన నాయకులు, పాల్గొన్నారు.

## 50 పడకల ఆసుపత్రి పనుల పరిశీలించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాంజనవరి 21, ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలో గల భద్రగిరిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలించారు. బుధవారం ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత కాంట్రాక్టరు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆసుపత్రి ప్రారంభం అవుతే స్థానిక ప్రజలకు వైద్య సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## నేడు గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలంలో నేడు ప్రత్యేక గ్రీవెన్స్

కురుపాం, జనవరి 21 ప్రభాతవార్త

కురుపాం గుమ్మలక్ష్మీపురం మండలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు గుమ్మలక్ష్మీపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఐవి లక్ష్మి తెలిపారు. అలాగే కురుపాం మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీఓ ఉమామహేశ్వరీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విడుదల చేశారు. కురుపాం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యలను తెలుసుకుంటారని అన్నారు. కావున అన్ని శాఖలకు చెందినఅధికారులు పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరుకావాలనని ఆమె వివరించారు.

## ప్రభుత్వ డైట్ కళాశాలలో ఘనంగా రంగోత్సవ వేడుకలు



నెల్లిమర్ల జనవరి 21 ప్రభాతవార్త

ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో బుధవారం జిల్లా స్థాయి రంగోత్సవ పోటీలు ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దత్తి అప్పల నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలకు జిల్లాలోని 32 పాఠశాలల నుంచి 260 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీఈవో మాణిక్యం నాయుడు మాట్లాడుతూ రంగోత్సవ వేడుకలు తెలుగువారి ఆచార వ్యవహారాలకు ప్రతిరూపం అని అన్నారు. ఈ వేడుకలకు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లుగా డైట్ లెక్చరర్లు ఎం.రమేష్, కె.రజిత, సిహెచ్ శేషాద్రి సోమయాజులు, ఎస్ ఉమామహేశ్వరరావు వ్యవహరించారు. డైట్ లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల విజాతలకు డీఈవో మాణిక్యం నాయుడు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు.

## రామతీర్థం హుండీ ఆదాయం రూ.22.78 లక్షలు



నెల్లిమర్ల, జనవరి 21, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ రామ స్వామి వారి దేవాలయంలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. సుమారు 89 రోజులకు గాను 22 లక్షల 78 వేల 846 రూపాయలు ఆదాయం లభించినట్లు దేవస్థానం ఈవో వైస్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం జిల్లా దేవాదాయ ధర్మ దాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీషా పర్యవేక్షణలో విజయనగరం ఇన్స్పెక్టర్ జి.శ్యామ్ ప్రసాద్, బొబ్బిలి వేణుగోపాలస్వామి దేవస్థానం కార్యనిర్వాహధికారి సిహెచ్ టీవీఆర్ లక్ష్మణరావు నిర్వహించారు. శ్రీవారి సేవా సంఘము ప్రతినిధులు లెక్కింపు నకు సహకరించారు. రామతీర్థం గ్రామీణ బ్యాంకు సిబ్బంది ఉచిత రీతిన సేవలు అందించారు.

## స్టేట్ బ్యాంక్ జంక్షన్‌లో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు

నెల్లిమర్ల, జనవరి 21, ప్రభాతవార్త

స్థానిక స్టేట్ బ్యాంకు ఎదురుగా మెయిన్ రోడ్డుపై ఉన్న దుకాణాల సముదాయం వద్ద రెండు సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న నలుగురు దుకాణా యజమానుల సహకారంతో ఈ రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వీటి ద్వారా నెల్లిమర్ల- చీపురుపల్లి వెళ్లే రోడ్లో వాహనాల యొక్క కదలికలను మరింతగా గమనించవచ్చని ఆయన తెలిపారు. అలాగే హిట్ అండ్ రన్ కేసుల విచారణలో కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న పెద్దలు ఆయా గ్రామంలో ఉన్న ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఆలయాల్లో హుండీల్లో ఉండే డబ్బుల్ని ఎప్పటికప్పుడు తీసివేయాలని ఎస్ ఐ గణేష్ సూచించారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

గరివిడి జనవరి,21 ప్రభాతవార్త



విద్యార్థుల్లో ఉపాధ్యాయులు నైతిక విలువలు పెంపొందించాలని గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, డి.అప్పన్నలు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఇతర ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో బుధవారం సాయంత్రం గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎస్.ఐ, ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన సుమాలు పూయించడం తోపాటు వారిలో నైతిక విలువలు నేర్పించే విధంగా ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని వారు కోరారు. అలాగే ఎస్ఐ లోకేశ్వర రావు డ్రగ్స్ పైన,సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు పై పలు అంశాలను వివరించారు. విద్యార్థులకు ఉన్నతులుగా తీర్చి దిద్దేందుకు పాటుపడాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు.

## క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారమే లక్ష్యం: కలెక్టర్



### సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మక్కువ,జనవరి 21 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే ప్రతి అర్జీ పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభా కర రెడ్డి అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తే కొలమానంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఉద్ఘాటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలిలతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించారు. అందులో భాగంగా 83 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పీజీఆరస్‌లో అందిన అర్జీలను కేవలం కంప్యూటర్లలో క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారమై అర్జీదారుడు సంతృప్తి చెందాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదరిక నిర్మూలనపై శిక్షణ

మెరకముడిదాం, జనవరి 21 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనుకున్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థపై ఒక్క రోజు మహిళలుకు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఎ.పి.ఎం రాజశేఖర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనారి సీఆర్పీ వ్యూహాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ 10 సంఘాలకు ఒక ఈ-నారిని ఎంపిక చేయడం జరిగిందని, బడి ఉన్న గ్రామల్లో 30 సంఘాలపై అదనంగా ఇద్దరు సిఆర్పిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏ లకు పని భారం తగ్గించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడు తుందని తెలిపారు. వీరికి పనిని బట్టి రోజుకు రూ.300 గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. నెలలో 8 రోజులు వరకు పని కల్పించడం జరుగుతుందని, వీరు సంస్థాగత నిర్మాణం బ్యాంకు లింకేజ్, జీవనుపాదులు, మానవ అభివృద్ధి కార్యక్రమాలపై సంఘ సభ్యులకు సంఘం సమావేశంలో అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ లు, విఓఏలు, ఈనారీలు సీఆర్పీలు పాల్గొన్నారు.



విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## రథసప్తమికి ఏర్పాట్లు



పార్వతీపురం, జనవరి21, ప్రభాతవార్త:

శ్రీసూర్య పీఠ ప్రాంగణంలో అశేషశేముషీనిధి వేమకోటి నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో లోకకళ్యానార్థం గత మూడు దశాబ్దాల పైన నిర్వర్తిస్తున్నా మాఘహేలా శ్రీ సూర్యవైభవములు, రథసప్తమికి జరుగు ఏర్పాట్లను ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు పర్యవేక్షించారు. క్యూ లైన్, ప్రసాద వితరణ, మంచి నీటి సరఫరా, యోగాభ్యాసకులకు అవసరమైన ఏర్పాటులను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల సహకార సమన్వయంతో పోలీసు, ప్రజారోగ్య, పురపాలక, పంచాయతీ సహకారం తీసుకొని, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, శ్రీసూర్య పీఠ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేయుటకు ముందుకోచ్చిన కోమరాడ కళింగ వైశ్య యువజన సంఘ ప్రతినిధులకు సూచనలు ఇచ్చారు. అధ్యక్షులు పొట్నూరు వెంకటనాయుడు, కార్యదర్శి బెలగం జయప్రకాష్ నారాయణ, నంగిరెడ్డి మధుసూదన రావు, దేవకోటి వెంకటనాయుడు, పల్లి సీతారాం, మజ్జి జయరాం ఏర్పాటులను పరిశీలించారు.

## భూసేకరణ కోసం కోమటిపల్లి గ్రామస్తులతో గ్రామసభ

దత్తరాజేరు, జనవరి 21, ప్రభాతవార్త



రైల్వేఫ్లైఓవర్ నిర్మాణ పనుల కొరకు భూసేకరణ చేపట్టేందుకు కోమటిపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించడం బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ తెలిపారు కోమటిపల్లి జంక్షన్ నుండి దత్తిరాజేరు వెళ్లే రహదారిలో ఉన్న కోమటిపల్లి గేటు నిలుపుదల చేసి ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను చేపట్టుటకు ఎల్ సి నెంబర్ ఆర్వి 435 కోమటిపల్లి రైల్వే లెవెల్ క్రాసింగ్ నిర్మాణంలో భాగంగా గ్రామస్తులతో చర్చించి అందులో భాగంగా గ్రామస్తులు అభ్యర్థులను పరిగణలో తీసుకొని సదర ఆర్ఓబి నిర్మాణంలో భాగంగా గృహాలకి ఇబ్బంది లేకుండా కేవలం పర్సనల్ పైన భూమి సేకరించి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించుటకు అంతవరకు గ్రామస్తులకు ఇతర రాకపోకలకు ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మార్గాన్ని ఏర్పాటు చేయుటకు ఆర?బి నిర్మాణం పూర్తయి పెదప మాత్రమే ప్రస్తుతం ఉన్న రైల్వే ట్ గేటు క్లోజ్ చేయుటకు నిర్ణయించి ఆమోదించడమైనది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈస్ట్ కోస్ట్ రైల్వే ఎస్ఎస్సి కె నర్సింగరావు ఆర్ అండ్ బిఏ ఈ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోండి ..



బాడంగి, జనవరి 21, ప్రభాతవార్త

స్థానిక బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో ఉన్న దివ్యాంగుల వనరుల కేంద్రంలో బుధవారం ఫిజియో థెరపిస్ట్ జి.అజయ్ ఆధ్వర్యంలో ఫిజియో థెరపీ అవసరమైన వారికి ఉచితంగా వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష సహకారంతో ఫిజియోథెరపీ అవసరం ఉన్న 18 ఏళ్ల లోపువారు బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలిలో ప్రతీ సోమవారం రామభద్రపురం భవితకేంద్రంలో ప్రతీ మంగళవారం బాడంగిలో ప్రతీ బుధవారం తెర్లం భవితా కేంద్రంలో ప్రతీ గురువారం ఉచిత ఫిజియోథెరపీ ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు జరుగుతుంది కావున అవసరం ఉన్న ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని కోరారు. హెచఎం దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, ఐఈఆర్పీలు సరిత, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

## పోలమాంబ జాతరపై సమీక్షా సమావేశం

మక్కువ జనవరి 21 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత సంబర పోలమాంబ అమ్మవారి జాతర ఈనెల 26, 27, 28 తేదీలలో జరిగే సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర గిరిజనజాతరగా గుర్తింపు పొందిన సంబర పోలమాంబ అమ్మవారి జాతరలో అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి అపారిశుధ్యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిపిఓకు ఆదేశించారు. సంబర గ్రామమంతా శుభ్రంగా ఉండాలని రోడ్లన్నీ నీళ్లతో కడిగించమని ఆదేశించారు. పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయం చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. జాతరకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడమే పీజీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం

### ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే అధికారులపై చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

పాచిపెంట, జనవరి 21, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే పీజీఆర?స్ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. మండల కేంద్ర మైన పాచిపెంట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్(పిజిఆర్ఎస్) ప్రజా వేదికలో ప్రజల నుండి వివిధ సమస్యలపై కలెక్టర్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో అంబులెన్స్ వెళ్లే విధంగా సంబంధిత వైద్య సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించే తక్షణమే నివేదికలు పంపించాలని అధికారులు ఆదేశించారు. ప్రతి పల్లెకు వైద్య సదుపాయం అందే విధంగా సంబంధిత ఏఎన్ఎంలు గ్రామంలో అనారోగ్యంతో బాధపడే వారికి వైద్యం అందించాలని అదేవిధంగా సంచి వైద్యులు ఆశ్రయించకుండా చూడవలసిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందని హెచ్చరించారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలి



దత్తరాజేరు, జనవరి 21, ప్రభాతవార్త

గ్రామంలో చేపట్టే పశువైద్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ అవినాష్ తెలిపారు మండలంలోని గడసాం గదభవలస గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు గదభవలస పశు వైద్య శిబిరానికి గజపతినగరం సహాయ సంచాలకులు చంద్రశేఖర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పశువులకు ఎటువంటి వ్యాధులు రాకుండా తనిఖీలు చేపట్టాలన్నారు 48 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు 12 పశువులకుగర్భ కోసం వ్యాధి పరీక్షలు 24 ఎదకురాని పశువులకు తనిఖీలు చేశామని 14 చూడు తనిఖీలు 16 పిల్లలకు నట్టల నివారణ తనిఖీలు చేయడం జరిగింది 320గొర్రెలకు మేకలకు నాలు మందులు కట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పశు సిబ్బంది సిబ్బంది గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట నమోదు విధిగా చేసుకోవాలి



గరివిడి జనవరి,21 ప్రభాత వార్త

రైతులు ఈ పంట నమోదు విధిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు సూచించారు. మండలంలోని చుక్క వలస, కాపు శంబాం గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. రబీ సీజన్‌లో మొక్కజొన్న, అపరాలు పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు. పంట కొనుగోలు, పంట నష్టాలు సమయంలో ఈ పంట నమోదు వలన కలిగే ప్రయోజనాలు ఆయన వివరించారు. చీపురుపల్లి ఏడి ఏ కోటేశ్వరరావు, గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.


## కానిస్టేబుల్ తిరుపతిరావును పరామర్శించిన ఎస్పీ..



గజపతినగరం, జనవరి 21 (ప్రభాతవార్త)

స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ విధి నిర్వహణలో గాయపడిన కానిస్టేబుల్ తిరుపతిరావును బుధవారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ పరామర్శించారు. తీవ్ర గాయాలకు గురై విజయనగరం కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ తిరుపతిరావును హాస్పిటల్కి వెళ్లి పరామర్శించి, వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. తిరుపతిరావు భార్యకు ధైర్యం చెప్పారు. తమ శాఖ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని ఓదార్చారు.

శ్రీకాకుళం వార్త



## నువ్వులు పంట అనుకూలం



ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త:

పోలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నువ్వుల పంటల సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం లొద్దపుట్టి, కొలిగం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఈపంట, మొబైల్ యాప్, పంట వివరాల నమోదు ప్రక్రియ, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి అంశాలపై వివరణాత్మకంగా సూచనలు అందించారు. పోలం పిలుస్తోంది పంటకు అనుకూలమైన సాంకేతిక విధానాలు, అలాగే నువ్వుల దిగుబడి పెంచే చర్యలను వివరించారు. మినుములు, పెసలు రెండు ఆకుల దశలో ఉండటం వలన పోషకాలు, సూక్ష్మ పురుగుల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించారు. నీమ్ ఆయిల్, ఇమిడాక్లోప్రిడ్ ద్వారా సక్కింగ్ పీడలను నియంత్రణ, 19:19:19 ఫోలియర్ స్ప్రే, రూట్ రాట్ తెగులు నివారణ చర్యలను వివరించారు. వ్యవసాయ అధికారి, అజయ్ కుమార్, సోనియా, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో 'ఇంటింటికీ సీపీఎం' ప్రచార యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

కొత్తూరు, జనవరి 21 (ప్రభాతవార్త) :




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించి, కూలీల పని హక్కును కాపాడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో 'ఇంటింటికీ సీపీఎం' ప్రచార యాత్రలో భాగంగా రూపొందించిన గోడ పత్రికను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ, 2006లో వామపక్షాల ఒత్తిడి మేరకు తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలిచిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే దేశ ప్రజలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనలపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు,రాష్ట్రాల వాటాను 10 శాతం నుండి 40 శాతానికి పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతుందని, ఇది పని కల్పనకు ఆటంకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్, రెండు పూటలా పని వంటి నిబంధనలు కూలీలకు ఇబ్బందికరంగా మారాయని, గతంలో అందుబాటులో ఉన్న టెంట్లు, మెడికల్ కిట్లు, మేట్లకు ఇచ్చే ప్రోత్సాహకాలను రద్దు చేయడం దుర్మార్గమని విమర్శించారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకే ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. వెంటనే కొత్త నిబంధనలను రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేసి, ఏడాదికి పని దినాలను 200 రోజులకు పెంచాలన్నారు. అలాగే రోజువారీ కూలీని 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, సింహచలం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి. బాలరాజు, సిఐటియు కన్వీనర్ పనస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త:

జి ఎస్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ గ్రామం చింతపేట ఎస్ ఎం టి సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. విజయనగం జిల్లాలో (రాజాం)సంతకవిటి మండలంలో చింతపేట గ్రామంలో తలసేమియా పిల్లలు మరియు గర్భిణీ స్త్రీల కోసం, చింతపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు పాల్గొన్నారు. న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకులో రక్తం నిల్వ చేశారు. కార్యక్రమంలో గ్రామ యువత, చుట్టు ప్రక్కల యువత పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు ప్రారంభం

కంచిలి, జనవరి 21 ప్రభాతవార్త:



కంచిలి మండలం మండపల్లి పంచాయితీ ఒరియా నారాయణపురం నుండి తలతంపర వరకు తారు రోడ్డు మండల తెలుగుదేశం అధ్యక్షులు మాదిన రామారావు, నాయకులు చేతులు మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబు సహకారంతో కంచిలి మండలంలో అన్ని గ్రామాలలో రహదారి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పెద్దలు కిషోర్ పాడి, పూర్ణ అశోక్, గ్యానరావు, రమేష్, కాముడు, మహేష్, త్రినాద,పాల్గొన్నారు.



## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

కంచిలి, జనవరి 21 ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పలువురు పేర్కొన్నారు. బుధవారం కంచిలి మండలం మఖరాంపురం గ్రామంలో ఎంపి ఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల్లో స్నేహం పెంపొందిస్తుందని, యువకులు క్రీడల్లో బాగా రాణించాలని క్రీడల వలన గ్రామ గ్రామాల మధ్య స్నేహ బాంధవ్యాలు పెరుగుతాయని అన్నారు. యువత యుక్త వయసులో క్రీడలు విద్యలో అలసత్వం చూపించకుండా బాగా రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ పోటీలకు లైవ్ ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేశారు. ఏ క్రీడ మైదానంకు జడ్పిటిసి నిధులు 10 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ప్రియా విజయ సాయిరాజ్, అలాగే ఎంపీపీ పైల్ల దేవదాసురెడ్డి క్రీడామైదానం అభివృద్ధి కోసం ఎంపీపీ నిధులు 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ మృత్యుంజయం, తమరాల శోభన్‌బాబు, ఇప్పిలి కృష్ణారావు, మాదిన రామారావు, బెందాళం శోభన్‌బాబు, లడ్డుకేశ్వర పాత్ర, దుర్గాశి ధర్మారావు,ఎంఈఓ సప్పటి శివరాం ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది ఎంపిఎల్ క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ ఏర్పాటు

సీతంపేట, జనవరి 21 ప్రభాతవార్త:




అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులకు ట్రెక్కింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారు. బంగిగూడ నుంచి మెట్టుగూడ జలపాతంకు పర్యాటకులు వెళ్లే విధంగా ట్రెక్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. పాలకొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని చిన్న బగ్గా రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న ఈ మెట్టుగూడ జలపాతానికి అటవీ మార్గం గుండా పర్యాటకులు ట్రెక్కింగ్ చేస్తూ వినోదాన్ని పొందడానికి ఏర్పాటు చేస్తున్నారు. కొత్తూరు నుంచి సీతంపేట వైపు. పాలకొండ నుండి కొత్తూరు వైపు వెళ్లే బస్సుల్లో జామ తోట సెంటర్లో దిగి అక్కడ నుంచి నేరుగా రహదారి మార్గం గుండా వెళ్లినట్లయితే 900 మీటర్ల దూరంలో బంగిగూడ గ్రామం చేరుకుని అక్కడ నుంచి కొండ మార్గం గుండా మెట్టుగూడ జలపాతంకు చేరుకునే విధంగా ట్రెక్కింగ్‌ను అటవీ శాఖ ఏర్పాటు చేస్తున్నారు. ఇది పర్యాటకులకు మరింత వినోదాన్ని కలిగిస్తుందని భావన అటవీ శాఖ ఆ దిశగా ఏర్పాటు చేస్తున్నారు.



## ఈ నారి ద్వారా సంఘాలు బలోపేతం


కంచిలి, జనవరి 21 ప్రభాతవార్త:

ఈ నారి కార్యక్రమంలో ద్వారా సంఘాలు మరింత బలోపేతం చేయగలమని ఏపీఎం అప్పల నరసమ్మ అన్నారు. బుధవారం కంచిలి ఐకెపి కార్యాలయంలో నారి ట్రైనింగ్ ఇచ్చారు. ఏపీఎం మాట్లాడుతూ ఈ నారి ప్రభుత్వానికి సంఘాలకు మధ్యన వారధిగా పని చేస్తారని చెప్పారు. ఈనారిలో శిక్షణ పొందిన వారు గ్రామాల్లో సంఘ సభ్యులకు పొదుపులు, అప్పులు బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎమ్మెస్ అధ్యక్షులు, ఐ సి, సీసీలు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.


## జిపిఎస్ పాఠశాలలో 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

### -ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి నారాయడు

సీతంపేట, జనవరి 21 ప్రభాతవార్త :



ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిపిఎస్ పాఠశాలలో 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పి.నారాయడు స్పష్టం చేశారు. బుధవారం పలు జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఐటీడీఏ పీవో పవర్ స్వప్నల్ ఆదేశాల మేరకు ప్రాథమిక విద్యా బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని మధ్యాహ్న భోజనం పక్కగా అమలు చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి యూనిఫారం తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసి డిఓ రాములమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా ప్రకాష్ జయంతి వేడుకలు

కవిటి, జనవరి 21 (ప్రభాతవార్త)

ఘనంగా మాజీ ఎంపీపీ మాజీ ఆంధ్ర బ్యాంక్ డైరెక్టర్ బెందాళం ప్రకాష్ జయంతి వేడుకలు బుధవారం మండలం రామయ్యపుట్టుగ, కవిటిలో ఎస్విజే విద్యాసంస్థలలోనూ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, ఏఎంసీ అధ్యక్షులు మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు వాసుదేవ్ ప్రధాన్ మాజీ సర్పంచ్ ఆరంగి మధు, బెలగాం ఎంపీటీసీ సంతోష్ పట్నాయక్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి పుల్లటి సంతోష్, దేశం నేతలు బెందాళం తిరుమలరావు, బెందాళం సురేష్, వజ్జా రంగారావు, ప్రగడ మణి బాబు, మాజీ ఎంపీటీసీ హరికృష్ణలతోపాటు అటు ఎస్ విజయ విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాద్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రకాష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక యువజన సంఘాలను స్థాపించి గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసిన ఘనత ప్రకాష్‌కే దక్కిందని అన్నారు.

## ఆదిత్యుని దర్శనం.. ఇక సులభతరం! ..శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్



శ్రీకాకుళం, జనవరి 21 ప్రభాతవార్త:

సూర్య భగవానుని జన్మదినోత్సవమైన రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని అరసవల్లి క్షేత్రం ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అరసవెల్లి సూర్యనారాయణ స్వామివారి వేడుకలను ఏడు రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించారనీ, తదుపరి కొన్ని అవాంఛనీయ సంఘటనలు వలన మూడు రోజులు పండుగ జరుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి అరగంటలోనే స్వామి వారి దర్శనాన్ని కల్పించుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధతో తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆరు వరుసల్లో వేరువేరుగా సులువుగా దర్శనం కల్పించేందుకు అడుగు, రెండు, మూడు అడుగులు చొప్పున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌక్యం కలగకుండా వారికి త్రాగునీరు, ఉచిత ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆలయ పరిసరాల్లో చిన్న అపశ్రుతి కూడా చోటు చేసుకోకుండా 257 సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామని ఆలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలంకరణ చేశామని ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతంలో వి.ఐ.పి వాహనాలు సింహద్వారం వరకు వెళ్లి తిరిగి అదే దారిలో వెనక్కి వచ్చేవని ఈసారి వాటిని అసిరితల్లి ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డు మీదుగా లక్ష్మీనగర్ మీదుగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం రోడ్డులోకి బయటకు పంపేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. సాధారణ ప్రజల వాహనాల కోసం 80 ఫీట్ల రోడ్డు (సెక్టార్ 9) వద్ద విశాలమైన పార్కింగ్ కల్పించుట జరిగిందని, దర్శనం ముగిసిన తర్వాత ప్రతీ భక్తుడు బ్రాహ్మణ వీధి (సెక్టార్ 5) గుండా బయటకు వస్తారని, రథసప్తమి రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు వస్తారని అంతకు మించి భక్తులు వచ్చినప్పటికీ తగిన ఏర్పాట్లు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించినందున సినీ ప్రముఖులు రంగస్థల నటుల చేత వివిధ సాంఘిక సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజల వినోద, విజ్ఞానం కొరకు వివిధ కార్యక్రమాలు, బెలూన్ ప్రదర్శనలు, హెలికాప్టర్‌లో విహరించుటకు సకల ఏర్పాట్లు చేశామని ఈ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ తగిన ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాలు కొట్లాట కేసు నమోదు

కోటబొమ్మాళి, జనవరి 21 (ప్రభాతవార్త)

మండలం చీపుర్లపాడు గ్రామానికి చెందిన భూమి విషయమై చల్ల రాంబాబు, చల్ల మంజుల మధ్య మంగళవారం రాత్రి జరిగిన వివాదం జరిగి చివరకు కొట్లాటకు దారితీసింది. వివరాల్లోకి వెళితే చల్ల మంజుల శ్రీకాకుళంలో నివాసముండగా అత్త చల్ల గౌరమ్మ కుమారుడు రాంబాబు పేరున తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒక ఎకర భూమిని ఆయన పేరు ఇటీవల రాసిందని విషయం తెలుసుకున్న మంజుల గ్రామానికి వచ్చి అత్తతో గౌరమ్మతో మాట్లాడుతుండగా రాంబాబు కలుగజేసుకొని కొట్లాటకు దిగారు. ఇరువర్గాలు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## దిబ్బలమారవాడ బీచ్‌కు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు



సంతబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త

మురువాడ పంచాయతీ పరిధిలోని దిబ్బలమారవాడ బీచ్ నుంచి శ్రీ మంకినమ్మ తల్లి గుడి వరకు విద్యుత్ సౌకర్యం కల్పించేదుకు చర్యలు చేపట్టారు. గ్రామం నుంచి బీచ్‌కు దగ్గరలో ఉన్న మంకినమ్మ తల్లి ఆలయం వరకు బుధవారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఎల్‌టీ కేబుల్ లైన్ పనులను తాజాగా పూర్తి చేశారు. స్థానికులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మురువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి వివరించారు. ఈ మేరకుమంత్రి ఆదేశాలతో విద్యుత్ శాఖ స్పందించగా, సంతబొమ్మాళి మండల విద్యుత్ శాఖ ఏఈ శశిభూషణరావు కొత్తగా విద్యుత్ లైన్ వేసేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి, సిబ్బందిచే సత్వరమే పనులు చేపట్టించారు. దీంతో బీచ్ నుంచి ఆలయం వరకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ విద్యుత్ సౌకర్యాలతో భక్తులు, స్థానిక ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యాలు మరింత మెరుగవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, మేఘవరం నీటి సంఘం ఉపాధ్యక్షులు మేరుగు నూకయ్య, మాజీ సర్పంచ్ సూరాడ కోర్లయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌ను కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, జనవరి 21 ప్రభాతవార్త :

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌ను దేశ రాజధాని న్యూడిల్లీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ పాలన పనితీరు, భారతీయ జనతా పార్టీ బలోపేతం వంటి అంశాలను కేంద్ర మంత్రి వద్ద ఎమ్మెల్యే ప్రస్తావించారు. శాసనసభ ఎన్నికల సమయంలో ప్రచారానికి ఎచ్చెర్ల నియోజకవర్గం రావాల్సి ఉన్నప్పటికీ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పర్యటన రద్దు కాబడినదనే విషయాన్ని ఎమ్మెల్యే మంత్రి రాజనాథ్ సింగ్ దృష్టికి తీసుకు వెళ్లగా, స్పందించిన రక్షణశాఖ మంత్రి వచ్చే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ఎచ్చెర్ల నియోజకవర్గం వస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ..డివిఎంసి మెంబర్ ధనుంజయరావు




ఆముదలవలస, జనవరి 21, (ప్రభాతవార్త)

పెరుగుతున్న సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి, కొందరు వ్యక్తులు సాగిస్తున్న సైబర్ నేరాలపై, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ టీ.ధనుంజయరావు కోరారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీస్ శాఖ శక్తి టీం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ధనుంజరరావు మాట్లాడుతూ సైబర్ నేరాల్లో సామాన్య వ్యక్తులతో పాటు, విద్యావంతులు, మేధావులు సైతం బలైపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కొందరు బాధితులు డబ్బు సులువుగా సంపాదించాలనే దురాశతో, లేనిపోని యాప్‌లు డౌన్లోడ్ చేసుకొని, నేరగాళ్ళ ఉచ్చులో పడుతున్నారని అన్నారు. దురాశలకు లోనై, చివరికి తమకు ఉన్న కష్టార్జితం ఆర్జించిన సర్వహస్తులు కోల్పోతూ కొందరు వీధిన పడుతుండగా, మరికొందరు ఆత్మహత్యలకు గురవుతున్నారని వివరించారు. ఇటువంటి సైబర్ నేరాలను, పోలీస్ శాఖ అరికట్టాలంటే ప్రజల సహకారం, అవగాహన, ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో, శక్తి టీం, హెచ్ సి టి.అమ్మాజీ మాట్లాడుతూ సమాజంలో ఆకతాయిలను అసాంఘిక శక్తులను అరికట్టడమే శక్తి టీమ్ ప్రధాన ఉద్దేశమని ఆమె అన్నారు. ఆడబిడ్డల భద్రత కోసం చట్టాలపై అవగాహన కల్పించడం, శక్తి టీం లక్ష్యమని అమ్మాజీ పేర్కొన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం, రూపుదిద్దుకున్న శక్తి యాప్‌ను ప్రతి మహిళ డౌన్లోడ్ చేసుకుని ఆపదలో ఉన్న సమయాల్లో ఎస్.ఓ.ఎస్, బటన్ నొక్కాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, యువత. పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జి సంఘాలు మరింత బోలోపేతం కావాలి



వీరఘట్టం, జనవరి 21 ప్రభాతవార్త :

ఎస్ హెచ్ జి సంఘాలు మరింత బలోపేతం కావాలని, ఆ దిశలోనే సంఘ సభ్యులంతా కృషి చేయాలని డిపిఎంఐబి సిహెచ్ రామ్మోహన్ రావు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ నారి, సి ఆర్ పిలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ఎస్ హెచ్ జిలు బలోపేతమే తమ ముందున్న లక్ష్యమన్నారు. పుస్తక నిర్వహణ, కార్యక్రమం నిర్వహణ సంఘం సభ్యులకు జీవనోపాదులు సర్వే మరియు ఇతర అంశాలపై శిక్షణను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏజియం కామరాజు, మండల మహిళా సమైక్య అధ్యక్షులు కె.లలిత కుమారి, ఏపీఎం కె.రాముతో పాటు సీసీలు ఈ నారి సీఆర్పీలు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో బాలికలకు రక్షణ ..మహిళా ఏఎస్ఐ ఝూన్సీ భాయ్



వీరఘట్టం, జనవరి 21 ప్రభాతవార్త :

శక్తి యాప్‌తో బాలికలకు రక్షణ లభిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళ ఏఎస్ఐ జి.ఝూన్సీ భాయ్ అన్నారు. మంగళవారం శక్తి టీం ఆధ్వర్యంలో పాలకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని ఆమె అన్నారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 181, సైబర్ క్రైమ్ కొరకు 1930, మాదకద్రవ్యాలు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, కానిస్టేబుల్స్, శోభారాణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం..రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 21 (ప్రభాతవార్త):

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలోగల నిమ్మాడ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డీవో కష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ పారశెల్లి అనిల్



పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త:

మండలంలోని కొరసవాడ పశు చికిత్సాలయం పరిధిలో గల సీతారాంపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. మేలైన పశు యాజమాన్య పద్ధతులను డాక్టర్ అనిల్ పాడి రైతులకు వివరించారు. ఆరోగ్య శిబిరంలో దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పాడి పశువులకు చూడి పరీక్షలతో పాటు అనారోగ్య పశువులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మాన కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మక్క రామారావు, పాడి రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈనారీ, ఎల్హెచ్ సిఆర్పి శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పేద మహిళల అవసరాలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాల అనుసంధానం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబం, సమాజ అభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ అభివృద్ధి చెందాలనే ప్రభుత్వ లక్ష్య సాధనకు ఈనారీ, సిఆర్పి వ్యవస్థ కీలకమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

**Case No.: OA 1192/2025**

Summons under sub-section(4) of section 19 of the Act, read with sub-rule (2A) of the Debt Recovery Tribunal (Procedure) Rule, 1993.

Between :

Canara Bank, Goppili Branch, Srikakulam District being Reptd. by it' Manager ... Applicant Bank

And :

1. M/s. SAI KIRAN PET MOULDING reptd. by it's Prop : Tankala Sai Kiran
2. Sri Tankala Sai Kiran ... Defendants

**SUMMONS BY PAPER PUBLICATION**

Defendant No.1 : M/s SAI KIRAN PET MOULDING reptd. by it's Prop: Tankala Sai Kiran, D No.1-1A, Sy No.4/16, Main Street, Mandasa Village, Mandasa Mandal, Srikakulam District-532242.

Defendant No.2 : Sri Tankala Sai Kiran son of T. Sankara Rao, D No.2-2-334/C, Soodhi Konda, Palasa, Srikakulam District-532221.

WHEREAS, O.A 1192/2025 is listed before Hon'ble Presiding Officer/ Registrar on 02/02/2026.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.23,82,552/- (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days o the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of propeties or assets other than properties and assets specified by the applicant ünder serial number 3A of the original applications;
(iii) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iii) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(iv) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/ Registrar on 02-02-2026 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 06/01/2026

Signature of the Officer
Authorized to issue summons

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
పలాస బ్రాంచ్, డి.నెం.15-2-167/9, కె.టి.రోడ్డు, పలాస-532222, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, పలాస బ్రాంచ్** తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **పలాస బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, పలాస బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధి వార్త (తెలుగు)లో మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినలములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాదీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీతల వివరములు :** మెస్సర్స్ శ్రీ వారాహి బేవరేజస్ (ఋణగ్రహీత) ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్: **శ్రీ మర్రి వెంకటేష్** , తండ్రి: రాజేశ్వరరావు, సర్వే నెం.143/1ఎ, ఎన్‌హెచ్ 16 హైవే ఎదురుగా, రామకృష్ణాపురం గ్రామం, గురుదాస్‌పురం. **శ్రీ పొట్నూరు వెంకటరావు (హామీదారు),** తండ్రి: పొట్నూరు కూర్మస్వామి, నివాసం: 3-1-91, పద్మనాభపురం, పలాస, కాశీబుగ్గ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532222. **శ్రీ మర్రి వెంకటేష్** , తండ్రి: రాజేశ్వరరావు, డి.నెం.10-2111, ఆలీ వీధి, పోలీస్ స్టేషన్ దగ్గర, పలాస, శ్రీకాకుళం జిల్లా-532222
**(Working capital - 50340500001885, Term Loan - 50340600008616)**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 06-05-2025 | 18-09-2025 | 25-09-2025 | 30-10-2025 |

**చెల్లించవలసిన మొత్తం: తేది.24.05.2025** నాటికి **రూ.33,18,754.69/-** (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.25-05-2025** నుండి వడ్డీ మరియు ఛార్జీలతో సహా. **(ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును).**

**స్థిరాస్తి వివరములు:**

షెడ్యూల్-ఎ: శ్రీకాకుకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్, కాశీబుగ్గ మునిసిపాలిటీ, నారాయణపురం, పద్మనాభపురం గ్రామం, రెండవ వార్డు, సర్వే నెం.405/10లోని 150 చ॥గ॥లు లేదా 126.00 చ॥మీ॥ల విస్తీర్ణంలో సమీప డోర్ నెం.2-1-120తో గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **కొలతలు: తూర్పు నుండి పడమర :** 22.5 అ॥లు లేదా 6.86 మీ॥లు **ఉత్తరం నుండి దక్షిణం :** 60 అ॥లు లేదా 18.30 మీ॥లు. మొత్తం విస్తీర్ణం 150.00 చ॥అ॥లు లేదా 126 చ॥మీ॥లు. **ఆస్తికి హద్దులు: తూర్పు :** సాసనపురి షర్మిలాదేవి గారి స్థలం, **దక్షిణం :** 15 అ॥ల రోడ్డు, **పడమర :** నా స్థలం కొలతలు 22.5*60 అ॥లు, **ఉత్తరం:** వల్లభ నారాయణ పాత్రో గారి స్థలం. **సేల్ డీడ్ నెం.487/2019, తేది: 11-12-2019** ప్రకారం **శ్రీ పొట్నూరు వెంకటరావు, తండ్రి: పొట్నూరు కూర్మస్వామి (హామీదారు)** గారికి చెందినది.

**తేది : 30-10-2025** **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : పలాస **బ్యాంక్ ఆఫ్ బరోడా, పలాస బ్రాంచ్**

# సముద్ర గర్భంలో భరతనాట్యం..



'పిట్ట కొంచెం కూత ఘనం' అన్నట్లుగా తమ వయసుకు మించిన చేస్తూ సమాజంలో స్ఫూర్తి నింపు తున్నారు కొందరు చిన్నారులు. చెన్నైకి చెందిన 11 ఏళ్ల ఆ కూడా ఇదే కోవకు చెందుతుంది. పర్యావరణ ప్రేమికు రాలైన తను.. చిన్న వయసు సముద్ర పరిరక్షణపై దృష్టి పెట్టింది. సముద్రాల్ని, అందులో జీవించే జలచరాల్ని కాల నుండి కాపాడేందుకు తన వంతుగా కృషి చేస్తోంది. ఈ కోరికనే ఇటీవలే మరో ప్రయత్నం చేసి చిన్నారి. ప్లాస్టిక్ భూతం సముద్ర జీవజాలంపై ఎలాంటి దుష్ప్రభావ చూపుతుందో తెలియజేసేలా సముద్ర గర్భం అడుగున భరత నాట్యం చేసింది. ఈ నృత్యంలో భాగంగా తన భంగిమలతో స్ఫూర్తిదాయక సందేశమిచ్చిన ఆరాధన డ్యాన్స్ వీడియో ప్రస్తతం నెట్టింట్లో వైరలవుతోంది. కాలుష్యం నుంచి ఈ భూమిని కాపాడేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నారు కొందరు ఎకోలవర్స్, తమ మాటలు, చేతలు, ప్రయత్నాలతో అందరిలో స్ఫూర్తి నింపుతున్నారు. వీళ్లలో కొన్ని లిటిల్ వారియర్స్ కూడా ఉన్నారు. 11 ఏళ్ల ఆరాధన కూడా తనదైన సముద్ర పరిరక్షణకు కృషి చేస్తోంది.

**నాన్న స్ఫూర్తితో..** ఆరాధన తండ్రి అరవింద్ వృత్తి రీత్యా స్కూబా డైవింగ్ ఇన్‌స్ట్రక్టర్. తన తండ్రిని చూస్తూ పెరిగిన ఈ చిన్నారి సముద్రాలు, అందులో దాగున్న రహస్యాలు, అందాలు, జలచరాల గురించి తెలుసుకోవాలన్న మక్కువ కలిగింది. ఇలా తన కూతురిలో ఉన్న ఆసక్తిని గుర్తించిన అరవింద్.. తనని ఈ దిశగా ప్రోత్సహించాడు. అలా ఐదేళ్ల వయసులోనే స్కూబా డైవింగ్ నేర్చుకుంది చిన్నారి. పిఎడిఐ జూనియర్ ఓపెన్ వాటర్ డ్రైవర్ కోర్సు పూర్తి చేసి...ప్రపంచంలోనే ఈ సర్టిఫికేషన్ పొందిన అతి పిన్న వయస్కుల్లో ఒకరిగా ఘనత సాధించింది. ప్రస్తుతం ఒవైపు చదువుకుంటూనే.. మరోవైపు తన తండ్రితో కలిసి సముద్ర పరిరక్షణకు కృషి చేస్తోంది మెరైన్ లవర్. ఈ కోరనే నదులు, సముద్రాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను వేరు



చేస్తూ.. వాటి వల్ల కలిగే ముప్పు నుంచి జలచరాల్ని కాపాడుతోంది. 'నదులు, సముద్రాల వద్దకు వెళ్లిన ప్రతిసారీ అక్కడి కాలుష్యాన్ని చూసి నా మనసు చలించిపోతుంది. చాలామంది నిరక్ష్యంతో పడేసే బాటిల్ క్యాప్స్, స్ట్రాలు, ర్యాపర్స్.. ఇవన్నీ తీరానికి కొట్టుకొచ్చి అక్కడి అందాలను నాశనం చేస్తున్నాయి. ఇక బరువైన ప్లాస్టిక్ వ్యర్థాలైతే సముద్ర గర్భంలోకి చేరుకొని అక్కడి జీవజాల మనుగడకే ముప్పు తెచ్చి పెడుతున్నాయి. ఈ కాలుష్యాన్ని తగ్గించడానికే మా నాన్నతో కలిసి నదులు, సముద్రాలను శుభ్రం చేస్తున్నా.. అంటోన్న ఆరాధన.. ఇప్పటి వరకు దాదాపు ఏడు వేల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాల నుంచి సేకరించింది. □

# విటమిన్ల లోపంతో కూడా డిప్రెషన్ వస్తుంది..

వ్యధ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : నేను మానసికంగా కృంగిపోయాను. భయం, ఆందోళన, వ్యాకులతతో సతమతం అవుతున్నాను. నిరాశ, నిస్పృహ వెంటాడుతోంది. అప్పుడప్పుడు ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నాయి. ఇవన్నీ డిప్రెషన్ లక్షణాలు కాబట్టి సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టును కలవమని కొందరు సలహా ఇచ్చారు. ఇటీవల మరొక సమస్య కోసం డాక్టర్ వద్దకు వెళ్లినపుడు విటమిన్ల లోపం వల్ల డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయని మాత్రలు రాసిచ్చారు. అలాగే రోజూ కనీసం అర్ధగంట అయినా ఎండలో వాకింగ్ చేయమన్నారు. నా వయస్సు 35 ఏళ్ళు, నేను డిగ్రీ చదివాను. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మా వారు స్వంతంగా వ్యాపారం చేస్తున్నారు. డిప్రెషన్ అంటే మానసిక సమస్య కదా, దీనికి విటమిన్ల లోపానికి సంబంధం ఉందా అన్న విషయం తెలుపగలరు.

**- ఒక సోదరి, నెల్లూరు**



జవాబు : అమ్మా , మీరు మనసు విప్పి చెప్పారు కాబట్టి ధైర్యంగా ఉన్నారని భావించాలి. మీ బాధ నిజమైనది, మీరు ఊహించుకన్నది కాదు. విటమిన్ల లోపంతో డిప్రెషన్ ఖచ్చితంగా రావచ్చు. డిప్రెషన్ అనేది కేవలం 'మనసు బలహీనత' మాత్రమే కాదు. అది మెదడులో జరిగే రసాయన ( న్యూరో ట్రాన్స్మిటర్ల అసమతుల్యత) మార్పు వల్ల కూడా ఏర్పడుతుంది. ఈ రసాయనాలు సరిగ్గా పనిచేయాలంటే కొన్ని విటమిన్లు, ఖనిజాలు తప్పనిసరి. మెదడుకు ముఖ్యమైన విటమిన్లలో విటమిన్ డి ఒకటి. ఇది లోపిస్తే డిప్రెషన్‌భయం, ఆందోళన, నిస్సత్తువ, జీవితంపై ఆసక్తి తగ్గడం జరుగుతుంది. ఇక విటమిన్ బి 12 లోపిస్తే నిరాశ, ఏడుపు ఎక్కువగా రావడం ఆలోచనలు గందర గోళంగా మారడం ఆత్మహత్య ఆలోచనలు కూడా రావచ్చు. అయితే చాలామందిలో ఇది నిశ్శబ్దంగా తగ్గిపోతుంది. విటమిన్ బి 6 మరియు ఫోలేట్ మెదడులోని సెరటోనిన్, డోపమిన్ వంటి "హ్యాపీ కెమికల్స్" తయారీలో అవసరం. ఇవి లోపిస్తే ఆనందం తగ్గిపోతుంది, ఎప్పుడూ ఏదో భారంగా అనిపిస్తుంది. ఐరన్ (హీమోగ్లోబిన్) తక్కువైతే అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెదడుకు ఆక్సిజన్ తగ్గడం జరుగుతుంది. దీని వల్ల కూడా డిప్రెషన్ లక్షణాలు వస్తాయి. విటమిన్ లోపం వల్ల వచ్చే డిప్రెషన్ లక్షణాలు చాలా సాధారణం. అయితే పిచ్చి, మానసిక బలహీనత, జీవిత వైఫల్యం కాదు. శరీరంలో ఏర్పడిన లోపం మాత్రమే. అందుకే డాక్టర్ మీకు విటమిన్ మాత్రలు ఇచ్చారు. ఎండలో నడవ మన్నాడు. ఇవన్నీ మెదడు రసాయనాలను తిరిగి సమతుల్యం చేయడానికి ఉపయోగ పడుతాయి. సాధారణంగా, నాలుగు నుంచి ఎనిమిది వారాల్లో చాలా మందిలో ఈ లక్షణాలు తగ్గుతాయి. అప్పుడప్పుడు ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నందున జాగ్రత్త అవసరం. మీ డాక్టర్ అనుమతితో ఒక సారి సైకియాట్రిస్టును కలవండి. విటమిన్ లోపం వల్ల వచ్చినా కూడా ఈ ఆలోచనలను తేలికగా తీసుకోకూడదు. □

# మత సహనం- మార్పిడి



సాయిబాబా సర్వమతలను ఆదరించాడు. ఏ ఒక్క మతాన్ని తిరస్కరించలేదు. అంటే అన్ని మతాలవారు సహనంతో జీవించాలని సాయి తన జీవితమవంతా తెల్పటానికి ప్రయత్నించాడు సాయిబాబా వద్దకు బడే బాబా అనే ముస్లిం వస్తుండేవాడు. ఆ బడే బాబా ఒక హిందువును మహమ్మదీయ మతంలోకి మార్చాడు. ఆ వ్యక్తికి ఇబ్రహీం అనే పేరు పెట్టాడు. సాయి వద్దకు ఇబ్రహీంను తెచ్చి విషయం చెప్పాడు. సాయి ఇబ్రహీం చెంపపై కొట్టి ' నీ తండ్రిని మార్చుకున్నావా?' అని అడిగాను. ఈ సంఘటనతో సాయి మత మార్పిడిని ఖండించారని తెలుస్తుంది. వామన్ ప్రాణ్ గోవింద్ పటేల్ మొదటిసారిగా షిరిడీకి వచ్చాడు. వామన్‌కు కాంతిలాల్ అనే స్నేహితుడుండే వాడు. వామన్‌కు, కాంతిలాల్‌కు చక్కటి అందమైన బైబిల్ గ్రంథాలను క్రైస్తవ మిషనరీ బహూకరించింది. వామన్ ప్రాణ్ గోవింద్ మొదటిసారి షరిడీకి వచ్చాడు. ఆ సమయంలో మిషనరీ వాళ్ళు కాంతిలాల్‌ను వలలో వేసి మతం మారినపడి చేశారు. ఈ సంగతి వామన్ ప్రాణ్ గోవిందకు షిరిడీలో ఉండగానే తెలిసింది. షిరిడీ నుండి వెళ్ళి తరువాత కాంతాల్‌ను కలిశాడు వామన్. ఏం చూసి నీవు బాప్టిజం స్వీకరించావు? స్వధర్మంలో ఏ లోపం కనిపించింది? అలాగేవారి క్రిస్టియన్ ధర్మంలో ఎక్కువ ఏం కనిపించింది? అని వామన్ ప్రశ్నించాడు. ఇంకా శ్రేయాన్ స్వధర్మో నిగుణం: పర ధర్మాత్స్వనుష్టితాత్ స్వధర్మే నిధనం శ్రేయః వర ధర్మో భయావహః భగవద్గీత 3అ-35 అ శ్లో. భావార్థం: మంచి పద్ధతులతో ఆచారణలోనికి తీసుకు వచ్చిన పరధర్మం కన్నా గుణము లేనిదైననూ మన ధర్మం అత్యంత ఉన్నతమైనది. స్వధర్మంలో మరణం సంభవించిననూ మేలే. ఇతరుల ధర్మం భయానకమైనది. ఆచరణకు అనుచిత మైనది. ఇలాటి మతమార్పిడికి విరుద్ధం అని కూడా వామన్ చెప్పాడు కాంతిలాల్‌తో. కాంతిలాల్ 'మన ధర్మంలో ఇలాంటి గ్రంథం ఉందని నాకు తెలియదు' అన్నాడు. వామన్‌కు పరిస్థితి అర్థమైంది. యువకులకు కృష్ణుడు ప్రసాదించిన భగవద్గీత లాంటి అమూల్యమైన గ్రంథాలను గూర్చి తెలియకపోవటం వలననే వేరే దారి తొక్కుతున్నారు అనిపించింది. ఈ విషయాన్నే సాయి వామన్‌కు తెలిపారు. జూలై 17, 1959నాడు (ఆసిత్వ విషయాలలో) భగవద్గీతలోని కొన్ని మౌనిక సిద్ధాంతాలను యువకులకు తెలియచేస్తే వారి అజ్ఞానం నశిస్తుందని సాయి తన అంతరీక్ష వాణి ద్వారా 'పార్థా' అని సంబోధించి గూఢంగా తెలిపినట్లు గ్రహించాడు. గీతా తత్వాన్ని అందరికి అర్థమయ్యేలాగా తెలిపాలి.

**- యం.పి.సాయినాథ్**

# నిద్ర ఎక్కువైనా సమస్యే...



అతి అనర్థదాయకం! అంటుంటారు. నిద్రకూ ఇది వర్తిస్తుంది. ఆరోగ్య దాయకమే కదా అని గంటల తరబడి నిద్ర పోతే.. లేనిపోని అనారోగ్యాల బారిన పడక తప్పదంటు న్నారు నిపుణులు. అందుకే వయసును బట్టి తగిన నిద్ర సమయాల్ని పాటిస్తే ఎన్నో అనర్థాలకు అడ్డుకట్ట వేయచ్చుంటున్నారు. మరి, అతిగా నిద్ర పోవడం వల్ల తలెత్తే కొన్ని సమస్యలేంటో తెలుసుకుందాం..

**నిద్ర ఎక్కువైతే..** సాధారణంగా పెద్ద వారికి రాత్రుళ్ల ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. అయితే కొంత సమయం దొరికిందనో, ఎక్కువసేపు నిద్రపోవడం మంచిదన్న ఉద్దేశంతో తొమ్మిది గంటలకు మించి మరీ నిద్రపోతుంటారు.

దీనివల్ల నిద్ర సమయాలు ఏర్పడటంతో పాటు కొంతమందికి తలనొప్పి కూడా వస్తుందని నిపుణులు అంటు న్నారు. అంతేకాదు.. ఇలా ఎక్కువ సమయం నిద్ర పోవడం వల్ల పగలు నిద్ర రాదనుకుంటారు చాలామంది. కానీ ఇ దీనివల్ల కునికి పాట్లు తప్ప వంటున్నారు. అతి నిద్ర కొన్ని రకాల అనారోగ్యాలకు దారితీస్తుందని పలు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. ◷ మన శరీరం చక్కెరను విచ్ఛిన్నం చేసి శక్తిగా మార్చుతుంది. అయితే అతిగా నిద్ర పోవడం వల్ల ఈ వ్యవస్థ గాడి తప్పుతుందట. ఫలితంగా టైప్2 మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది. ◷ అతిగా నిద్రపోయే వారిలో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు పెరుగుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతు న్నాయి. ◷ సుఖ నిద్ర వల్ల ఒత్తిళ్లు, ఆందోళనలు దరిచేరవు అన్న విషయం తెలిసిందే! అలాగని గంటల తరబడి నిద్ర కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల కూడా పలు మానసిక అనారోగ్యాలు తప్పవంటున్నారు.

# టీ కంటే బ్లాక్ కాఫీ మేలు

మనలో ఎక్కువమందిమి కాఫీ కంటే టీ తాగటానికే ఇష్టపడతాం. చాయ్ మన జీవితంలో ఓ భాగమైపోయింది. పొద్దున్నే రెండు గుటకలు పడితేనే హాయిగా ఉంటుంది. ఇక అక్కణ్ణించీ చిన్న చిన్న విరామాలతో రోజులో ఎన్ని కప్పులు సేవిస్తామో లెక్కే ఉండదు. నిజానికి టీ కంటే బ్లాక్ కాఫీ మంచిదని సర్వేలు ఉన్నాయి. తరచుగా బ్లాక్ కాఫీ తాగటం వల్ల ఎన్ని ప్రయోజనాలంటే.



□ కాఫీలో వేసే పాలు, పంచదారలు హానిచేస్తాయి. పౌడర్ కూడా ఎక్కువ పడుతుంది. బ్లాక్ కాఫీ అలా కాదు. చిటికెడు పొడి వేస్తే సరిపోతుంది. ఆ రుచి వాసనా హుషారునూ తేటదనాన్నీ ఇస్తాయి. □ కాఫీ తాగటం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. □.నరాల వ్యవస్థ సవ్యంగా ఉంటుంది. □ ఐదుమేష ఏకాగ్రత నిలుస్తుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. సమస్యలను పరిష్కరించే చురుకుదనం, నైపుణ్యం అలవడతాయి. □. కొలెస్ట్రాల్ స్థాయి పెరగదు. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. □ వ్యాయామం చేసేముందు ఒ కప్పు కప్పు కాఫీ తాగితే.. నీరసం అనేది లేకుండా శక్తి, ఉత్సాహం కలుగుతాయి. □

# కిస్‌మిస్ చట్నీ



దోస, బీర, గోంగూర, టొమాటో.. ఇలా రోటి పచ్చళ్లు చాలానే చేస్తాం.. డ్రైఫ్రూట్స్ను మాత్రం ఎందుకు వదలాలని.. కిస్మిస్తోనూ చట్నీ చేస్తున్నారు. చిత్రంగా ఉంది కదూ! తీపి, పులుపూ, మాటలతో ప్రత్యేకంగా ఉంటుందీ పచ్చడి... కిస్ మిస్ చట్నీ కోసం.. గింజల్లేని నల్ల కిస్ మిస్ అర కప్పు, ఉప్పు రుచికి సరిపోతుంది, బెల్లంపొడిటేబుల్ స్పూన్, పుదీనా పౌడర్ స్పూన్, నిమ్మకాయ ఒకటి, జీలకర్ర, సోంపూ, ఆమూర్, మిరియాల పొడర్లు అర స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. నల్ల ద్రాక్షలో పావు కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. చల్లారాక మిక్సీజార్లో వేయాలి. పావు కప్పు నీళ్ళ, బెల్లంపొడి, ఉప్పు, జీలకర్ర, సాంపూ, ఆమూర్, పుదీనా, మిరియాల పొడర్లు జతచేసి గ్రైండ్ చేయాలి. అందులో నిమ్మరసం జోడించాలి. ఇది శాండ్విచ్లోకి ఎంతో బాగుంటుంది. ఈ చట్నీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే వారం రోజులు నిలవనుంది. □

# 'ది స్టోరీటెల్లర్ యూనివర్స్' ఫిల్మ్ ఫెస్టివల్ విజయవంతం



భారతీయ మూలాలు కలిగిన ప్రముఖ ఫిల్మ్‌మేకర్, నటుడు, నిర్మాత వెంకట్ సాయి గుండా న్యూయార్క్ నగరంలో 'ది స్టోరీటెల్లర్ యూనివర్స్' అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌ను విజయవంతంగా ప్రారంభిం చారు. ఈ బూటిక్ ఫెస్టివల్ స్వతంత్ర కథకులకు ప్రపంచ వేదికగా నిలిచింది. కరీంనగర్ (తెలంగాణ)కు చెందిన వెంకట్ సాయి గుండా, తన ఫీచర్ ఫిల్మ్ ఖిది డిజర్వింగ్‌ఖితో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. ఇది 25కి పైగా ఫెస్టివల్స్‌లో స్క్రీనింగ్ అయి, అనేక అవార్డులు సాధించింది. ఇప్పుడు ఫెస్టివల్ డైరెక్టర్‌గా, స్వతంత్ర సినిమాలకు మద్దతు ఇచ్చేలా ఈ వేదికను ఏర్పాటు చేశారు. జనవరి 10,11, 2026న న్యూయార్క్‌లో జరిగిన తొలి ఎడిషన్‌లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఫిల్మ్‌మేకర్లు, కళాకారులు హాజరయ్యారు. వ్యాపారం కంటే భావోద్వేగాలు, నిజాయితీ, మానవీయ కథలపై దృష్టి సారించిన ఈ ఫెస్టివల్ అద్భుతంగా నిర్వహించబడింది. ఫెస్టివల్‌ను జగ్గీ అరోరా, జేడీ బ్రూక్‌షైర్, మహేశ్వరపాండియన్ సర్వణన్, తరుణ్ దేగల, తిరుమలేష్ గుండ్రాత్, ప్రత్యూష వుడతలతో కూడిన టీమ్ సహకారంతో నిర్వహించింది. క్రియేటర్‌ఫస్ట్ ఆలోచనతో, ధైర్యమైన, వ్యక్తిగత కథలకు ప్రాధాన్యత ఇచ్చింది."సినిమా చేయడం ఎంత కష్టమో నాకు తెలుసు. ఫిల్మ్‌మేకర్లకు మద్దతు ఇవ్వడం, వారి కథలను ప్రపంచానికి చేర్చడమే లక్ష్యం," అని వెంకట్ సాయి గుండా తెలిపారు.


# గురుడోంగ్మార్ సరస్సు వద్ద తొలి భారతీయ సినిమా 'మరొక్కసారి'

సీకే ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి. చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తోన్న ఫీల్ గుడ్ రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్ మరొక్కసారి. నితిన్ లింగుట్ల రచన, దర్శతక్వంలో సినిమా రూపొందు తోంది. నరేష్ అగస్త్య, సంజనా సారథి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. దక్షిణాది భాషల్లో సినిమాను రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. రొటీన్ సినిమా మేకింగ్ సరిహద్దులను దాటి మరొక్కసారి మేకర్స్ ఈ సినిమాను ఛాలెంజింగ్‌గా రూపొందించారు. రిచ్ విజువల్స్ లొకేషన్స్‌లో బలమైన ఎమోషన్స్‌ను సన్నివేశాల్లో చూపించ టానికి డిఫరెంట్ లొకేషన్స్‌లో సినిమాను చిత్రీకరించారు. కేరళలోని సహజ సిద్ధమైన ప్రకృతి అందాల నడుమ ఈ సినిమాను చిత్రీకరించారు. సముద్ర మట్టానికి సుమారు 5,430 మీటర్లు (17,800 అడుగులు) ఎత్తులో ఉన్న గురుడోంగ్మార్ సరస్సు ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సరస్సులలో ఒకటి. ఈ సరస్సు వద్ద చిత్రీకరించిన మొదటి భారతీయ సినిమాగా 'మరొక్కసారి' నిలిచింది.



# తెర

# 'చైనా పీస్' నుంచి 'భగ భగ' సాంగ్ రిలీజ్



'చైనా పీస్' నుంచి పవర్ ఫుల్ 'భగ భగ' సాంగ్ రిలీజ్ నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా ఖిచైనా పీస్‌ఖి. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్ ,హ్యూమర్ ఎలిమెంట్స్ తో టీజర్ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి భగ భగ సాంగ్ రిలీజ్ చేశారు. కంపోజర్ కార్తిక్ దేశభక్తి రగిలించేలా ఈ పాటని స్వపరిచారు. కాల భైరవ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్ ని నెక్స్ట లెవల్ కి తీసుకెళ్ళింది. తన పదాలని ఆయుధాలుగా మార్చి రెహమాన్ రాసిన లిరిక్స్ అందరినీ హత్తుకున్నాయి. ఈ చిత్రానికి సురేష్ రగుతు కెమరామ్యాన్. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. ఫిబ్రవరి చివర్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఓం శాంతి శాంతి శాంతిః' కమర్షియల్ ఎంటర్‌టైనర్: - ఎఆర్ సజీవ్



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

**మీ నేపథ్యం గురించి?**
మాది వెస్ట్ గోదావరి, నిడదవోలు. డైరెక్టర్ సంకల్ప్, నందకిషోర్ దగ్గర పని చేశాను. అలాగే స్టాండ్ ఆఫ్ రాహుల్ సినిమాకి అసోసియేట్‌గా వర్క్ చేశాను. చాలామంది దర్శకులతో రైటింగ్ టీంలో వర్క్ చేశాను. నాకు డైరెక్టర్ కావాలనే స్ఫూర్తినిచ్చింది వివి వినాయక్.

**తరుణ్ గారు ఆల్రెడీ పాపులర్ డైరెక్టర్ ఆయన్ని డైరెక్ట్ చేసినప్పుడు ఆయన ఇచ్చిన సపోర్ట్ ఏమిటి?**
ఆయన చాలా మోరల్ సపోర్ట్ చేశారు. ఆయన దగ్గరే అసిస్టెంట్‌గా జాయిన్ అవ్వాలిఅనుకున్నాను. అలాంటిది ఆయన్ని డైరెక్ట్ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది. ఫస్ట్ డే షూట్ కాస్త టెన్షన్ పడ్డాను. తరుణ్ గారు ఈ సినిమాలో గోదారి యాస మాట్లాడడానికి చాలా ప్రిపేర్ అయ్యారు.

**మ్యూజిక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు ?**
ఒరిజినల్ నుంచి ఒక్క ట్రాక్ కూడా వాడుకోలేదు. కంప్లీట్ గా కొత్త మ్యూజిక్ చేయడం జరిగింది. ఇది కంప్లీట్ గా కమర్షియల్ సినిమా. ఇవివి సత్యనారాయణ గారి సినిమాల్లో భార్యాభర్తల మధ్య ఉండే ఎంటర్టైన్మెంట్ ఎమోషన్ ఏ విధంగా రన్ అవుతుందో ఈ సినిమాలో కూడా అంత చక్కని వినోదం కుదిరింది.

**ఇండస్ట్రీలో ఈ సినిమా ఎవరు చూశారు?**
సురేష్ బాబు గారు చూశారు. అలాగే తరుణ్ అన్న ఫ్రెండ్స్ అందరు చూశారు. అన్ని వైపుల నుంచి చాలా మంచి పాజిటివ్ రిపోర్ట్స్ వచ్చాయి.


**నెక్స్ట్ చేయబోయే కథల గురించి?**
కొన్ని కథలు సిద్ధంగా ఉన్నాయి. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాటి గురించి ప్రయత్నించాలి. నాకు మంచి డ్రామా ఉన్న కథలు చేయడం ఇష్టం.

# 'జెట్లీ' ఫైనల్ షెడ్యూల్ ప్రారంభం



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా ఖిజెట్లీఖితో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. తాజాగా ఫైనల్ షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించారుఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్, గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. మత్తు వలదరా వెనుక ఉన్న మెయిన్ టీం ఈ సినిమాకు పని చేస్తున్నారు. మ్యూజిక్ కాల భైరవ, సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్ నార్ని శ్రీనివాస్ తో కలిసి రితేష్ రానా మరోసారి యూనిక్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేశారు. రితేష్ రాణా స్టైల్, సిగ్నేచర్ హ్యూమర్‌తో పాటు హైఎనర్జీ యాక్షన్ మేళవించిన జెట్లీ ఫన్‌ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.

# హారర్ మూవీ 'హనీ' టీజర్ రిలీజ్



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. వీజుతి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. వెన్నులో వణుకు పుట్టించేలా వున్న టీజర్ సినిమాపై అమాంతం ఆసక్తిని పెంచింది. దర్శకుడు కరుణ కుమార్ ఇప్పటివరకు ఎన్నడూ చూడని కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడనే సంకేతాలు టీజర్‌లో బలంగా వినిపిస్తు న్నాయి. హారర్‌ను కేవలం భయపెట్టే అంశంగా కాకుండా ఊహకు అతీతంగా ప్రజెంట్ చేస్తున్న విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ 'ఏదో పెద్ద రహస్యం దాగుంది" అన్న ఫీలింగ్ కలుగుతుంది.

# ప్రేమికుల దినోత్సవం కానుకగా 'నిలవే'



POV ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి కే వెన్నం నిర్మాతలుగా, సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కే వెన్నంతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం నిలవే. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ప్రకటించారు. బిగ్గెస్ట్ మ్యూజికల్ లవ్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం, భావోద్వేగాలతో పాటు కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందినట్టు చిత్ర బృందం వెల్లడించింది. ఈ చిత్రంలో సౌమిత్ పోలాడి, శ్రేయాసి సేన్ జంటగా నటించగా హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గొల్లపూడి, అనాల సుశ్మిత తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. విభిన్నమైన పాత్రలతో ప్రతి నటుడు తనదైన ముద్ర వేయనున్నారని దర్శక నిర్మాతలు తెలియజేశారు. ఈ సినిమాకు కళ్యాణ్ నాయక్ సంగీతం అందించగా, దిలీప్ కే కుమార్ సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఎమ్‌వి.ఎస్. భరద్వాజ్ రాసిన పాటలకు కోటి అదనపు లిరిక్స్ అందించారు. సత్య.జి ఎడిటింగ్‌తో సినిమా మరింత ఆసక్తికరంగా రూపుదిద్దుకుంది. ప్రొడక్షన్ డిజైనర్స్‌గా కట్ట శివరామ కృష్ణ, జియా ఘోష్ పనిచేయగా, నూరా సయ్యద్ అదనపు ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరించారు.

22-01pg10.qxd:22-01pg10.qxd 1/1/02 6:08 AM Page 1



ఆట

## టాటా స్టీల్ చెస్: ప్రజ్ఞానందతో గుకేశ్ డ్రా



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026, రౌండ్ 4లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానానంద మధ్య మ్యాచ్ డ్రా అయింది. అలాగే భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ కూడా నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరిపై డ్రాతో సరిపెట్టుకున్నాడు. గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞాన్ నాల్గవ రౌండ్‌లో తన రెండో డ్రాను స్వదేశీయుడు దొమ్మరాజుతో గుకేష్ ఆడాడు. బ్లాక్ పావులు కలిగి ఉన్న గ్రాండ్ మాస్టర్ అర్జున్, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరిపై 80-మూవ్‌ల గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. దీనివల్ల అతను ఉమ్మడి ఆధిక్యం నుండి కిందికి దిగజారాడు. అర్జున్ ఇప్పుడు 4ఆటల నుండి 2.5 పాయింట్లతో ఇద్దరుఉమ్మడి గ్రాండ్ మాస్టర్లు నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ (ఉజ్బెకిస్తాన్) మరియు హాన్స్ నీమాన్ (అమెరికా) కంటే అర పాయింట్ వెనుకబడి ఉన్నాడు. ఇదే సమయంలో డిఫెండింగ్ ఛాంపియన్ ప్రజ్ఞానంద తన నాలుగు ఆటలలో కేవలం 1 పాయింట్‌తో అనిష్‌తో పాటు పట్టికలో దిగువన వెనుకబడి ఉన్నాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం ఈ టోర్నమెంట్‌లో తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. హాన్స్ నీమాన్ చేతిలో ఓడిపోయాడు. దీంతో అతడు పాయింట్ల పట్టికలో 1.5 పాయింట్లతో సంయుక్తంగా 10వ స్థానానికి పడిపోయాడు. నేడు జరిగే 5వ రౌండ్‌లో అతను జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌తో తలపడనున్నాడు. అదే సమయంలో, గుకేష్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ డై వాన్ న్గుయెన్‌తో, అర్జున్ స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై తలపడనున్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో యుకీ భాంబ్రీ జోడీ విజయం



**న్యూఢిల్లీ:** పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో భారత్ షట్లర్ యుకీ భాంబ్రీ, తన స్వీడిష్ భాగస్వామి ఆండ్రీ గోరాన్సన్‌తో కలిసి 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను సునాయాస విజయంతో ప్రారంభించారు. మెల్‌బోర్న్ పార్క్‌లోని కోర్ట్ 13లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 10వ సీడ్ జంట జేమ్స్ డక్‌వర్త్ మరియు క్రజ్ హెవిట్‌ల స్వదేశీ జోడీపై 6-3, 6-4 తేడాతో వరుస సెట్‌లతో విజయం సాధించింది. యుకీ-గోరాన్సన్ జోడీ మొదటి సర్వ్‌లోనే 95 శాతం విజయ రేటును నమోదు చేశారు. 5 సర్వీస్ గేమ్‌లలో 4 గెలిచారు (40-0). మొదటి సెట్‌లో మూడు బ్రేక్ పాయింట్లను సాధించి, గేమ్9లో వాటిలో ఒకదాన్ని గోల్‌గా మార్చుకుని 6-3తో సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండవ సెట్‌లో కూడా మొదటి నాలుగు సర్వ్ గేమ్‌లను లవ్‌పై గెలవగా (40-0) ఇందులో 4 ఏస్‌లు కూడా ఉన్నాయి. 7వ గేమ్‌లో ఇండోస్వీడిష్ ద్వయం జేమ్స్ డక్‌వర్త్ సర్వీస్‌పై సెట్‌లో తొలి బ్రేక్‌ను పొందారు. 10 పాయింట్ల డ్యూస్ గేమ్ ఆడినప్పటికీ మనుగడ సాగించలేకపోయాడు. ఆ తర్వాత, మ్యాచ్ చివరి గేమ్‌లో, గోరాన్సన్ ద్వయం తన సర్వీస్‌ను 40-15తో సులభంగా మలిచి సెట్‌ను గెలుచుకుని రెండవ రౌండ్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నారు.

### మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

## ముంబయి ఇండియన్స్ ఔట్

### ఫైనల్‌కు చేరడంపై సందిగ్ధం

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026, సీజన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే ఐదు జట్లు దాదాపు ఐదేసి లీగ్ మ్యాచ్‌లు ఆడాయి. ఈ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పాయింట్స్ టేబుల్‌లో 10 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఈ జట్టు నెట్ రన్ రేటు +1.882గా ఉంది. ఇక ఆరు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి ముంబై ఇండియన్స్ మెరుగైన +0.046 రన్‌రేట్‌తో 4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. యూపీ వారియర్స్ ఆడిన ఐదు మ్యాచ్‌లో రెండు గెలిచి-0.483 నెట్‌రన్ రేట్‌తో



మూడో స్థానంలోను, ఢిల్లీ క్యాపిటల్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి -0.586 నెట్‌రన్ రేట్‌తో 4 పాయింట్లతో నాల్గో స్థానంలోను, గుజరాత్ జెయింట్స్ రెండు గెలుపొంది -0864 నెట్‌రన్ రేట్ కలిగి నాల్గు పాయింట్ల తో చిట్టచివరన ఐదో స్థానంలో ఉంది. దాంతో ప్లే ఆఫ్స్ సమరం ఆసక్తికరంగా మారింది. డబ్ల్యూపీఎల్ రూల్స్ ప్రకారం లీగ్ దశ మ్యాచ్‌లు ముగిసే సరికి పాయింట్స్ టేబుల్‌లో టాప్3లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచే జట్టు నేరుగా ఫైనల్ చేరనుండగా, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధిస్తోంది. ప్రస్తుతం ఆరు మ్యాచ్‌ల్లో రెండేసి విజయాలతో రెండో స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ తమ తదుపరి రెండు మ్యాచ్‌లకు రెండూ గెలిస్తే ఆ జట్టు ఖాతాలో 8 పాయింట్స్ చేరుతాయి. దీంతో యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం అవుతుంది. చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరడం కష్టం. అద్భుతం జరిగితే తప్పా ఇది సాధ్యం కాదు. ఎందుకంటే ముంబై ఇండియన్స్ చివరి రెండు మ్యాచ్‌లకు మూడు గెలిచినా గరిష్టంగా 8 పాయింట్లు మాత్రమే సాధించగలదు. ఆర్‌సీబీ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు తమ చివరి మూడు మ్యాచ్‌లకు మూడింటిని ఘోరంగా ఓడిపోవడంతో పాటు ముంబై ఇండియన్స్ మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. ఇతర జట్లు కూడా 10 పాయింట్స్ సాధించవద్దు. అప్పుడే ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరగలదు. ఇలా జరగడం అసాధ్యం. ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకొని ఎలిమినేటర్‌లో విజయం సాధిస్తేనే ముంబైకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది.



## ప్రో రెజ్లింగ్ లీగ్‌లో ముంబయిపై పంజాబ్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్ 2026లో 3-1 తేడాతో వెనుకబడి ఉన్న పంజాబ్ రాయల్స్ 6వ రోజు నాటకీయమైన మ్యాచ్‌లో అద్భుతమైన పునరాగమనం చేసి ముంబై దంగల్స్‌పై 6-3 తేడాతో విజయం సాధించింది. మహిళల 57 కిలోల పోటీలో కీలక మలుపు చోటు చేసుకుంది. అక్కడ రజనీత జాంగ్రా పతనంతో టైను సమం చేసింది. 74 కిలోల పోటీలో చంద్రమోహన్ గెలుపుతో పంజాబ్ ఊపందుకోగా, ఆ తర్వాత మీనాక్షి ఆధిపత్య విజయంతో మ్యాచ్‌ను ముగించింది. పంజాబ్ వరుసగా ఐదు బౌట్‌లను గెలిచిన నిర్ణయాత్మక ఆటను పూర్తి చేసింది. పంజాబ్ తరపున ఆడిన నలుగురు మహిళా రెజ్లర్లు విజేతలుగా నిలిచారు. 86 కిలోల పురుషుల బౌట్‌లో ముంబైలో టైగర్స్ ముకుల్ దహియా ద్వారా మొదటగా గోల్ చేశాడు. 62 కిలోల మహిళల పోటీలో పంజాబ్‌కు చెందిన కామన్వెల్త్ రజత పతక విజేత అనా గొడినెజ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 65 కిలోల పురుషుల విభాగంలో రోహిత్ రాహల్ వరుస టేక్‌డౌన్‌లతో ఆధిపత్యం చెలాయించినా తర్వాత బెలారస్‌కు చెందిన ఇస్లాం గుసేనోవ్‌పై ఓటమిచెందాడు. 57 కిలోల పురుషుల విభాగంలో కెప్టెన్ పారిస్ ఒలింపిక్ కాంస్య పతక విజేత అమన్ సెహ్రావత్ చిరాగ్ చికారాను 17-7తో ఓడించి టైగర్స్‌ను 3-1తో ఆధిక్యంలో నిలిపాడు. 76 కిలోల మహిళల విభాగంలో ప్రియా మాలిక్ ప్రత్యర్థి జ్యోతి బెర్వాల్‌ను 10-0తో కమాండింగ్ షట్‌అవుట్ చేసి పంజాబ్‌ను పోటీలో దృఢంగా ఉంచింది. మహిళల 57 కిలోల విభాగంలో జాతీయ ఛాంపియన్ రజనితా జాంగ్రా ప్రారంభంలోనే టేక్‌డౌన్‌తో కొట్టింది, పీరియడ్ 2లో మరో టేక్‌డౌన్ మరియు టర్న్‌అండ్ఎక్స్‌పోజర్ సీక్వెన్స్‌తో స్కోరును 3-3గా చేసి నిర్ణయాత్మకంగా మార్చింది. 74 కిలోల పురుషుల విభాగంలో చంద్రమోహన్ ద్వారా పంజాబ్ తొలిసారిగా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అతడు 15-9 తేడాతో విజయం సాధించి పంజాబ్‌ను 4-3తో ఆధిక్యంలో ఉంచాడు.

### ఇండోనేసియా మాస్టర్స్‌లో..

## మెయిన్ డ్రాకు అన్మోల్, ఆకర్షి

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా మాస్టర్స్-2026 తొలి రౌండ్‌లో స్టార్ ఇండియన్ షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ పోరాట విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో జపాన్‌కు చెందిన మనామి సుయిజుపై 22-20, 21-28 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించడానికి ముందు సింధు నాలుగు గేమ్ పాయింట్లను కాపాడుకుంది. అలాగే 72 నిమిషాల మారథాన్ ఆట తర్వాత శ్రీకాంత్ 21-15, 21-13, 24-22 తేడాతో ఉన్నత ర్యాంక్‌లో ఉన్న జపనీస్ షట్లర్ కోకి వటనాబేపై ను నిర్ణయాత్మక ఆటలో అధిగమించాడు. తర్వాత లక్ష్య సేన్, అన్మోల్ ఖర్బ్ కూడా తమ ప్రచారాన్ని విజయంతో ప్రారంభించారు. వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో రెండవ రౌండ్‌కు చేరుకున్నారు. లక్ష్య 21-13, 16-21, 21-14 తేడాతో చైనీస్ తైపీకి చెందిన వాంగ్ త్జు వీని ఓడించగా, అన్మోల్ 21-16, 21





-17 తేడాతో పాయ్ యు పోపై విజయం సాధించాడు. అలాగే కిరణ్ జార్జ్, ఆకర్షి కశ్యప్ తమ తమ విభాగాలలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు. కిరణ్ మోహ్ జాకి ఉబైదుల్లా (ఇండోనేషియా) చేతిలో 17-21, 14-21 తేడాతో ఓడిపోగా, ఆకర్షి రెండు మ్యాచ్ పాయింట్లను కోల్పోయి జూలీ జాకోబ్సెన్ (డెన్మార్క్) చేతిలో 21-8, 20-22, 17-21 తేడాతో, హెచ్ఎస్ ప్రణయ్ కూడా మొదటి రౌండ్‌లో 19-21, 11-21 తేడాతో పారిస్ ఒలింపిక్స్ పతక విజేత లీ జియ్ జియా (మలేషియా) చేతిలో ఓడిపోయారు. ధ్రువ్‌తనీషా వరుసగా మూడోసారి ఇస్టోరా సెనాయన్‌లో జరిగిన మరో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. భారత అగ్రశ్రేణి మిక్స్‌డ్ డబుల్స్ జంట ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టోల పేలవమైన ఫామ్ కొనసాగింది. తొలి రౌండ్‌లో ఈ జంట 21-23, 22-20, 21-6 తేడాతో దిగువ ర్యాంక్‌లో ఉన్న ఫ్రెంచ్ జంట జూలియన్ మాజో-లియా పలెర్మో చేతిలో ఓటమి ఎదుర్కొంది. దీంతో, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత ప్రచారం ముగిసింది.

## మార్కెట్లకు తప్పని వరుస నష్టాలు

**ముంబయి, జనవరి 21:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టాల బాటలోనే పయనిస్తున్నాయి. బుధవారం బిఎస్ఇ ఒక మోస్తరునష్టాలు చవిచూసింది. సెన్సెక్స్ 270.84 పాయింట్లు, నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయింది. సెన్సెక్స్ ఉదయం 81,794.65 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైంది. ఒక దశలో 81,124.45 పాయింట్ల కనిష్టాన్ని చేరుకుంది. చివరకు 270.84 పాయింట్ల నష్టంతో 81,909.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయి, 25,157.50 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్ల ధోరణులు, భౌగోళిక ఉద్రిక్తతలు, మార్కెట్ అనిశ్చితి వంటివి సెంటిమెంట్ ను దెబ్బతీయడంతో స్టాక్ మార్కెట్ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ట్రెంట్, బిఇఎల్ ఎక్కువగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఇండిగో, ఎటెర్నల్ వంటి సంస్థలు లాభాలు చవిచూశాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి విలువ మరింత తగ్గింది. అత్యల్ప కనిష్ట స్థాయి 91.73కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర బ్యారెల్ కు 64.33 వద్ద



కొనసాగింది. బంగారం ధర ఔన్సుకు 4,862 డాలర్ల వద్ద కొనసాగింది. మరోవైపు భారతీయ మార్కెట్లో బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. బుధవారం హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.53లక్షల వరకు చేరింది. ఇది అంతకుముందు రోజుతో పోలిస్తే రూ.9,000 అదనం. అంటే ఒక్కరోజులోనే తొమ్మిది వేల రూపాయలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42 లక్షలు గా ఉంది. వెండి కిలో ధర రూ.3.30లక్షలకు పైగానే ట్రేడవుతోంది. బిఎస్ఇలో 1437 కంపెనీలు పెరిగితే 2831 కంపెనీలషేర్లు క్షీణించాయి. మరో 142 కంపెనీల షేర్లుమాత్రం స్థిరంగానే కొనసాగాయి. ఇక బిఎస్ఇ ఎిడ్‌క్యాప్ కూడా 1.01శాతం, స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.80శాతం పతనం చెందాయి.

## ఆల్‌టైమ్ గరిష్టానికి బంగారం, వెండి

**ముంబయి, జనవరి 21:** దేశీయ మార్కెట్లో బంగారం ధర సరికొత్త రికార్డులు నమోదుచేస్తోంది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్) లో పసిడి ఫ్యూచర్స్ ధర మునుపెన్నడూ లేనంత గరిష్ఠస్థాయికి చేరింది. అమెరికా యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతుందన్న భయాలు, డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 4.25శాతం (సుమారు రూ. 4,100) పెరిగి 10 గ్రాములకు రూ.1,56,970 వద్ద సరికొత్త ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. ఎంసీఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ ధర 2.71శాతం పెరిగి కిలోకు రూ. 3,32,451కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. కామెక్స్‌లో ఔన్స్



బంగారం ధర 4,849 డాలర్లకు చేరింది. ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాలపై అమెరికా సుంకాలు విధించనుంది, జూన్‌లో ఈ సుంకాలను 25 శాతానికి పెంచవచ్చని వచ్చిన నివేదికలు ఈ ర్యాలీకి తోడయ్యాయి. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలగా, ఇన్వెస్టర్లు బంగారం, వెండి వైపు మళ్లారని పృథ్వీఫిన్‌మార్ట్ కమోడిటీ రీసెర్చ్ విశ్లేషకులు మనోజ్ కుమార్ జైన్ తెలిపారు.

దీనికి తోడు రూపాయి బలహీనపడటం కూడా దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతునిస్తోంది. సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎఐ వంటి రంగాల నుంచి వెండికి పారిశ్రామిక డిమాండ్ బలంగా ఉండటంతో దీర్ఘకాలంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న నెలల్లో ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.3.50 లక్షల స్థాయికి చేరవచ్చని భావిస్తున్నారు.

## ఆల్‌టైమ్ కనిష్టానికి భారత్ రూపాయి

### డాలర్ వర్సెస్ రూపాయి 91.74



**ముంబయి, జనవరి 21:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆల్‌టైమ్ కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ కరెన్సీ మార్పిడికౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 91.74 వద్ద ముగిసాయి. ఇప్పటివరకూ ఇదే అత్యంత కనిష్టస్థాయి అని తెలుస్తోంది. అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం విదేశీ ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి ఎక్కువ పెట్టుబడులు విత్‌డ్రాచేయడం, అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య, రాజకీయ ఉద్రిక్తతలు కూడారూపాయి పతనానికి కారణంగా తెలుస్తోంది. డిసెంబరులో ఒకపర్యాయం రూపాయి 91 మార్కుకు చేరి ఆ తర్వాత రికవరీ అయింది. తిరిగి మళ్లీ బుధవారం రోజున ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. అత్యంత క్షీణత దశలో 91.08 వద్దప్రారంభం అయి రానురాను మరింత క్షీణించింది. కరెన్సీ వరుసగా ఆరోరోజు కూడా క్షీణించింది. ఎక్కువగా అమెరికా ట్రంప్ వైఖరి రూపాయీ క్షీణతను మరింత పెంచుతోంది. 2024లో రూపాయి 4.95శాతం క్షీణించింది. టర్కి లీరా, అర్జెంటీనా పెసో కరెన్సీలు కూడా సుమారు 50శాతం చొప్పున క్షీణించాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.36వేల కోట్లకుపైగా పెట్టుబడులు విత్‌డ్రాచేసారు. గత ఏడాది కూడా మార్కెట్లనుంచి సుమారు 18 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కిపోయాయి. వీటివల్లకూడా డాలర్ డిమాండ్‌పెరిగింది. దీనివల్ల దేశీయ కరెన్సీపై ఒత్తిడిపెరిగింది.

## జొమాటో మాతృసంస్థ సిఇఒ రాజీనామా



**ముంబయి, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ దిగ్గజం జొమాటో మాతృ సంస్థ అయిన ఎటెర్నల్‌లో కీలకమార్పులు జరిగాయి. కంపెనీ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించడంతో పాటు, యాజమాన్య నిర్మాణంలో పెను మార్పులను చేపట్టింది. సంస్థ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ సిఇఒ పదవి నుంచి తప్పుకోవడం ఇప్పుడు కార్పొరేట్ రంగంలో హాట్ టాపిక్‌గా మారింది. ఎటెర్నల్ గ్రూప్ సిఇఒగా ఉన్న దీపిందర్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కంపెనీ నుంచి పూర్తిగా తప్పుకోవడం లేదు. భవిష్యత్తులో కంపెనీకి సంబంధించిన వ్యూహాత్మక నిర్ణయాల్లో భాగస్వామిగాఉంటూ, బోర్డు డైరెక్టర్‌గా, వైస్ ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. కొత్త, అధిక రిస్క్ కలిగిన ప్రాజెక్టులపై దృష్టి పెట్టడానికే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. దీపిందర్ గోయల్ స్థానంలో బ్లింకిట్ సిఇఒ అల్బీందర్ సింగ్ దిండ్సా ఎటెర్నల్ గ్రూప్ కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. బ్లింకిట్‌ను క్విక్ కామర్స్ రంగంలో తిరుగులేని శక్తిగా మార్చడంలో అల్బీందర్ చూపిన ప్రతిభను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టారు. ఫిబ్రవరి 1, 2026 నుండి ఆయన ఈ కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. యాజమాన్య మార్పుల వేళ కంపెనీ అద్భుతమైన ఆర్థిక ఫలితాలను సాధించింది. డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.102 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో 59 కోట్లతో పోలిస్తే ఇది 73 శాతం వృద్ధి సాధించింది. గత ఏడాది రూ.5,405 కోట్లుగా ఉన్న రాబడులు, ఏకంగా 202 శాతం వృద్ధి చెంది రూ. 16,315 కోట్లకు చేరుకుంది. క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్ కీలక పాత్ర పోషించింది. బ్లింకిట్ తన నిర్వహణలో బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల బాట పట్టడం కంపెనీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. అల్బీందర్ సింగ్ దిండ్సా నాయకత్వంలో బ్లింకిట్ సాధించిన ఈ విజయమే ఆయనను గ్రూప్ సిఇఒ స్థాయికి చేర్చిందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## టెక్ దిగ్గజం మెటాలో భారీ లేఆఫ్‌లు




**సియాటెల్, జనవరి 21:** టెక్ దిగ్గజం మెటాలో ఉద్యోగుల కోతలు కొనసాగుతున్నాయి. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన మెటావర్స్, వర్చువల్ రియాలిటీ విభాగాల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ భారీ లేఆఫ్స్‌కు శ్రీకారంచుట్టారు. దాదాపు 15,000 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోనున్నారు. ఇప్పటివరకు మెటావర్స్ కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను మెటా కుమ్మరించింది. ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌కు తగినట్లుగా కొనసాగుతోంది. వీఆర్ హెడ్‌సెట్ల కంటే ఎఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, వేరబుల్ గ్యాడ్జెట్లపై పెట్టుబడి పెట్టడం మేలని భావించిన మెటా అందుకు అనుగుణంగానే ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. ఈ లేఆఫ్స్ నిర్ణయంపై ఓకులస్ వ్యవస్థాపకుడు పామర్ లక్కీ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 2017లో కొన్ని వివాదాల కారణంగా జుకర్‌బర్గ్ చేత తొలగించబడ్డ పామర్ ఇప్పుడు అదే జుకర్‌బర్గ్ నిర్ణయాన్ని సమర్థించారు. రెండేళ్లుగా మెటా వరుసగా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తూనే ఉంది. తాజా లేఆఫ్స్‌తో రియాలిటీ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తొలగింపునకు గురైన వారికి మెటా తన ప్యాకేజీ నిబంధనల ప్రకారం పరిహారం అందజేయనుంది.




### టిసిఎల్‌తో సోనీ టైఅప్..

## కొత్త జాయింట్ వెంచర్

**ముంబయి, జనవరి 21:** హోం ఎంటర్‌టైన్‌మెంట్‌లో దిగ్గజంగా ఉన్న సోనీ ఇతర కంపెనీలతో భాగస్వామి అవుతోంది. ఎలక్ట్రానిక్స్ కంపెనీలు సోనీ, టిసిఎల్ భాగస్వామ్యం దిశగా ముందడుగు వేశాయి. ఈ మేరకు రెండు కంపెనీలు ఎంఒయులపై సంతకాలు చేశాయి. సోనీ హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాన్ని నిర్వహించేలా ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు అవుతుంది. ప్రతిపాదిత నిర్మాణంలో టిసిఎల్‌కు 51 శాతం వాటా, సోనీకి 49 శాతం వాటా ఉంటుంది. ప్రస్తుతం చర్చల దశలోనే ఉందని, ఎలాంటి తుది ఒప్పందం కుదరలేదని రెండు సంస్థలు స్పష్టం చేశాయి. ఈ చర్చలు తుది దశకు చేరితే కొత్త జాయింట్ వెంచర్ ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహించనుంది. ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్ నుంచి తయారీ, విక్రయాలు, లాజిస్టిక్స్, కస్టమర్ సర్వీస్ వరకు హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ మొత్తం చైన్‌ను జెవీ చూస్తుంది. టెలివిజన్లు, హోమ్ ఆడియో ఉత్పత్తులు ప్రధానంగా ఉంటాయి. రెండు కంపెనీలు 2026 మార్చి చివరికి బైండింగ్ ఒప్పందాలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాయి. అవసరమైన అనుమతులు లభిస్తే 2027 ఏప్రిల్‌లో కొత్త సంస్థ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్‌పై అభిరుచులు పెరుగుతుండటం ఈ భాగస్వామ్యానికి కీలక కారణంగా మారింది. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్, వీడియో షేరింగ్ యాప్స్, స్మార్ట్ టీవీ ఫీచర్లు, అధిక రిజల్యూషన్ డిస్‌ప్లేలు వినియోగదారుల అలవాట్లను మారుస్తున్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేస్తూనే, ఆపరేషనల్ ఎఫిషియెన్సీ పెంచడమే ఈ జాయింట్ వెంచర్ లక్ష్యం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.